





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 258 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 25 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 258 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 25 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## మీకు కనీస కృతజ్ఞత లేదు..
# సినిమా వాళ్లెవరూ వ్యక్తిగతంగా రావద్దు

### టాలీవుడ్‌కు పవన్ కల్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్.. 'రిటర్న్ గిఫ్ట్' తప్పదంటూ వ్యాఖ్య!

- ఏపీ ప్రభుత్వం పట్ల సినీ పెద్దలకు కృతజ్ఞత లేదని పవన్ కల్యాణ్ ఆవేదన
- ముఖ్యమంత్రిని కలవకపోవడంపై డిప్యూటీ సీఎం అసంతృప్తి
- గత ప్రభుత్వ వేధింపులు మరిచారంటూ చురకలు
- వ్యక్తిగత టికెట్ ధరల వినతులు ఇక కుదరవని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:తెలుగు చలనచిత్ర పరిశ్రమ పెద్దల వైఖరిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా, కనీసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిసేందుకు కూడా సినీ ప్రముఖులు ముందుకు రాకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం సినీ రంగాన్ని, అగ్ర నటులను ఏ విధంగా ఇబ్బందులకు గురి చేసిందో అప్పుడే మరిచిపోయారా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం వ్యక్తులను కాకుండా, పరిశ్రమ అభివృద్ధిని మాత్రమే దృష్టిలో ఉంచుకుంటుందని స్పష్టం చేశారు. సినీ పరిశ్రమ నుంచి అందిన ఈ 'రిటర్న్ గిఫ్ట్'ను తగిన రీతిలోనే స్వీకరిస్తానని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమ డిమాండ్లు నెరవేర్చకపోతే జూన్ 1 నుంచి థియేటర్లు మూసివేస్తామంటూ ఇటీవల ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు చేసిన హెచ్చరికలు, ఆ తర్వాత ఫిల్మ్ ఛాంబర్‌లో జరిగిన చర్చల అనంతరం అలాంటిదేమీ లేదని ప్రకటించిన పరిణామాల నేపథ్యంలో పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

**గత ప్రభుత్వ ఇబ్బందులు మర్చిపోయారా?**

"ఆంధ్రప్రదేశ్‌లో సినిమా పరిశ్రమను అభివృద్ధి చేయాలని, ఈ రంగంలో ఉన్నవారి గౌరవమర్యాదలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా చూడాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, తెలుగు సినీ రంగంలోని వారికి ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా, ఒక్కసారి కూడా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబును కలవలేదు. కేవలం తమ చిత్రాల విడుదల సమయంలో ప్రభుత్వం ముందుకు రావడం మినహా, చిత్ర రంగం అభివృద్ధి కోసం ఒక్కసారి కూడా రాలేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

"అందరూ కలిసి రావాలి అని పిలుపునిచ్చినా సానుకూలంగా స్పందించలేదు. అగ్ర నటులు, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఏ విధంగా ఛీత్కరించిందో అందరూ మర్చిపోయారు. నాటి ప్రభుత్వం వ్యక్తులను చూసి పనులు చేసేది.

వివరాలు 2లో..

## పోలవరం ప్రాజెక్టు...
# ఏపీ ప్రతిపాదనపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం

- పోలవరం డెడ్ స్టోరేజీ నీటి ఎత్తిపోతలపై తెలంగాణ అభ్యంతరం
- గోదావరి బోర్డు, పీపీఏకు తెలంగాణ ఇంజనీర్ ఇన్ చీఫ్ లేఖ
- కేంద్ర జలసంఘం అనుమతులు లేవన్న తెలంగాణ
- గోదావరి డెల్టా ప్రయోజనాలకు నష్టమని ఆందోళన
- ఏపీని అడ్డుకోవాలని సీడబ్ల్యూసీకి తెలంగాణ విజ్ఞప్తి



పెన్ పవర్ డెస్క్:పోలవరం ప్రాజెక్టులో డెడ్ స్టోరేజీ నుంచి నీటి ఎత్తిపోతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్న వార్తలపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఈఎన్‌సీ) గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ)తో పాటు పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ)కి లేఖ రాశారు. మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా ఈ లేఖ రాసినట్లు ఆయన తెలిపారు.కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును చేపట్టాలని చూస్తోందని తెలంగాణ తన లేఖలో ఆరోపించింది. ఈ చర్య వల్ల గోదావరి డెల్టా ఆయకట్టు ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా, పోలవరం ప్రాజెక్టు డెడ్ స్టోరేజీ నుంచి నీటిని తోడి వాడుకోవడం అనేది ఎంతమాత్రం సరికాదని స్పష్టం చేసింది.తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న

వివరాలు 2లో..

## నా భర్త 20 కేజీల బరువు తగ్గారు
### వల్లభనేని వంశీ భార్య పంకజశ్రీ ఆందోళన



- వల్లభనేని వంశీ రెండు రోజుల కస్టడీ పూర్తి
- విజయవాడ సబ్ జైలుకు తరలింపు
- తన భర్త ఆరోగ్యం బాగోలేదన్న పంకజశ్రీ
- సీప్యాప్ పరికరంతో శ్వాస తీసుకుంటున్నారని వెల్లడి
- ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం సంతృప్తికరంగా లేదన్న పంకజశ్రీ

పెన్ పవర్ డెస్క్:గన్నవరం మాజీ శాసనసభ్యుడు, వైసీపీ నేత వల్లభనేని వంశీ రెండు రోజుల పోలీసు కస్టడీ ముగిసింది. బాపులపాడు మండలంలో వెలు గు చూసిన నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసు కు సంబంధించి ఆయనను పోలీసులు విచారించారు. కస్టడీ గడువు పూర్తి కావడం తో, ఆయనను నూజివీడు కోర్టులో ప్రవేశపెట్టి, అక్కడి నుంచి విజయవాడ సబ్ జైలుకు తరలించారు.

వివరాలు 2లో..

## జగన్ కు కౌంటర్ ఇచ్చినట్టుగా జరుగుతున్న ప్రచారంపై విజయసాయిరెడ్డి స్పందన

- జగన్ వ్యాఖ్యలకు విజయసాయి రెడ్డి కౌంటర్ ఇచ్చినట్టుగా వైరల్ అవుతున్న ప్రకటన
- జగన్ కు తాను కౌంటర్ ఇవ్వలేదన్న విజయసాయి
- సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పేరుతో సోషల్ మీడియాలో ఓ పత్రికా ప్రకటన వైరల్ కావడం కలకలం రేపింది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలకు కౌంటర్‌గా విజయసాయిరెడ్డి ఈ ప్రకటన విడుదల చేశారంటూ ప్రచారం జరిగింది.

వివరాలు 2లో..

## పవన్ కల్యాణ్ సినిమాలపై
# కుట్ర జరుగుతోంది
### మంత్రి కందుల దుర్గేశ్ సంచలన ఆరోపణలు



- పవన్ కల్యాణ్ సినిమా విడుదల సమయంలోనే సమస్యలు సృష్టించడం కుట్రేనన్న మంత్రి దుర్గేశ్
- రాష్ట్రంలోని చాలా థియేటర్లు కొద్దిమంది చేతిలోనే ఉన్నాయని ఆరోపణ
- "నాకు చక్కటి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చారు" అని పవన్ తీవ్రంగా నొచ్చుకున్నారని వెల్లడి
- ఫిలిం ఛాంబర్ వైఖరిపై తీవ్ర అసంతృప్తి, ప్రభుత్వం విచారణ జరిపిస్తుందని స్పష్టం
- ఇకపై సంఘాలతోనే చర్చలు, వ్యక్తిగత జోక్యాలకు తావులేదని తేల్చిచెప్పిన మంత్రి

పెన్ పవర్ డెస్క్:తెలుగు సినిమా పరిశ్రమలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై, ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సినిమాల విడుదల సమయంలో తలెత్తుతున్న వివాదాలపై రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ సినిమా విడుదల సమయంలోనే థియేటర్ల బంద్ వంటి సమస్యలు తెరపైకి రావడం వెనుక కచ్చితంగా కుట్ర కోణం ఉందని ఆయన ఆరోపించారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సినీ ప్రముఖులు చేతులు కట్టుకుని నిలబడ్డారని, ఇప్పుడు మాత్రం ప్రభుత్వంతో సంబంధం లేదన్నట్లు మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.పరిశ్రమలో నెలకొన్న సమస్యలపై మంత్రి దుర్గేశ్ మాట్లాడుతూ, "రెండు తెలుగు రాష్ట్రాల్లో చాలా థియేటర్లు లీజుకు వెళ్లిపోయాయి తప్ప, సొంతంగా నడుపుతున్న యజమానులు తక్కువ. పదేళ్ల క్రితం ఏర్పడిన ఈ వ్యవస్థ వల్ల ఇబ్బందులు వస్తున్నాయా? ముఖ్యంగా పవన్ కల్యాణ్ గారి సినిమా విడుదల సమయంలోనే ఇలాంటి పరిస్థితి ఎందుకు ఉత్పన్నమవుతోందనేది


వివరాలు 2లో..

## కరోనా కలవరం: అప్రమత్తమైన ఢిల్లీ,
# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు

- దేశంలో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు
- భారత్‌లో ఎన్‌బీ.1.8.1, ఎల్ఎఫ్.7 కొత్త వేరియంట్ల గుర్తింపు
- ఢిల్లీ, ఏపీ, కర్ణాటకలో ఆసుపత్రుల సన్నద్ధతకు ప్రభుత్వాల చర్యలు
- ఆసియా దేశాల్లో జేఎన్.1 వేరియంట్‌తో అధిక వ్యాప్తి
- లక్షణాలు స్వల్పమే, ఆందోళన వద్దంటున్న నిపుణులు

పెన్ పవర్ డెస్క్:కరోనా మహమ్మారి పూర్తిగా అంతమైందని భావిస్తున్న తరుణంలో, దేశంలో మళ్లీ కేసుల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో కొత్త కేసులు వెలుగు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమై ఆసుపత్రులను

వివరాలు 2లో..



## హైదరాబాద్‌ను
# ముంచెత్తిన భారీ వర్షం

- హైదరాబాద్‌లో శనివారం సాయంత్రం కుండపోత వర్షం
- నగరంలోని అనేక ప్రాంతాలు జలమయం, రోడ్లపై నీరు
- వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు, ట్రాఫిక్‌కు అంతరాయం



పెన్ పవర్ డెస్క్: హైదరాబాద్ నగరంలో శనివారం సాయంత్రం వాతావరణం ఒక్కసా రిగా అనూహ్యంగా మారింది. నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురవడంతో జనజీవనం కొంతమేర స్తంభించింది. ఇదిలా ఉండగా, నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకినట్లు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ప్రకటించింది. సాయంత్రం బషీర్‌బాగ్, లక్డికాపూల్, లిబర్టీ, లంగర్ హౌస్, గోల్కొండ, కార్వాన్, గచ్చిబౌలి, జూబ్లీహిల్స్, బంజారా హిల్స్, సనత్ నగర్, సికింద్రాబాద్, ఆల్వాల్, మియాపూర్, లింగంపల్లి వంటి అనేక

వివరాలు 2లో..

## పవన్ కల్యాణ్ పై విరుచుకుపడ్డ పేర్ని నాని

- సినిమా థియేటర్ల యాజమాన్యాలను బెదిరిస్తున్నారని పేర్ని నాని మండిపాటు
- సినిమా వాళ్లను బెదిరించడానికి మీరెవరని ఆగ్రహం
- జైల్లో వేస్తామని బెదిరిస్తున్నారని విమర్శ

వివరాలు 2లో..



## రాహుల్ గాంధీకి నాన్ బెయిలబుల్ వారెంట్

- పరువునష్టం కేసులో జారీ చేసిన జార్ఖండ్ చైబాసా కోర్టు
- జూన్ 26న వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశం
- 2018 లో అమిత్ షాను ఉద్దేశించి రాహుల్ గాంధీ వ్యాఖ్యలు
- ఎంపీ- ఎమ్మెల్యే కోర్టులో పరువునష్టం కేసు దాఖలు చేసిన బీజేపీ నేత



పెన్ పవర్ డెస్క్:లోక్ సభ ప్రతిపక్ష నేత, వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి జార్ఖండ్‌లోని చైబాసా ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. 2018 నాటి పరువు నష్టం దావా కేసులో ఈ వారెంట్ ఇచ్చింది. జూన్ 26న వ్యక్తిగతంగా కోర్టు ఎదుట హాజరుకావాలని రాహుల్ గాంధీకి ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది.

వివరాలు 2లో..

## కాళేశ్వరానికి పోటెత్తిన భక్తులు..
# భారీగా ట్రాఫిక్ జాం



పెన్ పవర్ డెస్క్:కాళేశ్వరం... సరస్వతీ పుష్కరా లకు జనం పోటెత్తుతున్నారు. మద్దులపల్లి -కాళేశ్వరం మధ్యలో 8 కిలో మీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. గంటల తరబడి ట్రాఫిక్? జామ్ కావడంతో భక్తుల ఇబ్బందులు పడుతున్నారు. సరస్వతీ పుష్కరాలకు సోమవారం (మే 26) చివరి రోజు కావడంతో భక్తులు బారులు తీరుతున్నారు. పుష్కరాలు ముగింపు దశకు చేరు కోవడంతో భక్తుల రద్దీ మరింత పెరిగింది. కాళేశ్వరం పుష్కరానికి వెళ్లిన భక్తులు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# భారతదేశం మా మీద వాటర్ బాంబ్ వేసింది: పాకిస్థాన్

పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశం సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం పాకిస్తాన్ నాయకులను కలవరపెడుతోంది. పాకిస్తాన్ సెనేటర్ సయ్యద్ అలీ జాఫర్ దీనిని వాటర్ బాంబ్ అని అభివర్ణించారు. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ పార్టీకి చెందిన నేత భాం తదేశం తీసుకున్న పాకిస్తానీలకు ఊహించని ఎదురుదెబ్బ అని పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన సెనేట్ సమావేశంలో ప్రతిపక్ష పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ సీనియర్ నాయకుడు జాఫర్ ఈ సంక్షోభాన్ని పరిష్కరించకపోతే విస్తృతమైన పరిణామాలకు కారణమవుతుందని. ప్రజలు ఆకలితో అలమటించేలా చేస్తుందని, సామూహిక మరణాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ఇప్పుడు నీటి సంక్షోభాన్ని పరిష్కరించకపోతే ఆకలితో చనిపోతామని, సింధు నదీ పరీవాహక ప్రాంతం పాకిస్థాన్ జీవనాడి అని గుర్తుంచుకోవాలని అన్నారు. పాకిస్థాన్ నీటిలో ఎక్కువ భాగం దేశం వెలుపల నుండి వస్తాయి, 10 మందిలో తొమ్మిది మంది తమ జీవనోపాధి కోసం సింధు నదీ పరీవాహక ప్రాంతంపై ఆధారపడతారన్నారు. మన పంటలలో 90 శాతం ఈ నీటిపైనే ఆధారపడి ఉంటాయన్నారు. అంతేకాకుండా పాకిస్థాన్ అన్ని విద్యుత్ ప్రాజెక్టులు, ఆనకట్టలు దానిపైనే నిర్మించారని జాఫర్ అన్నారు. సింధు నది వ్యవస్థ నుండి దాదాపు 93% నీటిని పాకిస్తాన్ నీటిపారుదల, విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగిస్తుంది. దాని సాగునీటి భూమిలో దాదాపు 80% దాని జలాలపై ఆధారపడి ఉంటుంది. దాని ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా వ్యవసాయాధారమైనది. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో పాకిస్తాన్, పాకిస్తాన్ ద్వారా శిక్షణ పొందిన ఉగ్రవాదులు 26 మందిని చంపిన తర్వాత భారతదేశం తీసుకున్న దౌత్యపరమైన చర్యలలో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం ఒకటి.

### కాళేశ్వరానికి పోటెత్తిన భక్తులు..

# భారీగా ట్రాఫిక్ జాం

- మొదటి పేజీ తరువాయి

ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడంతో కొంతమంది ప్రయాణికులు కాలినడకన పుష్కర ఘాట్లకు చేరుకుంటున్నారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఎలాంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్‌ను పునరుద్ధరిస్తున్నారు.

కాళేశ్వరానికి వచ్చిన భక్తులు ఇబ్బంది పడకుండా ప్రత్యేకంగా టెంట్లు ఏర్పాటు చేశారు. ఆదివారం ( మే 25) .. సోమవారం పుష్కరాలకు చివరి రోజు కావడంతో భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. భక్తులకు తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చలివేంద్రాలు ఏర్పాటుచేసి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. అలాగే భక్తులకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లను కూడా పంపిణీ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వయంగా కాళేశ్వరంలోనే విడిది చేసి వసతులు, ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ చర్యలు చేపడుతున్నారు. సరస్వతీ పుష్కరాలకు తరలివచ్చే భక్తులకు కాళేశ్వర క్షేత్రం మొత్తాన్ని ఏరియల్ వ్యూ ద్వారా వీక్షించడం కోసం అధికారులు హెలీకాప్టర్ జాయ్ రైడ్‌ను యాత్రాదాం.ఓఆర్‌జి ద్వారా అందుబాటులోకి తెచ్చారు.దూర ప్రాంతాల నుంచి భక్తుల ఎలాంటి ఇబ్బందులు పడకుండా పుష్కర ఘాట్? లకు దగ్గర్లోనే టెంట్లు ఏర్పాటు చేశారు. ఒంటరిగా వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా డార్మెటరీ సదుపాయం కల్పించారు. అధునాతన వసతులతో ఏర్పాటు చేసిన వసతి గృహాలపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోమవారంతో సరస్వతి పుష్కరాలు ముగియనున్నాయి.వీకెండ్? కావడం.. పుష్కరాల చివరి రోజు కావడంతో భక్తుల తాకిడి పెరుగుతోంది. త్రివేణీ సంగమ పరిసరాలు ఇప్పటికే జనసంద్రంగా మారాయి. దీంతో ఘాట్ పరిసరాల్లో అదనంగా వాహనపార్కింగ్ స్థలాలను అధికారులు సిద్ధం చేశారు.

# నా భర్త 20 కేజీల బరువు తగ్గారు

- మొదటి పేజీ తరువాయి

ఈ రెండు రోజుల విచారణలో భాగంగా, నకిలీ ఇళ్ల పట్టాల వ్యవహారంపై పోలీసులు వంశీని పలు ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది. సుమారు 30కి పైగా ప్రశ్నలతో ఈ వ్యవహారంలో ఆయన పాత్రపై ఆరా తీసినట్లు సమాచారం. ముఖ్యంగా, ఈ నకిలీ పట్టాలను ఎక్కడ తయారు చేశారు, ఎవరు తయారు చేశారు, ఎందుకు తయారు చేయాల్సి వచ్చింది వంటి అంశాలపై పోలీసులు దృష్టి సారించారు. ఈ కుంభకోణంలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో కూడా ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. అయితే, ఈ నకిలీ పట్టాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని వంశీ పోలీసుల విచారణలో చెప్పినట్లు సమాచారం.

మరోవైపు, వంశీ అస్వస్థతకు గురికావడంతో విచారణకు కొంత ఆటంకం కలిగిందని పోలీసు వర్గాలు అంటున్నాయి. ఆయన ఆరోగ్యం సహకరించకపోవడం వల్ల అనుకున్నంత స్థాయిలో విచారణ జరపలేకపోయినట్లు చెబుతున్నారు.మరోవైపు, కస్టడీ అనంతరం వంశీని కోర్టు నుంచి జైలుకు తరలిస్తున్న సమయంలో ఆయన భార్య పంకజశ్రీ మీడియాతో మాట్లాడుతూ తన భర్త ఆరోగ్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "వంశీ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ప్రస్తుతం ఆయన సీప్యాప్ పరికరం సహాయంతో మాత్రమే శ్వాస తీసుకోగలుగుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయనకు అందుతున్న వైద్యం పూర్తి స్థాయిలో సంతృప్తికరంగా లేదు" అని ఆమె తెలిపారు. మెరుగైన చికిత్స కోసం ఎయిమ్స్ వంటి ఆసుపత్రికి తరలించి వైద్యం అందించేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరినట్లు పంకజశ్రీ చెప్పారు. వంశీ ఆరోగ్యం క్షీణించిందని, ఆయన 105 కేజీల నుంచి 85 కేజీలకు బరువు తగ్గిపోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# పవన్ కల్యాణ్ పై విరుచుకుపడ్డ పేర్ని నాని

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీరుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో సినిమా టికెట్ల ధరల విషయంలో పవన్ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, అధికారంలోకి వచ్చాక ఆయన మాట మార్చారని ఆరోపించారు. సినిమా థియేటర్ల యాజమాన్యాలను బెదిరింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఇదే సమయంలో మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్‌పైనా ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రజలు తక్కువ ధరలకే సినిమాలు చూడాలని పవన్ ఆకాంక్షించడాన్ని పేర్ని నాని ప్రస్తావించారు. "గతంలో ఇదే పవన్ కల్యాణ్ నోటికి వచ్చినట్లు మాట్లాడారు. సినిమా మాది, మా ఇష్టం వచ్చిన ధరకు అమ్ముకుంటామని అన్నారు. మరి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఆయన ఏం చేస్తున్నారు?" అని పేర్ని నాని నిలదీశారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడటం పవన్ కు తగదని హితవు పలికారు. సినిమా పరిశ్రమకు సంబంధించిన సమస్యలపై మాట్లాడుతూ, చిత్ర పరిశ్రమకు మేలు చేస్తానంటూ ఆ శాఖను చేపట్టిన మంత్రి, ఇప్పుడు థియేటర్ల యాజమాన్యాలపై విచారణకు ఆదేశించడం ఏంటని ప్రశ్నించారు. "సినిమా వాళ్లకు గొడవలు జరుగుతున్న సమయంలో జైల్లో వేస్తామని బెదిరిస్తున్నారు. మీ చెప్పుచేతుల్లో ఉన్న మంత్రితో ఇలాంటి బెదిరింపులకు పాల్పడతారా? రాబోయే ఓ ఫ్లాప్ సినిమా కోసం ఇంతలా చేయాలా?" అంటూ పేర్ని నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమా వాళ్లను బెదిరించడానికి మీరెవరని, అసలు వారి సమస్యేంటో మీకు తెలుసా? అని ఆయన పవన్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. ఇవి దివాలాకోరు రాజకీయాలు కాదా? అని ఆయన మండిపడ్డారు. వైసీపీకి అంత్యక్రియలు చేస్తామంటూ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా పేర్ని నాని తీవ్రంగా స్పందించారు. "అంత్యక్రియలు చేయడం సోమిరెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. రాజకీయంగా అండగా నిలిచిన ఎన్టీఆర్‌కే వెన్నుపోటు పొడిచిన ఘనత వీరిది" అని విమర్శించారు. మంత్రి పదవులు రాలేదన్న కారణంతో ఎవరికి పడితే వారికి అంత్యక్రియలు చేయొద్దని సూచించారు. వాసంశెట్టి సుభాష్‌ను "ఒక పిల్ల గాడిద" అంటూ తీవ్ర పదజాలంతో విమర్శించారు.

### మీకు కనీస కృతజ్ఞత లేదు..

# సినిమా వాళ్లెవరూ వ్యక్తిగతంగా రావద్దు

- మొదటి పేజీ తరువాయి

తమకు నచ్చనివారి సినిమాల విడుదల సమయంలో ఎన్ని ఇబ్బందులు పెట్టిందో నిర్మాతలు మరచిపోతే ఎలా?" అని ప్రశ్నించారు.

**ఇకపై వ్యక్తిగత విజ్ఞప్తులు కుదరవు**

"ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, అల్లు అరవింద్, డి.సురేష్ బాబు, వై.సుప్రియ, చినబాబు, సి.అశ్వనీదత్, నవీన్ ఎర్నేని తదితర నిర్మాతలు కలిసినప్పుడు 'అందరూ సంఘటితంగా ఉంటే పరిశ్రమగా అభివృద్ధి చేయవచ్చు' అని చెప్పాను. అయినా, ఎవరికి వారు వ్యక్తిగతంగా వచ్చి తమ సినిమాలకు టికెట్ ధరలు పెంచమని సినిమాటోగ్రఫీ శాఖకు అర్జీలు ఇస్తూ వచ్చారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూనే ఉంది. మీరు ఇచ్చిన ఈ రిటర్న్ గిఫ్ట్‌ను తగిన విధంగానే స్వీకరిస్తా. ఇక నుంచి వ్యక్తిగత విజ్ఞాపనలు, చర్చలకు తావులేదు. సంబంధిత విభాగం ప్రతినిధులతోనే చర్చిస్తా. వాటినే సంబంధిత విభాగాలకు పంపిస్తా" అని స్పష్టం చేశారు.

**థియేటర్ల నిర్వహణ, సౌకర్యాలపై ఆరా**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సినిమా థియేటర్ల నిర్వహణ, ప్రేక్షకులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంబంధిత శాఖలతో సమీక్షించారు. సినిమా హాళ్లలో తినుబండారాలు, పానీయాల ధరలు అధికంగా ఉండటం, తాగునీటి సదుపాయం సరిగా లేకపోవడం వంటి అంశాలపై ప్రేక్షకుల నుంచి వస్తున్న ఫిర్యాదులపై దృష్టి సారించారు. విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, రాజమహేంద్రవరం, గుంటూరు, కాకినాడ, తిరుపతి తదితర నగరాల్లోని మల్టీప్లెక్స్‌ల నిర్వహణ, టికెట్ ధరలు, ఆహార పదార్థాల ధరలపై కూడా పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. సినిమా రంగంలోని 24 విభాగాల్లో నైపుణ్యాభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని పవన్ కల్యాణ్ యోచిస్తున్నట్లు సమాచారం.

### జగన్ కు కౌంటర్ ఇచ్చినట్టుగా జరుగుతున్న ప్రచారంపై విజయసాయిరెడ్డి స్పందన

- మొదటి పేజీ తరువాయి

అయితే, ఈ ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని, ఆ ప్రకటన తాను విడుదల చేయలేదని విజయసాయిరెడ్డి స్వయంగా స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా ఓ ప్రకటన విడుదల చేశారు.విజయసాయిరెడ్డికి, వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మధ్య విభేదాలు తలెత్తిన సంగతి తెలిసిందే. విజయసాయిరెడ్డి తన రాజ్యసభ సీటును చంద్రబాబు నాయుడుకు అమ్ముకున్నారని రెండు రోజుల క్రితం జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో, జగన్ వ్యాఖ్యలకు విజయసాయిరెడ్డి ఘాటుగా సమాధానం ఇచ్చినట్లు ఓ పత్రికా ప్రకటన సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. "నేను మారను, నా వ్యక్తిత్వం ఎప్పటికీ స్థిరంగా ఉంటుంది. అధికారం వచ్చాక నువ్వే మారావు" అంటూ జగన్‌పై విజయసాయిరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేసినట్లు ఆ నకిలీ ప్రకటనలో ఉంది. అంతేకాకుండా, "వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో నాకు 30 ఏళ్ల అనుబంధం ఉంది. నేను ఎక్కడా లొంగలేదు, ప్రలోభాలకు ఆశపడలేదు" అని విజయసాయిరెడ్డి అన్నట్లుగా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ ప్రకటనపై విజయసాయిరెడ్డి ఈరోజు స్పందించారు. తన పేరు మీద సర్క్యులేట్ అవుతున్న పత్రికా ప్రకటన విషయం మీడియాలోని కొందరు మిత్రుల ద్వారా తన దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. "ఆ ప్రకటన నాది కాదు. నేను చేసిన, చేయబోయే పత్రికా ప్రకటనలు నా అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా మాత్రమే వెలువడతాయి. గమనించగలరు" అని విజయసాయిరెడ్డి తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు మీడియా వర్గాలు కూడా ఈ విషయాన్ని గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీంతో, ఈ నకిలీ ప్రకటన వ్యవహారానికి తెరపడినట్లయింది.

### పోలవరం ప్రాజెక్టు... ఏపీ ప్రతిపాదనపై

# తెలంగాణ తీవ్ర అభ్యంతరం

- మొదటి పేజీ తరువాయి

ప్రతి నీటిపారుదల ప్రాజెక్టుకు నీటి లభ్యత లేదంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరాలు తెలుపుతోందని, అలాంటిది ఇప్పుడు ఏపీ మాత్రం డెడ్ స్టోరేజీ నుంచి కొత్తగా ఎత్తిపోతల పథకాన్ని ప్రతిపాదించడం ఎంతవరకు సమంజసమని ఈఎన్సీ తన లేఖలో ప్రశ్నించారు. డెడ్ స్టోరేజీ నుంచి నీటిని ఎత్తిపోయడం అనేది సీడబ్ల్యూసీ గతంలో జారీ చేసిన అనుమతులకు కూడా పూర్తిగా విరుద్ధమని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ విషయంలో కేంద్ర జల సంఘం తక్షణమే జోక్యం చేసుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేయకుండా నిరోధించాలని తెలంగాణ డిమాండ్ చేసింది. పోలవరం నుంచి డెడ్ స్టోరేజీ నీటిని ఎత్తిపోసేందుకు ఎలాంటి చర్యలు చేపట్టకుండా చూడాలని కోరింది. పోలవరం

ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర జల సంఘం గతంలో ఇచ్చిన అనుమతులకు కూడా ఈ ప్రతిపాదన వ్యతిరేకంగా ఉందని ఆయన తన లేఖలో పునరుద్ఘాటించారు. తక్షణమే గోదావరి నదీ యాజమాన్య బోర్డుతో పాటు పోలవరం ప్రాజెక్టు అథారిటీ జోక్యం చేసుకుని, ఈ వివాదాస్పద ప్రతిపాదనపై ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగకుండా అడ్డుకోవాలని తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

### రాహుల్ గాంధీకి నాన్

# బెయిలబుల్ వారెంట్

- మొదటి పేజీ తరువాయి

**రాహుల్ పై కేసు ఇదే..**

2018లో కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ అప్పటి బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షాను ఉద్దేశించి కొన్ని వ్యాఖ్యలు చేశారు. "హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి కూడా బీజేపీకి అధ్యక్షుడు కాగలడు" అని రాహుల్ వ్యాఖ్యానించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యాఖ్యలు బీజేపీ కార్యకర్తలందరినీ అవమానించేలా ఉన్నాయని, పరువు నష్టం కలిగించాయని ఆరోపిస్తూ బీజేపీ నేత ప్రతాప్ కతియార్ 2018 జులై 9న చైబాసా చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ (సీజేఎం) కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

తదనంతర కాలంలో, జార?ండ్ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ పరువు నష్టం కేసును 2020 ఫిబ్రవరిలో రాంచీలోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టుకు బదిలీ చేశారు. ఆ తర్వాత మళ్లీ ఈ కేసు చైబాసాలోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టుకు బదిలీ అయింది. ఈ కేసును విచారణకు స్వీకరించిన మేజిస్ట్రేట్, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేశారు.

**కోర్టుకు హాజరు కాని రాహుల్..**

కోర్టు పలుమార్లు సమన్లు జారీ చేసినప్పటికీ రాహుల్ గాంధీ విచారణకు హాజరుకాలేదు. దీంతో తొలుత ఆయనపై బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. ఈ వారెంట్‌పై స్టే విధించాలని కోరుతూ రాహుల్ గాంధీ జార?ండ్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను 2024 మార్చి 20న హైకోర్టు కొట్టివేసింది. అనంతరం, వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ రాహుల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా చైబాసా కోర్టు తిరస్కరించింది. తాజాగా, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించిన ప్రత్యేక న్యాయస్థానం నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తూ, జూన్ 26న విచారణకు హాజరుకావాలని ఆదేశించింది.

### పవన్ కల్యాణ్ సినిమాలపై

# కుట్ర జరుగుతోంది

- మొదటి పేజీ తరువాయి

మా ప్రశ్న," అని అన్నారు.ప్రభుత్వం పరిశ్రమకు అన్ని విధాలా సహకరించడానికి సిద్ధంగా ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ విషయంలో పూర్తి నిబద్ధతతో ఉన్నారని మంత్రి తెలిపారు. "మేం ఎంత సహకరిద్దామన్నా వాస్తవాలు బయటకు రావాలి. దీనిపై పూర్తి వివరాలు తెలిస్తేనే భవిష్యత్తులో ఎలాంటి సహకారం అందించాలనే దానిపై స్పష్టత వస్తుంది. గత ప్రభుత్వ హయాంలో వాళ్ల పగ తీర్చుకోవడానికి చేశారు, మరి ఇప్పుడు ఎందుకు ఇలా చేస్తున్నారు? మేం నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్నాం," అని దుర్గేశ్ పేర్కొన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ "నాకు చక్కటి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చారు" అని అనడం వెనుక ఆయన తీవ్రమైన ఆవేదన ఉందని మంత్రి దుర్గేశ్ తెలిపారు. "ఆయన ఎంతగానో హర్ట్ అయ్యారు. సినిమా రంగానికి మేలు చేయాలని, టికెట్ రేట్ల విషయంలో కూడా ఇబ్బంది పెట్టొద్దని ఆయన పదేపదే చెప్పారు. పెద్ద, చిన్న నిర్మాతలనే తేడా లేకుండా అందరికీ సహకరించాం. అయినా ఇలాంటి పరిస్థితి రావడం బాధాకరం," అని అన్నారు.

నూతన సినిమా పాలసీని తీసుకురావడానికి త్వరలో కమిటీ వేస్తున్నామని, అందరికీ ఆమోదయోగ్యమైన విధానాన్ని రూపొందిస్తామని మంత్రి వివరించారు. "ఇన్ని చేస్తున్నప్పుడు కూడా ఈ సమయంలోనే థియేటర్ల బంద్ అనే మాట ఎందుకు వస్తుంది? తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఎగ్జిబిటర్లను అడిగితే బంద్‌కు సుముఖంగా లేమని, ఇప్పటికే నష్టాల్లో ఉన్నామని చెబుతున్నారు. ఈ వాతావరణం ఎందుకు కల్పిస్తున్నారో నిగ్గు తేలుస్తాం. దీని వెనుక కుట్ర లేదని ఎలా అనుకుంటాం?" అని ప్రశ్నించారు.

జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ అనే వార్త వచ్చినప్పుడు ఫిలిం ఛాంబర్ ఎందుకు స్పష్టత ఇవ్వలేదని మంత్రి నిలదీశారు. "దామోదర్ ప్రసాద్ మాకు ఎవరితో సంబంధం లేదని, ప్రభుత్వ సహకారం అవసరం లేదని మాట్లాడటం సరికాదు. ప్రభుత్వం, పరిశ్రమ కలిసే పనిచేయాలి. జాయింట్ కలెక్టర్లు ప్రభుత్వంలో భాగం కాదా? వారి ద్వారానే కదా బాగోగులు చూసేది?" అని అన్నారు. ఏడాది దాటినా కనీసం మర్యాదపూర్వకంగా కూడా కలవడానికి రాని సంఘాల తీరును కూడా ఆయన తప్పుబట్టారు. ఇకపై వ్యక్తిగతంగా ఎవరినీ ఎంటర్టైన్ చేయబోమని, వివిధ విభాగాలకు చెందిన సంఘాలు కలిసి వస్తేనే వారి సమస్యలు, ఆలోచనలపై స్పందిస్తామని మంత్రి దుర్గేశ్ స్పష్టం చేశారు. "ఉపముఖ్యమంత్రి గారు చెప్పినట్లు, వారు మంచి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చారు, దానికి తగ్గట్టుగానే మేం కూడా వ్యవహరిస్తాం. ప్రభుత్వ సహకారం అక్కర్లేదనుకుంటే, దాని ఫలితాలు ఎలా ఉంటాయో వారే చూస్తారు. ప్రభుత్వం ఈ విషయంలో చాలా దృఢంగా ఉంటుంది," అని మంత్రి హెచ్చరించారు. ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరిపించి, వాస్తవాలు వెలుగులోకి తెస్తామని ఆయన హామీ ఇచ్చారు.

### హైదరాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షం

- మొదటి పేజీ తరువాయి

ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. అకస్మాత్తుగా కురిసిన ఈ వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. దీంతో పలుచోట్ల ట్రాఫిక్ స్తంభించి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే సమయం కావడంతో ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరడానికి తీవ్ర అవస్థలు పడ్డారు. దేశ వ్యవసాయానికి జీవనాధారమైన నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది కాస్త ముందుగానే దేశంలోకి ప్రవేశించాయి. శనివారం ఇవి కేరళ తీరాన్ని తాకినట్లు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అధికారికంగా వెల్లడించింది. సాధారణంగా జూన్ మొదటి వారంలో ప్రవేశించాల్సిన రుతుపవనాలు, ఈసారి సుమారు ఎనిమిది రోజుల ముందే దేశంలోకి అడుగుపెట్టడం గమనార్హం.

# కరోనా కలవరం: అప్రమత్తమైన ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు

- మొదటి పేజీ తరువాయి

సిద్ధం చేస్తున్నాయి.భారత్‌లో కొవిడ్ కొత్త వేరియంట్లు ఎన్‌బీ.1.8.1, ఎల్ఎఫ్.7లను గుర్తించినట్లు ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం (ఇన్సాకాగ్) శనివారం ప్రకటించింది. ఎన్‌బీ.1.8.1 రకం కేసు ఏప్రిల్ నెలలో వెలుగు చూడగా, ఎల్ఎఫ్.7 వేరియంట్‌కు సంబంధించిన నాలుగు కేసులు మే నెలలో తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల్లో నమోదైనట్లు సంస్థ తెలిపింది.

ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో కొత్తగా కరోనా కేసులు నమోదవుతున్నాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఢిల్లీలో మూడేళ్లలో తొలిసారిగా 23 మందికి వైరస్ సోకింది. దీంతో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆసుపత్రులను అప్రమత్తం చేశాయి. అయితే, కేసులు నమోదవుతున్నప్పటికీ, వ్యాధి తీవ్రత తక్కువగానే ఉందని కేంద్ర ఆరోగ్యశాఖ ఇటీవల వెల్లడించింది. అయినప్పటికీ, పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తున్నామని, అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపింది.

**అంతర్జాతీయంగా పెరుగుతున్న వ్యాప్తి**

ఇటీవలి కాలంలో ఆసియా దేశాలైన హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తో పాటు చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి అధికంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయి. జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే ఈ వ్యాప్తికి ప్రధాన కారణంగా అధికారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి ఎక్కువగా ఉందని సింగపూర్ ఆరోగ్యశాఖ ఇటీవల వెల్లడించింది. బాధితుల్లో జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, వారు నాలుగు రోజుల్లోనే కోలుకుంటున్నారని వైద్య నిపుణులు తెలియజేశారు.

**ప్రభుత్వాల చర్యలు, నిపుణుల సూచనలు**

ఢిల్లీలో కేసులు పెరుగుతున్న నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆసుపత్రుల్లో పడకలు, ఆక్సిజన్ సిలిండర్లు, టెస్టింగ్ కిట్లు, వ్యాక్సిన్ల లభ్యతను సరిచూసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. వివిధ రకాల శ్వాసకోశ వైరస్ కేసుల వివరాలను నమోదు చేయాలని కూడా సూచించింది. వైరస్ వేరియంట్లలో వస్తున్న మార్పులు, ప్రజల్లో రోగనిరోధక శక్తి తగ్గడం ప్రస్తుత వ్యాప్తికి కారణాలుగా నిపుణులు పేర్కొంటున్నారు.

## ఉచిత కుట్టుమిషన్ కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**చోడవరం పెన్ పవర్ మే 24**:చోడవరం మండలంలో 32 గ్రామాల్లో చోడవరం హెడ్ కోటర్ దుడ్డు వీధి శ్రీ శ్రీ శ్రీ నూకంబికా కళ్యాణ మండపం ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలను చోడవరం శాసనసభ్యులు కె ఎస్ ఎన్ ఎస్ రాజు ప్రారంభించారు
మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిలో ఆర్థిక పరిపుష్టి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం, మహిళల్లో ఆత్మగౌరవం ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం కూటమి ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుంది అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లోమండల పార్టీ అధ్యక్షులు గంగాధర్, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు మల్లునాయుడు ఎక్స్ జడ్పీటీసీ మత్స్యరాజు కార్యకర్తలు పాల్గున్నారు



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

## పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశం

- ఇన్చార్జి మంత్రి డోలా, హెూం మంత్రి అనిత
- పారిశ్రామిక వేత్తలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విజయవంతం చేయాలి
- యోగా డే విజయవంతానికి పారిశ్రామికవేత్తల సహకారం అవసరం





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, మే 24** :విశాఖ వేదికగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల విజయవంతానికి జిల్లాలోని పారిశ్రామిక వేత్తల సహకారం చాలా అవసరమని జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. కలెక్టరేట్లో శనివారం నిర్వహిం చిన సమన్వయ కమిటీ సమావేశం అనంతరం ఉమ్మడి జిల్లాలోని పారిశ్రామిక వేత్తలతో మంత్రు లు, ఇతర ప్రజా ప్రతినిధులు, కలెక్టర్ తో కలిసి వీసీ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కార్యక్రమ నిర్వహణలో వారి పాత్ర, తీసుకోవాల్సిన చర్యలు, అందించాల్సిన సహకారం గురించి ముందుగా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వివరించారు. ఆయా కంపెనీల పరిధిలో పని చేసే ఉద్యోగులకు, కార్మికులకు నెల రోజుల పాటు యోగా శిక్షణ అందించాలని, జూన్ 21వ తేదీన జరిగే ప్రధాన కార్యక్రమంలో భాగస్వా మ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. రెండు రోజుల్లోగా ఉద్యోగుల వివరాలతో కూడిన నివేదికలు అందజేయాలని చెప్పారు.
ఈ క్రమంలో స్పందించిన మంత్రులు కార్యక్రమ నిర్వహణలో పారిశ్రామిక వేత్తలు కీలక పాత్ర వహించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలన్నారు. ఈ మహత్తర క్రతువులో భాగస్వా మ్యం కావటం ద్వారా ఒక వైపు కార్యక్రమ విజ యవంతానికి కృషి చేయొచ్చని, మరొక వైపు ఉద్యోగుల, కార్మికుల ఆరోగ్యానికి కూడా చర్య లు తీసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ సొంత కార్యక్రమంగా, బాధ్యతగా భావించి స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఉద్యోగులు, కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా అంతర్జాతీయ యో గా దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని, వారంద రికీ సర్టిఫికేట్లు అందజేస్తామని, ఉచితంగా మ్యాట్లు, టీషర్టులు కూడా అందజేస్తామని పారిశ్రామికవేత్తులు అడిగిన ప్రశ్నకు బదులుగా చెప్పారు. ఇదొక గౌరవంగా భావించి పారిశ్రామిక వేత్తలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మం త్రులు పిలుపునిచ్చారు.
ప్రభుత్వ విప్ లు వేపాడ చిరంజీవి రావు, గణబాబు, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఎన్.టి.ఆర్. వైద్య సేవా ట్రస్టు ఛైర్మన్ సీతారామరాజు సుధాకర్, ఏపీ గ్రోవర్స్ ఆయిల్ అండ్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, డీసీపీ అజిత పాల్గొన్నారు.

## గత రికార్డులు తిరగరాసేలా విజయవంతం






- గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు సాధించాలి
- రికార్డులను తిరిగరాసేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డే వేడుకలు
- సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా ఇన్చార్చి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, హెూం మంత్రి అనిత
- కంపార్ట్మెంట్ కు వెయ్యి చొప్పున ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 2.50 లక్షల మంది భాగస్వామ్యం జిల్లా కలెక్టర్
- కార్యక్రమ విజయవంతానికి అనుసరించాల్సిన పద్ధతులపై సలహాలు, సూచనలు చేసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, మే 24** :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టా త్మకంగా జూన్ 21న విశాఖపట్టణం వేదికగా నిర్వహించ తలపెట్టిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహిం చాలని, గత రికార్డులు తిరగరాసేలా విజయవం తం చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత నిర్దేశించారు. విశాఖ ఖ్యాతిని మరింత ఇనుమడింపజేసేలా, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి స్వచ్ఛం దంగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చా రు. యోగా డే ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మీటిం గు హాలులో శనివారం జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న మంత్రులు వివిధ అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. విశాఖనగరంలో నిర్వహిస్తున్న అత్యంత ప్రతి ష్టాత్మక కార్యక్రమం కావున సాధారణ పౌరులు, ఉద్యోగులు, ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్. వాలం టీర్లు, విద్యార్థులు, యోగా అసోసియేషన్ల సభ్యులు, వాకర్స్ అసోసియేషన్, విభిన్న ప్రతిభావంతులు, వ్యాపారులు, న్యావీ, కోస్టల్ గార్డు, పారిశ్రామిక వేత్తులు, కార్మికులు పాల్గొ నాలని, దానికి గాను అధికారులు సమన్వయం వహించి తగిన చర్యలు తీసుకోవాలని, ముందు నుంచే సన్నద్ధం కావాలని సూచించారు. కంపా ర్ట్మెంట్ కు వెయ్యి చొప్పున 2.50 లక్షల మంది భాగస్వామ్యంకలెక్టర్ సమీక్షలో భాగంగా ముందుగా జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు, చేపడుతున్న ప్రక్రియల గురించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, మంత్రులకు, ఇతర ప్రజాప్రతినిధులకు సూక్ష్మంగా వివరించా రు. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు సాధించాలంటే భాగస్వాములంతా ఒకే వేదికపై కొనసాగాలని, కనెక్టవిటీ తెగిపోకూడదని స్పష్టం చేశారు. అందువల్ల ఆర్కే బీచ్ కాళీమాత టెంపుల్ నుంచి భీమిలి వరకు సుమారు 26.5 కి.మీ మేర కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో కాళీమాత టెంపుల్ నుంచి భీమిలి వరకు ఎక్కడెక్కడ కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేస్తున్నాం, ఎక్కడి వరకు వాహనాలు చేరుకోవాలి తదితర అంశాలను మ్యాపుల సాయంతో వివరించారు. ప్రధాన వేదిక కాళీమాత టెంపుల్ నుంచి వైఎంసీఏ వరకు ఉంటుందని, దీనిలో ప్రధాని, కేంద్ర మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, ప్రముఖులు పాల్గొంటారన్నారు. ప్రతి 200లి14 మీటర్లకు ఒకటి చొప్పున కాళీమాత టెంపుల్ నుంచి భీమిలి వరకు 26.5 కి.మీ. మేర 127 కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేస్తున్నామని, ఒక్కో దానిలో వెయ్యి మంది పాల్గొంటారని చెప్పారు. ప్రతి కంపార్ట్మెంట్ కు ఒక ఇన్చార్జి, వైద్య సిబ్బంది, 10 వాలంటీర్లు ఉంటారని, ప్రతి చోటా చిన్న స్టేజీ, సౌండ్ సిస్టం, అభ్యసకులకు కనిపిం చేలా ఎల్.ఈ.డి. స్క్రీన్లు పెడతామని వెల్లడిం చారు. 9 కి.మీ. మేర రోడ్డుకు ఇరువైపులా, 19 కి.మీ. మేర రోడ్డుకు ఒక వైపు కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రధాన రహదా రిపై 1.24 లక్షల మంది, మరొక 25 అదనపు వేదికల్లో మిగిలిన వారిని భాగస్వామ్యం చేస్తామని వివరించారు. తాగునీరు, స్త్రీ పురుషులకు వేర్వేరుగా మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నామని, తీర ప్రాంతంలో కూడా యోగాసనాలు ఉంటాయని చెప్పారు. రక్షణ చర్యల్లో భాగంగా తీర ప్రాంతంలో గజ ఈత గాళ్లను, లైఫ్ గార్డులను అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. ఆర్గానిక్ బ్రేక్ ఫాస్టు పెట్టేందుకు యోచిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని వివిధ యోగా అసోసిషన్లతో కోఆర్డినేట్ అయ్యి మూడు దశల్లో శిక్షణలు అందిస్తామని, ఎన్.సి. సి., ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లను వినియోగించు కునేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే టీవోటీలను, మాస్టర్ ట్రైనర్లను గుర్తించామని, మూడు దశల్లో వారి ద్వారా మండల, గ్రామ, సచివాలయాల స్థాయి కి శిక్షణలు అందిస్తామని చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణ, సూచిక బోర్డులు, మౌలిక వసతుల కల్పన, యోగాసనాల ప్రక్రియలపై ముందుగానే విధులు నిర్వర్తించే అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పిస్తామని కలెక్టర్ వివరించారు.
వర్షం వస్తే ఏయూ మైదానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అనుకోని రీతిలో వర్షం పడినట్లయితే కార్యక్రమ నిర్వహణకు ఎలాంటి ఆటంకం కలగ కుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ మంత్రులకు వివరించారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో కూడా ప్రధా ని, గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులతో పాటు 10 వేల మంది ఆశీనులయ్యేలా యాంగర్లు వేయిస్తామని చెప్పా రు. జూన్ 12 నాటికల్లా వాటిని అందుబాటు లోకి తీసుకొస్తామని, అందులో రెగ్యులర్ గా శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. వర్షం పడనట్లయితే ఉడా పార్కు సర్కిల్ నుంచి చినవాల్తేరు రోడ్డు మీదుగా, ఏయూ అవుట్ గేట్ మార్గం గూండా ఏయూ ఇంజనీరింగ్ కళాశాలకు అనుసంధానం చేస్తూ యోగాసన ప్రక్రియలు నిర్వహిస్తామని, ప్రధాన కార్యక్రమంలో వారం దరినీ భాగస్వామ్యం చేస్తామని వివరించారు.
సమన్వయంతో ముందుకు సాగాలి మంత్రి డోలాఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో అధికారులు సమన్వయం వహించాలని ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి సూచించారు. సాధారణ పౌరుల రోజువారీ కార్యకలాపాలకు ఇబ్బంది లేకుండా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించా లని, విశాఖ నగరం ప్రపంచ రికార్డులకు ఎక్కేలా అందరూ కష్టపడాలని పేర్కొన్నారు. పటిష్ట ఏర్పాట్లు చేయాలని, చిన్న లోపం కూడా లేకుండా జాగ్రత్త వహించాలని, బాధ్యతాయు తంగా వ్యవహరించాలని చెప్పారు. అనంతరం హెూం మంత్రితో కలిసి మీడియాతో మాట్లాడిన ఆయన సమావేశంలో చర్చించిన అంశాలను వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తు న్నట్లు హెల్దీ, వెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగస్వామ్యం కావాలని కోరారు.విశాఖలో నిర్వహించటం మనందరికీ గర్వకారణం హెూం మంత్రి అనిత జూన్ 21న విశాఖ వేదికగా జరిగే కార్యక్రమంలో ప్రపంచంలోని 175 దేశాలు భాగ స్వామ్యం అవుతాయని, వాటి చూపు మన విశాఖ వైపే ఉంటుందని హెూం మంత్రి వంగల పూడి అనిత పేర్కొన్నారు. ఇలాంటి అద్భుతమై న కార్యక్రమానికి విశాఖపట్టణం వేదిక కావటం మనందరి అదృష్టంగా భావించాలని, మనకి ఇదొక గర్వకారణమన్నారు. అమరావతి పున ర్నిర్మాణ సభలో జూన్ 21న విశాఖ వస్తానని స్వయంగా దేశ ప్రధాన మంత్రే చెప్పటం సం తోషదగ్గ విషయమని పేర్కొన్నారు. ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు స్వచ్ఛం దంగా కార్యక్రమంలో భగస్వామ్యం కావాలని, అధికారులు బాధ్యతాయుతంగా కష్టపడి పని చేయాలని మంత్రి ఉద్ఘాటించారు. ప్రతి ఒక్కరూ ఇది నా కార్యక్రమంగా భావించాలని, అందరి విజయంగా అనుకోవాలని, కమిట్ మెంట్ తో ఉండాలని సూచించారు. అనంతరం ఇన్చార్జి మంత్రితో కలిసి మీడియాతో మాట్లాడిన ఆమె సమావేశ అంశాలను వివరించారు. యోగతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ప్రజలు స్వచ్ఛం దంగా పాల్గొనాలని సూచించారు. మీడియా తనవంతు బాధ్యత నిర్వర్తిస్తూ సహకారం అం దించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.
ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ లు వేపాడ చిరంజీవి రావు, గణబాబు, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఎన్.టి.ఆర్. వైద్య సేవా ట్రస్టు ఛైర్మన్ సీతారామరాజు సుధాకర్, ఏపీ గ్రోవర్స్ ఆయిల్ అండ్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి, జిల్లా రెవెన్యూ అధికారి బి హెచ్ భవానీ శంకర్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, విశాఖ ఆర్డీవో పి. శ్రీలేఖ, నేవీ, కోస్టల్ గార్డు, ఇతర జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మద్యం కుంభకోణంలో మాత్రమే కాదు

# జగన్ జైల్లోకి వెళ్లడం ఖాయం.



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, మే 24** :రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ శనివారం జగన్మోహన్ రెడ్డి ఆరోపణలకు కౌంటర్గా ఢిల్లీలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ గారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరియు వారి అనుచరులు నాయకులు దోచుకున్న ప్రజల సొమ్మును త్వరలోనే కక్కిస్తామని హెచ్చరించారు. చాలామందిని భయపెట్టి డిస్టిలరీలను జగన్ సొంతం చేసుకున్నారని బెదిరింపులకు పాల్పడి నాసిరకం మద్యం అమ్మారని ఆరోపించారు.
మద్యం కుంభకోణంలో మాత్రమే కాదు ఇంకా చాలా విషయాల్లో మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమన్నా రు.మద్యం విషయంలో సిట్ చాలా విషయాల్లో విచారణ వదిలేసిందని అవసరం అనుకుంటే సిట్కు చాలా విషయాలు చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. మద్యం దుకాణాల్లో పనిచేసే వారికి ఎక్కువ జీతాలు చూపించి అందులో వాటాలను జగన్ అండ్ కో కొట్టేశారని ఆరోపించారు. ఒక విజిల్ బ్లోయర్గా సిట్కు మద్యం కుంభకోణానికి సంబంధించిన చాలా విషయాలు చెప్పడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు.మద్యం కుంభకోణానికి సంబంధించిన సాంకేతిక ఆధారాలు ఉన్నాయని ఎవరూ కూడా తప్పించుకోలేరని తెలిపారు. జగన్ అండ్ కో దోచుకున్న ప్రజల సొమ్ములను కక్కిస్తామని హెచ్చరించారు.మూడు లక్షల ముపై రెండు వేల కోట్లు అప్పు చేశానని జగన్ చెబుతున్నారని అన్నారు.మద్యం కుంభకోణా ల్లో విదేశాలకు పారిపోయిన నిందితులను రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చి మరీ అరెస్ట్ చేస్తామని హెచ్చరించారు.
మద్యం కుంభకోణంలో జగన్ పాత్రకు సంబంధించిన ఆధారాలు దర్యాప్తు సంస్థలు సేకరిస్తున్నాయని, విచారణ ఎదుర్కొ నేందుకు జగన్ సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు.రాజధాని నిర్మాణం కోసం 30 నుంచి 40 వేల ఎకరాలు కావాలని గతంలో జగన్ అన్నారని ఎంపీ సీఎం రమేశ్ గుర్తుచేశారు. మరి ఇప్పుడు అమరావతి రాజధాని కోసం 50 వేల ఎకరాలు అవసరమా అని ఎలాప్రశ్నిస్తున్నారని అడిగారు. కొత్త రాజధాని నిర్మాణంలో భాగంగా అన్ని మౌలిక సదుపాయాలు, వసతులు ఏర్పా టు చేసుకోవాలని అన్నారు. పబ్లిక్ , ప్రైవేటు రంగ సంస్థలతో సహా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. జగన్ తన కోసం రూ. 540కోట్లు పెట్టి విశాఖపట్నంలో రుషికొండపై ప్యాలెస్ కట్టుకున్నారని తాడేపల్లి ప్యాలెస్తో పాటు బెంగళూరులో కూడా ప్యాలె స్లను ఆయన కట్టుకున్నారని ప్రతి నగరాల్లో ప్యాలెస్ లో నిర్మించారని అన్నారు.అమరావతి రాజధానికి ప్రపంచ స్థాయి గుర్తింపు వస్తుందని ఉద్ఘాటించారు. చాలా విదేశీ కంపెనీలు అక్కడ పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నాయ ని తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణాని కే కాకుండా జగన్ చాలా అడ్డంకులు సృష్టిస్తు న్నారని ధ్వజమెత్తారు.సెకీ ఒప్పందం విషయం లో జగన్ అబద్ధాలు చెబుతున్నారని మండి పడ్డారు. పీక్ అవర్లలో విద్యుత్ కోసం చాలా రాష్ట్రాలు యూనిట్కు రూ. 12ల వరకు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నాయని, కానీ ఏపీ ప్రభుత్వం మాత్రం రూ.4.60పైసల యూనిట్కు కరెంట్ను కొంటుందని పేర్కొన్నారు.జగన్ మోహన్ రెడ్డికి దేశభక్తి లేదు,కేవలం డబ్బు భక్తి మాత్రమే ఉందని విమర్శించారు.ఆపరేషన్ సిందూర్ గురించి జగన్ కనీసం ఒక్క మాట కూడా ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నా రని తెలియజేసారు.

- అనకాపల్లి ఎంపీ డాక్టర్ సీఎం రమేష్
- గత ప్రభుత్వంలో జగన్ అండ్ కో దోచుకున్న ప్రజల సొమ్మును కక్కిస్తాం
- దోచుకొని విదేశాలకు పారిపోయిన వారిని వదిలే ప్రసక్తే లేదు
- ప్రజా రాజధాని అమరావతి పై జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- రాజధాని అభివృద్ధి చూసి ఓర్వలేకనే విమర్శలు
- ప్రతి నగరంలో ఒక ప్యాలెస్ ను నిర్మించుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి
- కేవలం ఇద్దరు ఉండడానికి 500 కోట్లతో ఋషికొండలో ప్యాలెస్ నిర్మించారు
- అనకాపల్లి ఎంపీ డాక్టర్ సీఎం రమేష్
- జగన్ మోహన్ రెడ్డికి దేశభక్తి లేదు, కేవలం డబ్బు భక్తి మాత్రమే ఉంది.
- ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్

# ఘనంగా సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం







● విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

**పెందుర్తి పెన్ పవర్,, మే 24:**ఎస్ ఎస్ ఎస్ వెన్నెల చారిటబుల్ ట్రస్ట్ మరియు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చినముషిడివాడ శ్రీ సాయి దేదీప్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి జీ.వి.ఎం.సి 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు, బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ ముమ్మన దేముడు మాట్లాడుతూ – వ్యాపారవేత్త అయినప్పటికీ సమాజానికి సేవ చేయాలనే ధ్యేయంతో ఎస్ ఎస్ ఎస్ వెన్నెల చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించిన సదాశివుని రవితేజకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. బాలికలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచి, సమాజంలో ఉన్నత స్థాయికి చేరాలని కోరుకుంటున్నట్లు, రవితేజ ఆశయ సాధనకు అందరూ తోడ్పాటును అందించాలని ఆకాంక్షించారు. రవితేజపై సింహాద్రి అప్పన్న స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా సమ్మర్ క్యాంప్ కు ప్రాంగణం అందించిన శ్రీ సాయి దేదీప్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ సింహాద్రి కి ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో ఎస్ ఎస్ ఎస్ వెన్నెల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సదాశివుని రవితేజ, సమాజహిత ఎడిటర్ నరసింహం, కంచిబోయిన వెంకట సంతోష్, సాయి దేదీప్య స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలి: సీఐటీయూ డిమాండ్

● జులై 9 సమ్మెను విజయవంతం చేయాలని పిలుపు



గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 24:గ్రామీణ ఉపాధి హామీ కూలీల బకాయిలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం జీకే వీధి మండలం దేవరపల్లి పంచాయతీ పరిధిలోని మంగలపాలెం గ్రామంలో ఈ మేరకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి పనులకు సంబంధించిన బిల్లులు ప్రభుత్వం చెల్లించకపోవడంతో కూలీలు తీవ్రంగా నష్టపోతున్నారని, తిండి కూడా పెట్టుకోలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు పే స్లిప్పులు ఇవ్వాలని, పని చేసిన ప్రతి ఒక్కరికి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జులై 9న నిర్వహించనున్న దేశవ్యాప్తంగా సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఆయన, కార్మికుల హక్కుల కోసం ఈ సమ్మె కీలకమని పేర్కొన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనాన్ని రోజుకు రూ.600గా నిర్ణయించాలని,రైతు పంటలకు తగిన మద్దతు ధర ఇవ్వాలని, కార్మిక చట్టాలు పటిష్ఠంగా అమలు చేయాలని కోరారు. గడుతూరి సత్యనారాయణ మాట్లాడుతూ,ప్రతి కుటుంబానికి సంవత్సరానికి కనీసం 200 రోజులు పని కల్పించాలన్నారు. గత మూడు సంవత్సరాలుగా బడ్జెట్ నిధులకు కోత విధించడంవల్ల మెటీరియల్ చార్జీలు పెరిగాయని,కాంట్రాక్టర్లకు ముందుగా బిల్లులు చెల్లించి కూలీలను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఇతర డిమాండ్లలో, వేసవిలో ఇచ్చే ఎలవెన్స్ 30 శాతంగా పెంచాలని, మెడికల్ కిట్లు, తట్ట, గుణపాము టెంట్, మంచినీటి కోసం తగిన నిధులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడుతూరి బాబురావు, జీ. రామలింగం, పాపారావు, కాంతమ్మ, లక్ష్మమ్మ, పార్వతమ్మలతో పాటు అనేకమంది గ్రామీణ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఎండియు వ్యవస్థను కొనసాగించాలి

● ప్రజలకు ఉపయోగపడే వ్యవస్థను తొలగించరాదు
● గూడెం కొత్త వీధి సర్పంచ్ కొర్ర సుభద్ర



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మే 24:** రాష్ట్రంలో రేషన్ కార్డుదారులకు ఎంతో సౌలభ్యంగా ఉన్న ఇంటింటికి రేషన్ పంపిణీ వ్యవస్థ ఎండియు ఆపరేటర్ వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేయకుండా కొనసాగించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి సర్పంచ్ కొర్ర సుభద్ర డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రేషన్ కార్డుదారులకు నేరుగా రేషన్ సరుకులు అందించడం కొరకు అప్పటి వైసిపి ప్రభుత్వం 9260 మంది ఎండియు ఆపరేటర్లను నియమించిందని వారికి హెల్పర్లుగా మరో 9260 మంది హెల్పర్లు ఉన్నారని ఇప్పుడు ఈ వ్యవస్థను రద్దు చేస్తే వీరందరూ జీవనోపాధిని కోల్పోయిన వారు అవుతారని అన్నారు. అలాగే గిరిజన ప్రాంతంలో రేషన్ దుకాణానికి వెళ్లాలంటే సుమారు 5 నుండి 10 కిలోమీటర్లు దూరం వెళ్లాల్సి ఉంటుందని దీనివలన ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడుతుందని, అదే ఎండియు వ్యవస్థ ఉంటే నేరుగా బియ్యం తీసుకొని వచ్చి ఇచ్చేవారని అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మరియు ఎం డి యు ఆపరేటర్ల జీవనోపాధిని దృష్టిలో పెట్టుకొని ఈ వ్యవస్థను కొనసాగించాలని సర్పంచ్ సుభద్ర డిమాండ్ చేశారు.

## వరి మరియు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేసిన సర్పంచ్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే 24:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం లవరపు పేట పంచాయతీ కేంద్రంలోని రైతు సంక్షేమ కేంద్రంలో స్థానిక సర్పంచ్ కంకిపాటి వీరేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందించే వరి మరియు పచ్చి రొట్ట విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ ద్వారా అందిస్తున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే వాతావరణానికి అనుకూలంగా సకాలంలో విత్తనాలను చల్లుకుని సస్యరక్షణ చర్యలు చేపడుతూ వ్యవసాయంలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అసిస్టెంట్ పాంగి కోటేశ్వరరావు, ఇతర సచివాలయం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

## వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ



**గాజువాక: పెన్ పవర్ ,మే 24** జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు చేతులు మీదుగా అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసి స్వామి వారి దీక్ష చేసినవారికి స్వామివారి విదర్శనం ఉంటుందని అన్నారు. మే 27 తేది మంగళవారం అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామికి మహాభిషేకం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు మణికుమార్ ఆచార్యులు పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెంటకోట రాజు, ఎ. హనుమంతరావు,కోటి రాంబాబు, జిజేందర్ కుమారి,పి.జయరాజు,కోవిరి సత్య రావు జానకి, శరగడం సావిత్రమ్మ, శ్రీలక్ష్మి, హిమజ, రూపవతి, కుమారి, మంత్రి అనిత, చిట్టమ్మ, మంత్రి చాముండేశ్వరి, చిన్నమ్మలు, రాము, నాగమణి, మంగమ్మ, లక్ష్మి అరుణ పద్మ గవరలక్ష్మి భవాని, సావిత్రమ్మ, తిత్తి రామ్మూర్తి, కోటి, సంతోష్, సత్యవతి, లక్ష్మమ్మ మరియు ఆలయ సేవకులు ఆలయ పోషకులు భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో సత్తా చాటిన కుడో క్రీడాకారులు



**గాజువాక: పెన్ పవర్,మే24** మహారాష్ట్ర పూణే హవేలీ లో జరిగిన మాడవ జాతీయ స్థాయి కుడో మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ లో ఆంధ్ర క్రీడాకారులు సత్తా చాటారు.ఏపీ నుంచి వెళ్లిన 21 మందిలో 11 మంది మెడల్స్ సాధించగా అందులో 9 మంది విశాఖకు చెందిన వారు కావడం విశేషం.కాగా క్రీడలో సత్తా చాటిన వారికి గాజువాకలో కుడో అసోసియేషన్ అధ్యక్షుడు కరణంరెడ్డి నరసింగరావు చేతుల మీదుగా మెడల్స్ అందజేసి వారిని సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే క్రీడలపై మక్కువ చూపుతూ జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించడం అభినందనీయం అన్నారు.వీరంతా వచ్చే అక్టోబర్ నెలలో సూరత్ లో జరగనున్న అంతర్జాతీయ కుడో ఛాంపియన్ షిప్ కు ఎంపికయ్యారని తెలిపారు.విశాఖ నగరం అంతర్జాతీయ క్రీడలకు వేదిక కానుందని చెప్పారు.కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆలూరి శశిధర్,సెక్రటరీ బి.రవిబాబు,కోశాధికారి ఎ.అనూరాధ,సెలక్షన్ కమిటీ ఇంచార్జ్ పి.రమణ ,ఎక్స్ ఆర్మీ కోచ్ లు యశ్వంత్,రామకోటి తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు టి.షన్ముఖ్,ఎస్.తేజ,కె.సిరి షణ్ముఖ,కె.లాస్య రామ,కేడీ తేజ్ లు గోల్డ్ మెడల్స్ సాధించగా ఆర్.దుర్గా ప్రశాంత్,కె.శ్రీకృష్ణ,పి.సాయి హనీష్,ఎస్.రోహిణి,ఎం. పూర్వజాశ్రీ బ్రాంజ్ మెడల్స్,ఆర్ఎస్డి హర్షవర్ధన్ సిల్వర్ మెడల్ సాధించాడు.కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సన్ రే, ప్లే స్కూల్ ఘనంగా ప్రారంభించిన బోండా



**గాజువాక :పెన్ పవర్,మే24:**వడ్లపూడిలో నెలకొల్పిన నజరేన్ ప్లే స్కూల్ ఘనంగా ప్రారంభమైంది. 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. విశాఖ రామ్ నగర్ లో విజయవంతంగా కొనసాగుతున్న నజరేన్ ప్లే స్కూల్ డే కేర్ అండ్ కోచింగ్ సెంటర్ నూతన బ్రాంచ్ ను వడ్లపూడి గాంధీ సెంటర్ వద్ద ఏర్పాటు చేశారు.నజరేన్ అకాడమీ డైరెక్టర్ పి.ఇమ్మానుయేలు,ప్రిన్సిపాల్ ప్రతిమ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు అతిథులు క్లాస్ రూమ్ లు,ప్లే రూములను లాంఛనంగా ప్రారంభించారు.ఈ ప్రాంతంలో మరో ప్లే స్కూల్ ప్రారంభించడం ఆనందంగా ఉందని కార్పొరేటర్ బొండా జగన్ అన్నారు. అందరికీ అందుబాటులో మంచి విద్యను అందించాలని ఆకాక్షించారు.నర్సరీ, ఎల్. కె.జి., యు.కె.జి., ఫస్ట్ స్టాండర్డ్,డే కేర్ తో చిన్నారులకు విలువలతో కూడిన విద్యను అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. నజరేన్ ప్లే స్కూల్ అత్యాధునిక వసతులు,ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్నారులకు అత్యున్నత ప్రమాణాలతో విద్య బుద్ధులు నేర్పిస్తామని,ఈ అవకాశాన్ని ఈ ప్రాంత వాసులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాస్టర్లు రెవరెండ్ దొరై రాజు,సాల్మన్ రాజు, ఏపీ టూరిజం కార్యదర్శి పవన్ కార్తీక్,క్రైస్తవ నాయకులు పి.సి.హెచ్.అప్పారావు,స్థానిక టీడీపీ నాయకులు విజయరామ రాజు,రాజన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అండ గా ఉంటా...అధైర్య పడవద్దు..

● బాధిత కుటుంబ సభ్యుల కు పరామర్శ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి...



**కురుపాం/గుమ్మ లక్ష్మీపురం, పెన్ పవర్, మే -24.**అండ గా ఉంటా అధైర్య పడవద్దని మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి బాధిత కుటుంబాలకు బరోసా ను ఇచ్చారు కురుపాం నియోజక వర్గం లో గుమ్మలక్ష్మీ పురం మండలంలోని జర్న పంచాయతీ చిన వంకదార, రాయగడ జమ్ము గ్రామాల్లో ఈ మధ్య కాలంలో మరణించిన, కుటుంబాలను శనివారం పరామర్శించి దైర్యం చెప్పారు. అలాగే అయా బాధిత కుటుంబాలకు అన్ని విధాలా ఆదుకుంటామన్నారు.ఈ పరామర్శ లో మండల కన్వీనర్,మండల నాయకులు, సర్పంచ్ లు ఎంపీటీసీ లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెందుర్తి పోలీసుల మానవతా చర్య..

● ఆశ్రయం లేని వృద్ధుడు కు ఓల్డ్ ఏజ్ హెూమ్‌లో ఆశ్రయం



**పెందుర్తి పెన్ పవర్, మే 24:**కోటపాడు మండలం, కురువాడ గ్రామానికి చెందిన పేరూరు వరహాలు (వయసు 40) అనారోగ్యంతో బాధపడుతూ, సరైన సంరక్షణ లేక బస్టాండ్ ప్రాంతంలో దిక్కులేని స్థితిలో నివసిస్తున్నాడన్న సమాచారం పెందుర్తి పోలీసులకు అందింది.

సమాచారం అందుకున్న పెందుర్తి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ వెంటనే స్పందించి, మానవతా దృష్టితో వరహాలను పరామర్శించి, అతనికి తగిన సహాయం అందించేందుకు చొరవ చూపారు. వారి మార్గదర్శకత్వంలో వరహాలను విశాఖపట్నంలోని పెందుర్తి లోయలా ఓల్డ్ ఏజ్ హెూమ్‌లో చేర్పించి, అవసరమైన ఆరోగ్య సంరక్షణ, భద్రత కల్పించే ఏర్పాట్లు చేశారు.

ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ – "సమాజంలోని నిరాశ్రయులకు చేయూత ఇవ్వడం మన బాధ్యత మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరిలో ఉండవలసిన మానవతా భావం," అని తెలిపారు.

పెందుర్తి లోయలా ఓల్డ్ ఏజ్ హెూమ్ ఇన్‌చార్జ్ ప్రకాష్ మాట్లాడుతూ – "పెందుర్తి పోలీసుల సహకారంతో మేము ఎల్లప్పుడూ అశ్రయార్థులకు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నాము," అని తెలిపారు.

పెందుర్తి పోలీసుల ఈ మానవతా సేవకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# యూపీఎస్సీ ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్





## ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచన

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మే 24:**నగరంలోని వివిధ యూపీఎస్సీ ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ శనివారం మధ్యాహ్నం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఏవీఎన్ కాలేజ్, ప్రభుత్వ మహిళా కళాశాల సహా మరికొన్ని కేంద్రాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లను సమీక్షించారు. కేంద్రాలలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని, అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో శుభ్రత, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించిన కలెక్టర్, పరీక్షకు వచ్చే అభ్యర్థులకు పూర్తి సదుపాయాలు కల్పించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు కూడా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.
ఈ సందర్భంగా ఏవీఎన్ కళాశాలలో ఇన్విజిలేటర్ల శిక్షణ కొనసాగుతుండగా కలెక్టర్ అక్కడికి చేరుకుని శిక్షణా విధానాన్ని పరిశీలించారు. ఇన్విజిలేటర్లకు పరీక్షా విధానం, విధులు, అభ్యర్థుల పట్ల వహించాల్సిన ప్రవర్తన మొదలైన అంశాలపై సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ నియంత్రణతో పాటు అత్యవసర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కేంద్రాల వద్ద అభ్యర్థులకు పూర్తి సమాచారం అందేలా ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి లోపం జరగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ స్పష్టం చేశారు.

# జీవీఎంసీ పబ్లిక్ హెల్త్ వర్కర్స్‌కి సబ్బులు, కొబ్బరినూనెల పంపిణీ

- డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం







**గాజువాక , పెన్ పవర్ మే 24:**గాజువాక నియోజకవర్గం 64వ వార్డులో జీవీఎంసీ పబ్లిక్ హెల్త్ వర్కర్స్‌కు సబ్బులు మరియు కొబ్బరి నూనెలను పంపిణీ చేస్తూ ప్రత్యేక కార్యక్రమం శనివారం జరిగింది. డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని సిబ్బందికి సబ్బులు, కొబ్బరినూనెలను అందజేశారు.
ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి మాట్లాడుతూ, వార్డులో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తక్షణమే తీసుకురావాలని, సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటానని సిబ్బందికి భరోసా ఇచ్చారు. పబ్లిక్ హెల్త్ వర్కర్స్ కష్టాలను తెలుసుకొని వారితో స్నేహపూర్వకంగా ముచ్చటిస్తూ వారి సమస్యలు, అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు.
కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ జీవీఎంసీ సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది, 64వ వార్డు ఇన్‌చార్జ్ చోడిపిల్లి ముసలయ్య, అవతారం, అమ్మోరు, కోదండరాం, నెల్లి అప్పలరాజు, వార్డు గ్రామ పెద్దలు, జనసైనికులు, కూటమి సభ్యులు పాల్గొన్నారు.

# ఈవో చేతుల మీదగా దేవస్థానం ఉద్యోగులకు పదోన్నతలు కల్పిస్తూ ఉత్తర్వులు





**సింహాచలం, పెన్ పవర్, మే 24 :** శ్రీ వరహా లక్ష్మి నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం దేవస్థానం ఉద్యోగులకు ఈవో ఎన్ సుజాత చేతుల మీదుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు అందజేశారు. శ్రీ స్వామివారి దేవస్థానంలో జూనియర్ సహాయకులగా పనిచేయుచున్న కోరాడ శ్రీనివాస్ సాయి, టి రేవతిదేవి లకు సీనియర్ సహాయకులగాను, రికార్డ్ అసిస్టెంట్లుగా పనిచేయుచున్న, ఎన్.బాల భాస్కర సాయి, ఎస్.ప్రశాంత్ లకు జూనియర్ సహాయకులగాను శుక్రవారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్ సుజాత చేతుల మీదుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వాహణాధికారి రమణమూర్తి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డివిఎస్ రామరాజు పర్యవేక్షణ అధికారి, జి వి ఎస్ కె ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందండి







- జిల్లా ఆయుష్ అధికారి లావణ్య

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ అనకాపల్లి, మే 24:**యోగంతో ప్రతీ ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని జిల్లా ఆయుష్ శాఖాధికారి డాక్టర్ కె.లావణ్య పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని "యోగాంధ్ర - 2025" కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం స్థానిక రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో 25 మంది యోగా గురువుల ద్వారా వందమంది మాస్టర్ ట్రైనీలకు యోగా ప్రోటోకాల్ శిక్షణ కార్యక్రమం చేపట్టారు.
ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ, జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముందు మే 21 నుండి జూన్ 21 వరకు నెల రోజుల పాటు జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో వివిధ యోగా కార్యక్రమాలు నిర్వహించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. యోగా మన ప్రాచీన సంస్కృతిలో భాగమని, ఇది మానసిక ఒత్తిడిని తగ్గించి ప్రశాంతతను ఇస్తుందని చెప్పారు.
ప్రతీ ఒక్కరు రోజువారీ బిజీ షెడ్యూల్‌లో తమ ఆరోగ్యంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని, చిన్న వయసులోనే మధుమేహం, దృష్టిలోపం వంటి సమస్యలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యోగా చేయడం ద్వారా రోజంతా ఉత్సాహంగా ఉండేలా అవుతుందని, అలసట ఉండదని, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని సూచించారు.
ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖాధికారి కె.మనోరామ, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కె.వి.జ్యోతి, ఆయుష్ విభాగం వైద్యాధికారులు, యోగా ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ సాఫ్ట్వేర్ అభివృద్ధి వలన ఎన్నికల





ప్రక్రియ సులభతరం దిశగా సాఫ్ట్వేర్ అభివృద్ధి

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం ,మే 24 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగబోయే ఎన్నికల ప్రక్రియను సులభతరం చేసేందుకు గాను ఎన్నిక ల నియమ నిబంధనలను ప్రకారం సాఫ్ట్వేర్ ను అభివృద్ధిచేసే దిశగా ప్రణాళికలు చేపడుతు న్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ పేర్కొన్నారు. శనివారం ఆమె జీవీఎంసీ అధికారులతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాల యంలో గల సమావేశ మందిరంలో సమావేశా న్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందు గా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో జరు గబోయే ఎన్నికలలో , ఓటర్ల నమోదు, ఓటర్ల లిస్ట్ తయా రీ, సంబంధిత పోలింగ్ స్టేషన్లు, పోటీ చేయు అభ్యర్థుల వివరాలు,నామినేషన్ల జాబితా, ఎన్నికలకు సంబంధించిన తదితర ప్రక్రియ లను సులభతరం చేసేందుకు గాను ఆన్లైన్ సాఫ్ట్వేర్ అభివృద్ధి చేయడం జరుగుచున్నదని, అందుకు సంబంధించిన వివరాలతో కూడిన సాఫ్ట్వేర్ అప్లికేషను ను వివరించి వాటిపై మరిన్ని అవగాహనపరమైన సలహాలను, సూచనలను తీసుకునేందుకు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, పంచాయతీల ఎన్నికల నిర్వహణ నుండి తీసుకునేందుకు గాను ఈ సమావేశం ముందుగా జీవీఎంసీ లో ఏర్పాటు చేయడమైనదని అన్నారు. అందుకు సంబం ధించిన సాఫ్ట్వేర్ ఆన్లైన్ అప్లికేషన్ లో ఎన్ని కలు నిర్వహించు ఎలక్షన్ కమిషనర్, సిడిఎంఏ, కమిషనర్లు,అధికారులు , సిబ్బంది , ఓటర్ పోర్టల్ , పోటీచేయు అభ్యర్థుల పోర్టల్, యొక్క లాగిన్ , వినియోగించు ప్రక్రియ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరంగా తెలియజేశారు. ఈ సాఫ్ట్వేర్ నందు 1200 మం దికి ఒక పోలింగ్ స్టేషన్ తయారీ , వివరాలు, రూట్ మ్యాప్ కేటాయింపు, ఓటర్ లిస్ట్ తయా రీ, ఓటరు , పోటీచేయు అభ్యర్థులు స్వయంగా తన పేరును తెలుసు కోవచ్చని, ఓటర్ డోర్ నెంబర్ సవరణ, ఓటర్ వేకెన్సీ, చనిపోయి న,డిస్ క్వాలిఫై వివరాలు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలు , పోలింగ్ స్టేషన్ల వివరాలు, పోటీ చేయు అభ్యర్థులు పేర్లు, రిజర్వేషన్లు, ఎన్నికల గుర్తులు కేటాయింపు తదితర ఎన్నికలకు సంబంధించిన నిర్వహణ వివరాలు చాలా సులభతరం చేసేందుకు గానూ ,ఈ సాఫ్ట్వేర్ అభివృద్ధి వలన ఎన్నికల నిర్వహించు అధికా రులకు, సిబ్బందికి ఎన్నికల ప్రక్రియకు సంబం ధించి సమయం వృధా కాకుండా అన్ని వివరాల ను వెంటనే సులభంగా లభించే విధంగా ఈ వెబ్సైటు సాఫ్ట్వేర్ అభివృద్ధి చేయడం జరుచు న్నదన్నారు. ఇందుకు సంబంధించి సలహాలను, సూచనలను అధికారులను అడిగి తెలుసుకు ని , సాఫ్ట్వేర్ అభివృద్ధి జరిగి ప్రవేశపెట్టిన తర్వాత ఎన్నికల నిర్వహణను సంబంధిత కార్పొరేషన్లు,మున్సిపాలిటీలు, పంచాయతీలు సులభంగా జరుపుకోవచ్చునని ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలియజేశారు.
అనంతరం సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ కు సంబంధిం చిన అప్లికేషన్ పూర్తి వివరాలను స్టేట్ ఎలక్షన్ కమిషన్ సెక్షన్ ఆఫీసర్ కే.ఎన్. కుమార్ పిపిటి ద్వారా అధికారులకు వివరించారు.
ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిష నర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్. వర్మ, అంద రు జోనల్ కమిషనర్లు, డిసిఆర్ ఎస్.శ్రీనివాస్, పర్యవేక్షక ఇంజనీర్ కృష్ణారావు, సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి, డిసిపి రామ్మోహన్రావు, అందరు ఏసీపీలు , తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లల ఫీజుకు వాసుపల్లి రూ.10,000సాయం


- మీడియాకిచ్చిన హామీలు అమలు చేయాలి
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్,మే 24. :**మైనార్టీ వర్గానికి చెందిన ప్రజా ఫోకస్ రిపోర్టర్ భాష కుమార్తె కళాశాల ఫీజు నిమిత్తం రూ.500 0లు, మరొక ప్రముఖ జర్నలిస్టుకి రూ.5000లు మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వ యకర్త వాసుపల్లి గణేష్ కుమార్ సహాయం అందజేశారు. ఆశీలమెట్ట దక్షణ వైసిపి పార్టీ కార్యాలయంలో సొంత నిధులతో రూ.10,0 00ల మొత్తాన్ని ఆర్థిక సాయం చేశారు. జర్నలి స్టుల కోసం వాసుపల్లి గణేష్ కుమార్ అంది స్తున్న సహాయ సహకారాలు పట్ల ప్రశంసలు అందుకుంటున్నారులి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వేత్తగా పిల్లల ఉన్నత చదువులు అభ్యసించాలని వారి విద్య కోసం తోచిన ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. సమాజ శ్రేయస్సు కోరుతూ నిరంతరం పని ఒత్తిడిలో ఉండే జర్నలిస్టులకు చాలీచాలని జీతాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వారికి కనీసం అక్రిడేషన్ లాంటి గుర్తింపు కార్డులు కూడా ఇవ్వలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. పాత్రికేయులకు ఆర్థికంగా బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎన్నికల ముందు జర్నలిస్టులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని వాసుపల్లి కోరారు. లేని పక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జర్నలిస్టులను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని వాసుపల్లి తెలిపారు. కార్యక్రమంలో 30వ వార్డ్ అధ్యక్షుడు దశమంతల మాణిక్యా లరావు, సౌత్ బూత్ కమిటీ 39 వ వార్డు అధ్యక్షులు ముజుబ్ ఖాన్, చింతకాయల వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్టిటి ఎక్స్‌ప్రెస్‌లో బాంబు ఉందన్న బెదిరింపు కాల్

- విశాఖ రైల్వే స్టేషన్‌లో ముమ్మరంగా తనిఖీలు, చివరకు "బాంబు లేనట్లు నిర్ధారించిన అధికారులు



**క్రైమ్ బ్యూరో పెన్ పవర్ విశాఖపట్నం మే 24:**ముంబై నుంచి విశాఖపట్నం వచ్చిన ఎల్టిటి ఎక్స్‌ప్రెస్ (ఎల్‌టిటి–విశాఖ ఎక్స్‌ప్రెస్) లో బాంబు పెట్టామని గుర్తు తెలియని వ్యక్తి చేసిన ఫోన్ కాల్ తో ఒక్కసారిగా రైల్వే అధికారులు, పోలీసులు సహా ప్రయాణికుల్లో తీవ్ర ఆందోళన చోటుచేసుకుంది. శనివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో విశాఖ రైల్వే స్టేషన్‌కు రైలు చేరుకున్న వెంటనే బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, జీఆర్‌పీ, టాస్క్ ఫోర్స్, లా అండ్ ఆర్డర్ పోలీసులు సమయానుకూలంగా స్పందించి రైలులో డాగ్ స్క్వాడ్ తో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.
ప్రత్యేకంగా ఎస్ 2 బోగీలో అనుమానాస్పద బ్యాగ్ కన పడడంతో బాంబ్ స్క్వాడ్ అధికారులు అప్రమత్తమయ్యారు. పాసింజర్లను ఆ ప్రాంతం నుంచి దూరంగా పంపి ఆ బ్యాగ్‌ను సురక్షితంగా పరిశీలించారు. అయితే, ఆ బ్యాగ్‌ను విప్పి చూడగా, అందులో బట్టలు, సబ్బులు, ఆధార్ కార్డు మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. ఆ ఆధార్ కార్డు ఆధారంగా ఆ బ్యాగ్ యూపీకి చెందిన శ్రీరామ్ తివారీ అనే ప్రయాణికుడిది అనే విషయం బయటపడింది.
ఇక అసలు బాంబు లేనట్టు స్పష్టత రావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. బాంబు బెదిరింపు కాల్ కారణంగా ప్రయాణికులు, అధికారులు కొంతమంది భయాందోళనకు లోనైనప్పటికీ, చివరకు అది పుకారుగా మారడం సంతోషాన్ని కలిగించింది.
సమయానుకూలంగా తనిఖీలు చేపట్టిన బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, జీఆర్‌పీ, టాస్క్ ఫోర్స్, లా అండ్ ఆర్డర్ పోలీసులపై ప్రయాణికులు ప్రశంసలు కురిపించారు. ఒకవేళ అప్రమత్తత లేకపోతే ఏమవుతుందో అని ఆలోచిస్తే భయమేస్తోందని వారు అభిప్రాయపడ్డారు.
సమగ్ర తనిఖీల అనంతరం అధికారులు బాంబు లేదని స్పష్టత ఇవ్వడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.
అయితే, ఈ బాంబు బెదిరింపు కాల్ వెనుక ఎవరు ఉన్నారు, ఎందుకు ఇలాంటి పనులు చేశారు అనే విషయంపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం.

# గుత్తేదారుడు నిర్లక్ష్యంతో ఆగిపోయిన రహదారి

- పెద్దగడ్డ నుండి కొండవంచుల రహదారి.
- స్పందించని అధికార యంత్రాంగం.



**చింతపల్లి పెన్ పవర్ మే 24:-** చింతపల్లిమండలంలోని పెద్దగడ్డ నుండి కొండవంచుల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణం మధ్యలోనే ఆగిపోయింది. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి సుమారు 7 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి ప్రారంభం పలికినప్పటికీ, కాంట్రాక్టర్ కేవలం కొంత వరకు మాత్రమే పనులు కొనసాగించి నిర్మాణాన్ని నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఎర్రబొమ్మల పంచాయతీ పరిధిలోని గ్రామ ప్రజలు అత్యవసర సమయంలో చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేందుకు, నిత్యవసర సరుకుల కోసం చింతపల్లి, నర్సీపట్నం వంటి పట్టణాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో ఈ రహదారి పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉండటంతో, పరిస్థితి మరింతదుర్భరంగామారనుంది.ప్రజలుస్థానికఅధికారులకు,ప్రజాప్రతినిధులకు పలు మార్లు వినతులు చేసినా ఇప్పటికీ స్పందన లేకపోవడం ప్రజల్లో ఆగ్రహానికి దారి తీస్తోంది. ఈ రహదారి లేకపోవడం వల్ల వైద్యసేవలు, విద్య, రవాణా వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇది మా గ్రామాల జీవనాడి. ఇప్పటికైనా అధికార యంత్రాంగం చర్యలు తీసుకొని రహదారి నిర్మాణాన్ని పూర్తిచేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ ఖజానా నుంచి ఖర్చయిన నిధులు వృథా కాకుండా చూడాలని, రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# పెట్రోల్ బంక్ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**ఏఐటీయూసీ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అమర్**



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 24:** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని జిసిసి మరియు ఐటిడిఏ పెట్రోల్ బంకుల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు కార్మిక చట్టాల అమలుకు నోచుకోకుండా తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని,వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అమర్ డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ ని కలిసి పెట్రోల్ బంక్ ఎంప్లాయిస్ యూనియన్ తరపున వినతిపత్రం అందజేశారు. ఉద్యోగుల సమస్యలను వివరించిన యూనియన్ ప్రతినిధులకు అధికారులు సానుకూలంగా స్పందిస్తూ పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడిన వర్కింగ్ ప్రెసిడెంట్ అమర్ మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా జిసిసి బంకుల్లో సి.ఎస్.ఏ (%జూూూ%)లుగా పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం అమలుకావడం లేదని, ఉద్యోగ గుర్తింపు కార్డులు ఇప్పటివరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వారికి నెలకు నాలుగు సెలవులు, పి.ఎఫ్ ఖాతాలు, సెలవు దినాలు వంటి హక్కులు అందకుండా ఉంటున్నాయని విమర్శించారు.

జిసిసి బంకుల్లో తర్డ్ పార్టీగా పనిచేస్తున్న "శ్రీ మోదమాంబ మ్యాన్ పవర్ ఎజెన్సీ" కార్మికుల హక్కులను ఖండించి, పి.ఎఫ్ సౌకర్యాలు కూడా ఇవ్వకుండా అన్యాయం చేస్తోందని, దీనికి జిసిసి అధికారులు మౌనంగా మద్దతు ఇస్తున్నారని అన్నారు. ఐటిడిఏ బంకుల్లో ఉద్యోగులు రోజు 12 గంటలపాటు శ్రమించడం తీవ్రంగా ఖండించారు.సమావేశంలో యూనియన్ నేతలు శివశంకర్, సోమేశ్, కోడా మోహన్, మత్స్యరాజు, గంగులు, నైకంబాబు తదితరులు పాల్గొన్నారు.

వారు ఉమ్మడి డిమాండ్లు గా %-% ఉద్యోగులకు పి.ఎఫ్ ఖాతాలు ప్రారంభించి బకాయిలు జమ చేయాలని,8 గంటల పనివేళలు అమలుచేయాలని, ఉద్యోగ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని,ప్రతి ఏడాది రెండు జతల యూనిఫాం అందించాలనీ, నెలకు నాలుగు సెలవులు ఇవ్వాలని,మేనేజర్ మరియు సూపర్వైజర్ ల నుండి వస్తున్న వేధింపులకు చెక్ పెట్టాలని, పెట్రోల్ బంకుల్లో సిబ్బంది పెంచి పని ఒత్తిడి తగ్గించాలన్న డిమాండ్లను ప్రతిపాదించారు.

# జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలతో..








**పోలీస్ సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు**

**అనకాపల్లి, పెన్ పవర్, మే 24 :** నలభై ఐదు సంవత్సరాలు దాటిన పోలీస్ సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షలను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలతో నిర్వహించారు. పోలీసు సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, 45 సంవత్సరాల పైబడి ఉన్న సుమారు 750 మంది పోలీసు సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా పోలీసు శాఖ ప్రకటించింది. పని ఒత్తిడితో పాటు శారీరక మానసిక ప్రయాసలకు లోనవుతున్న సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ ఆసుపత్రిలో 13 రకాల పరీక్షలు గుండె, కిడ్నీ, మహిళలకు మామోగ్రఫీ తదితర ఖరీదైన పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నారు. విశాఖపట్నం, వేంకోజిపాలెంలో ఉన్న మెడికవర్ హాస్పిటల్ మరియు అచ్యుతాపురం చెందిన బుషిల్ డెకర్స్ లిమిటెడ్ వారి సహకారంతో ఈ ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలు మే 24, 2025 నుండి ప్రారంభమవుతాయి. ప్రతి రోజు 50 మంది చొప్పున పరీక్షలు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమాన్ని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల శ్రేయస్సు కోసం ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలు అత్యంత అవసరం. అనకాపల్లి ఎస్పీని, బుషిల్ డెకర్ లిమిటెడ్ ప్రతినిధులను, మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానుని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, పోషకాహారం, మితాహారం, వ్యాయామం, మరియు సానుకూల దృక్పథంతో జీవించాలని డీఐజీ గారు సూచించారు. కుటుంబాలకు మీరు ఆశ్రయంగా ఉన్నందున, మీ ఆరోగ్యం మీద మీరు జాగ్రత్త వహించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బుషిల్ డెకర్ లిమిటెడ్ ప్రతినిధి, మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యం, అనకాపల్లి జిల్లా సివిల్ మరియు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రారంభ రోజు 50 మంది సిబ్బందికి విజయవంతంగా పరీక్షలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి, జిల్లా ఎస్పీతో పాటు మెడికవర్ సెంట్రల్ హెడ్ డాక్టర్ సిహెచ్.అరుణ్ కుమార్, బుషిల్ డెకర్ లిమిటెడ్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఏ.కె.రాయ్, అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, డి.టి.సీ డీఎస్పీ బి.మోహనరావు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, బాల సూర్యారావు, అప్పలనాయుడు, నరసింగరావు, రామకృష్ణ, మన్మధరావు, ఎస్సైలు ఆదినారాయణ, విశ్వనాథం మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, మే 24 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# అసరాడా గ్రామంలో నాటు సారా నిర్మూలనకై అవగాహన కార్యక్రమం

**చింతపల్లి ఎక్సైజ్ సీఐ కూర్మనాధరావు**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే 24:**నాటు సారా నిర్మూలనే లక్ష్యంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించింది.అందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడా పంచాయతీ ఆసరాడ గ్రామంలో చింతపల్లి ఎక్సైజ్ సీఐ కూర్మనాధరావు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సారా తయారుచేసిన, అమ్మిన చట్టరీత్యా నేరమని కావున సారాను పూర్తిగా నిర్మూలించాలని తెలిపారు. నాటు సారా ఇతర మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని,అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై రాంబాబు, హెడ్ కానిస్టేబుల్ రమేష్, స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, నాయకులు బొబ్బిలి వెంకట్రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామి వారిని దర్శించుకున్న పదోన్నతలు పొందిన ఐఏఎస్ లు





**సింహాచలం, పెన్ పవర్, మే 24 :** శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలానికి గ్రూప్-వన్ మరియు టు రాష్ట్ర సివిల్ సర్వీసెస్ నుండి ఐఏఎస్ లగా పదోన్నతి పొందిన అధికారుల ఇండక్షన్ శిక్షణ కార్యక్రమం యొక్క అధ్యయన పర్యటనలో భాగంగా శనివారం శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ డిఈఓ రాధ సాదర స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తంభం ఆలింగనము, తదుపరి స్వామి వారి దర్శనము అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనము ఇప్పించి, స్వామివారి శేష వస్త్రములతో సత్కరించి, స్వామివారి పటము, ప్రసాదాలను అందజేశారు.

# బ్యాంక్ ఆఫ్ బరోడా ఏటీఎం ఉన్నా లేనట్టే నా...?






- అనధికార వసూళ్లకు పాల్పడుతున్న థర్డ్ పార్టీ.
- యాప్. నిర్వహితలు.
- సొంత డబ్బుకు వడ్డీ కడుతున్న ఖాతాదారులు.
- గ్రామాల్లో ఉండాల్సిన బీసీలు బ్యాంకు పక్కనే మరో మినీ బ్యాంక్. తెరిచారా..?

**హుకుంపేట పెన్ పవర్ మే 24:** హుకుంపేట మండల కేంద్రంలో ఉన్న బ్యాంకు అఫ్ బరోడా నాలుగో శనివారం కావడంతో. బ్యాంకు కు. సెలవు ఉంటుంది అయితే దానికి అనుకూలంగా 24/7 పనిచేయవలసిన వంటి. ఏటీఎం యంత్రం మాత్రం ఎప్పుడూ మూతపడే ఉంటుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. శనివారం సంత కావడంతో. హుకుంపేట మండల కేంద్రానికి చుట్టుపక్క ప్రాంత ప్రజలు అనేకమంది వస్తుంటారు. చేతి ఖర్చులకు మరియు హాస్పిటల్ ఖర్చులకు తదితర అవసరాల. నిమిత్తం ఏటీఎంలో డబ్బులు తెచ్చుకోవడానికి బ్యాంక్ ఆఫ్ బరోడా ఏటీఎం మూసి ఉండడంతో. పక్కనే ఉన్న బీసీలు వద్ద మరియు థర్డ్ పార్టీ. యూసర్ల వద్ద వేణుముద్ర మరియు. ఆధార్ కార్డు ద్వారా డబ్బులు తీసుకుంటూ ఉంటారు. అయితే కొంతమంది అమాయక ప్రజల దగ్గర వృద్ధుల వద్ద ప్రతి 1000 రూపాయలకు 20 నుంచి 50 రూపాయల వరకు అధిక మరియు అనాధారిక. వసూలుకు పాల్పడుతున్నారని ఖాతాదారులు వాపోయారు. గతంలో కూడా ఇలాంటివి చాలానే జరిగినాయి. అని పలు పత్రికల్లో. కథనాలు వచ్చాయని తెలిసిన విషయమే. అయినా సంబంధిత బ్యాంకు అధికారులు. మరియు గ్రామ. నాయకులు గానీ. అధికారులకు గాని కంటపడకపోవడం హాస్యాస్పదంగా ఉందని ఖాతాదారులు మరియు ప్రజలు. వాపోతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు లేదా కథనాలని నీరు కారిపోతాయా అనే ఆవేదనతో వ్యక్తం చేశారు.

# శర్మిలరెడ్డి.ఉక్కుదీక్ష భగ్నం. అప్రజాస్వామికం.



**గుమ్మలక్ష్మి పురం.మే 24.పెన్ పవర్.**కురుపాం-నియోజకవర్గంకాంగ్రెస్ పార్టి కో-ఆర్డినేటర్ - అడ్డాకుల చిన్నారావు విశాఖ ఉక్కు కర్మాగారంలో తొలగించిన 2 వేల మంది ఒప్పంద కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ ఏపీసిసి అధ్యక్షురాలు వైఎస్. షర్మిలా రెడ్డి చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షను పోలీసులు ఒక్కరోజులోనే భగ్నం చేయడం ' కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నరావు.మండిపడ్డారు.ఈమేరకు మండల కేంద్రంలో శనివారం నాడు విలేకరులతో ఆయన మాట్లాడుతూ. ప్రజాస్వామ్య పంథాలో చేపట్టిన దీక్షను భగ్నం చేసి, షర్మిలారెడ్డిని బలవంతంగా విశాఖ నుంచి హైదరాబాదునకు హుటా హుటిన తరలించడం కూటమి ప్రభుత్వ అధినేత చంద్రబాబు 'నియంత పాలనకు'అద్దం పడుతుందని ఆయన దుయ్యబట్టారు. ప్రధాని మోది అండతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇటువంటి బల ప్రయోగాలకు ఒడిగడుతోందని, విజ్ఞులైన ప్రజలు , అభ్యుదయ వాదులు అంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాసించే చర్యలతో ఎన్నాళ్ళో అధికారాన్ని శాసించలేమనే సత్యాన్ని కూటమి ప్రభుత్వం గ్రహించాలని అడ్డాకుల చిన్నారావు హితవుపలికారు.

# యోగాతో ఆరోగ్యం సాధ్యం..



**కురుపాం , పెన్ పవర్,మే -24:**యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ఎంపీడీఓ జె. ఉమామహేశ్వరి అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఉపాధి హామీ, వెలుగు, సచివాలయ సిబ్బంది తో కలిసి యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మాస్టర్ ట్రైనీతో ప్రతిరోజు యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కావున కార్యాలయల సిబ్బంది ప్రతి ఒక్కరూ పాల్గొని యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కలెక్టర్ దినేష్ కుమార్ కీలక ఆదేశాలు

● పునరావాస పనులు వేగవంతం చేయాలని సూచన

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 24:** జిల్లాలో ప్రభుత్వ భూములపై ఆక్రమణలను స్వాధీనం చేసుకోవడంపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుంచి తాహాశీల్దారులు, ఎంపిడిఓలు, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్లతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. బంజరు భూములు, ప్రభుత్వ భూములు, నీటి పారుదల భూములు, చెరువులపై జరిగిన ఆక్రమణలను ఈ నెల 31వ తేదీ వరకు గుర్తించి, పూర్తి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. ఆక్రమణదారులకు ఫారం-7 నోటీసులు జారీ చేసి, స్పీకింగ్ ఆర్డర్లు సిద్ధం చేయాలన్నారు. స్పీకింగ్ ఆర్డర్ జారీ అయిన అనంతరం ఎన్ని రోజుల్లో ఆక్రమణలను తొలగించగలరో తాహాశీల్దారులను ప్రశ్నించారు. ఎల్టీఆర్ చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మితుల పునరావాస పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశించారు. పోలవరం పునరావాస కార్యక్రమంపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ఈ వారం రోజుల్లో 12 గ్రామాలను పునరావాస కాలనీలకు తరలించాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఎం.బుక్ నమోదు తక్షణం చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్.ఎం.జె.అభిషేక్ గౌడ, పోలవరం ప్రాజెక్టు పరిపాలనాధికారి వి.అభిషేక్, సబ్ కలెక్టర్లు శౌర్యమన్ పటేల్, కల్పశ్రీ, చింతూరు పి ఓ అపూర్వ భరత్, డి ఆర్ ఓ కె. పద్మలతతో పాటు 22 మండలాల తాహాశీల్దారులు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.



## నేత్రపర్వంగా శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి గరుడ సేవ





**సింహాచలం, పెన్ పవర్, మే 24 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి గరుడ సేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## గోసిలు పెట్టుకోని వినూత్న రితిలో అందోళన

- రెండు చేతులెత్తి దండం పెడుతు
- పవన్ కల్యాణ్ బాబు రోడ్డు సౌకర్యం కల్పించు
- పారెస్టు అనుమతులు వెంటనే ఇవ్వాలి
- రోడ్డు పనులు ప్రారంభించాలి



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,అనంతగిరి మే 24 :**అనంతగిరి,గుమ్మపంచాయితీ చివారు కల్యాణి గుమ్మి గ్రామానికి రోడ్డు సౌకర్యం నిమిత్తం పారె స్టు అనుమతులు ఇచ్చి వెంటనే రోడ్డు పనులు ప్రాంబించాలని డిమాండ్ చేస్తు ఆదివాసీ గిరిజనులు శనివారం చిన్న పిల్లలుతో సహ గిరిజనులు గోసిలు పెట్టుకోని వినూత్న రితిలో అందోళన చేస్తు రెండు చేతులెత్తి దండం పెడు తు పవన్ కల్యాణ్ బాబు రోడ్డు సౌకర్యం కల్పించాలని విన్నవించు కున్నారు, గిరిజనులు సమస్యలు ద్రుష్టిలో పెట్టుకోని ప్రభుత్వం నేరెళ్ళ పూడి నుండి కల్యాణి గుమ్మి వరకు బిటి రోడ్డు మంజూరు చేయడం జరిందని తెలిపారు పారెస్టు అదికారులు అనుమతులు ఇవ్వక పోవడంతో రోడ్డు నిర్మాణం పనులు నిలిచి పోయాయని ఆవేదన వ్యక్తంచేశారు రోడ్డు సౌకర్యం లేక పోవడంతో గిరిజనులు పిల్లలు ప్రతి రోజు స్కూల్ కు వెళ్ళాలన్న రేషన్ సరుకులు,తెచ్చుకోవాన్న ముసలి వారు చిన్న పిల్లలు ఎవరికి ఆరోగ్య బాగా లెకపోయిన,డోలి మోతలు తప్పడం లెదన్నారు 108 104 వంటి సౌకర్యాలు అందడం లేదన్నారు అడవులు నాశనం చేసెస్తున్న కోర్పోరెటవ్ సంస్థలకు అడవులు కట్ట బెడుతున్న ప్రభుత్వ గిరిజను లకు మౌలిక సౌకర్యాలు కోరకు రోడ్డు కోసం అనుమతులు ఇవ్వక పోవడం దుర్మార్గమన్నా రు ఇప్పటికే ఈగ్రామంలో అటివి హక్కల చట్టం ప్రకారం హక్కపత్రాలు మంజూరు చేసారని తెలిపారు, తెలిపారు అయినప్పటికీ అనవ సరమైన రాద్దాంతం చేసి మేలుకలు పెట్టి కోర్టు కేసులు ఉన్నాయని కోర్రులు వేసి పారెస్టు డిపార్ట్ మెంట్ అనుమతులు నిలుపుదల చేసారని తెలిపారు,దీని వలన గిరిజనులు నానాఅవస్థ లు పడుతున్నారని తెలిపారు, గిరిజన ప్రాంతం అబివృద్ధి ద్యేయమని అడవి బాట పట్టిన పవన్ కల్యాణ్ కు గిరిజనులు సమస్యలు కనిపించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు, రోడ్డు మంజూరు చేసి పారెస్టు అనుమతి ఇవ్వక పోవడం దుర్మార్గమన్నారు రోడ్డు మంజూరు చేసిన ప్రభుత్వ అనుమతి ఇవ్వాలని తెలియ దా! అనిప్రశ్నంచారు వెంటనే పారెస్టు అదికారు లు పర్మిషన్ మంజూరు చేసి రోడ్డు పనులు ప్రారంభించాలని కోరారు,లివీరికి మద్దతుగా అఖిల భారత వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న మద్దతు పలికారు.

ఈ కార్యక్రమంలో సీదరి కోండబాబు వంతల బో డెన్న సికోడిబోడన్న సోముల అప్పలస్వామి జ న్నిజోగి పోయనాగేశ్వరావు పోయి రామూర్తి వం తలసూరిబాబు సూకూరికోండమ్మతోపాటు అధి కసంఖ్యలో గిరిజనులు మహిళలు పాల్గోన్నారు

## నాటు సారా జాడలు లేని గ్రామంగా ఎగులవాడ ను గుర్తింపు



**కురుపాం, పెన్ పవర్, మే-24,**మండలంలో వేగులవాడ పంచాయతీ రజ్జిలి గ్రామాన్ని సారా రహిత గ్రీన్ విలేజ్ గా ప్రకటించడం జరిగిందని ఎక్సైజ్ సీఐ పి. శ్రీనివాసరావు తెలిపారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం రజ్జిలి గ్రామంలో గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేసి సారా రహిత గ్రీన్ విలేజ్ గా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నెలలుగా జరిపిన దాడుల్లో ఈ గ్రామం లో సారా అమ్మకాలుగాని తయారీ గాని ఎవరిపై ఎటువంటి కేసులు కూడా నమోదు కాలేదని కావున నాటు సారా అమ్మకాలు లేని గ్రామంగా గుర్తించామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి. అలివేలు, దత్తత అధికారి వై .కొండలరావు, వీఆర్వో ఏ.రామారావు, గ్రామస్తులు యువత మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు జరిగాలి..



**కురుపాం, పెన్ పవర్, మే -24:**నిర్ణీత సమయంలో ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు చేపట్టాలని ఎక్సైజ్ సీఐ పి. శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ కమిషనర్ ఆదేశాలు మేరకు శనివారం సాయంత్రం కురుపాం మండల కేంద్రంలో గల వైన్ షాపులను తనిఖీలు నిర్వహించి సిబ్బందికి ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకే షాపులు తెరిచి ఉంచి ఎమ్మార్పీ ధరలకు మాత్రమే మద్యం అమ్మాలని సూచించామని నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## డిఎస్సిపై సీఎం చంద్రబాబు స్పష్టమైన హామీ ప్రకటించాలి



- ఆదివాసీ స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ జి.భాను చందర్ రావు.
- మెగా డిఎస్సి నుండి 5వ షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాలు మినహాయింపు ఇవ్వాలి.
- ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శిలు ఎం.ఎం శ్రీను కొర్ర త్రినాథ్.
- ముంచంగిపుట్టులో స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ ప్రత్యేక సమావేశం.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 24.**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో ఈనెల 31న సీఎం చంద్రబాబు నాయుడు పర్యటనలో ఆదివాసి ప్రత్యేక డిఎస్సిపై స్పష్టమైన హామీ ప్రకటించాలని అల్లూరి జిల్లా ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ కన్వీనర్ జి.భాను చందర్ రావు డిమాండ్ చేశారు. అల్లూరి జిల్లా ప్రత్యేక డిఎస్సి సాధన కమిటీ ఆదేశాల మేరకు డీఎస్సీ అభ్యర్థుల కమిటీ కో-కన్వీనర్స్ వెంగడ జగన్, రెయ్యల నాగభూషణంల ఆధ్వర్యంలో శనివారం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళ్యాణ మండపంలో వివిధ ప్రజాసంఘాల, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, నిరుద్యోగులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ప్రత్యేక డీఎస్సీ సాధనకై తీసుకోవలసిన భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ కన్వీనర్ జి భానుచంధర్ రావు మాట్లాడుతూ మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ ఉద్యోగాలు మినహాయింపు ఇవ్వాలని, ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని పలు దఫాలుగా సాధన కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్లను విన్నవించినప్పటికీ స్పెషల్ డిఎస్సిపై రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి స్పష్టత ఇవ్వకపోవడం ఆదివాసి నిరుద్యోగుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతుందన్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఆరు శాతం అమలైతే కేవలం 980 పోస్టులు మాత్రమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆదివాసిలకు దక్కుతుందని, ఇందులో 5వ షెడ్యూల్డ్ ఏరియాలో ఆదివాసిలకు కేటాయించాల్సిన సుమారు 3వేల ఉపాధ్యాయ పోస్టులు స్థానిక నిరుద్యోగులు, ఉద్యోగాలు కోల్పోతారని దీంతో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా ఈ నెల 31న పాడేరు పర్యటనలో సీఎం చంద్రబాబు స్పెషల్ డిఎస్సి పై స్పష్టమైన హామీ ప్రకటించాలని ఆయన అన్నారు. స్పష్టమైన హామీ రానిపక్షంలో భవిష్యత్తులో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ఎం శ్రీను, కొర్ర త్రినాథ్ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం ఆదివాసిల గుండెకాయ లాంటి జీవో నెం.3 కు బదులుగా ప్రత్యామ్నాయ జీవో తీసుకువచ్చి మెగా డీఎస్సీలో ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయ పోస్టులను మినహాయించి ప్రత్యేక డీఎస్సీ ద్వారా నూరు శాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసిలతోనే భర్తీ చేసేలా సీఎం చంద్రబాబు పర్యటనలో స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఆదివాసిల హక్కులు, చట్టాల పరిరక్షణకై ఆదివాసి యువత,నిరుద్యోగులు ఉద్యమాలలో ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెదబయలు మండల కో-కన్వీనర్స్ ఎన్.దిలీప్ కుమార్, ఎం.చిరంజీవి, ఎంటివి మాతృభాష ఉపాధ్యాయ రాష్ట్ర అధ్యక్షులు గణేశ్వర రావు, జిల్లా అధ్యక్షులు ఏ.కామేశ్వరరావు, సిఐటియు నాయకులు కె.శంకర్రావు, డీఎస్సీ అభ్యర్థుల కమిటీ సభ్యులు కూడ దాసు, సుఖదేవ్, గంగరాజు,జీవన్, సోనాదొర్ లతో పాటు అధిక సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొన్నారు.

## చింతపల్లిప్రథమశ్రేణిజ్యుడీషియల్ కోర్టు సందర్శించిన జిల్లా జడ్జి చిన్న శెట్టి రాజు





స్వాగతం పలికిన చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ జడ్జి ధరణి

**చింతపల్లి పెన్ పవర్ మే 24:-** విశాఖజిల్లాప్రధానన్యాయమూర్తి చిన్న శెట్టిరాజు శుక్రవారం చింతపల్లిప్రథమశ్రేణిజ్యుడీషియల్ కోర్టును సందర్శించారు. ఈ సందర్భంగా కోర్టు మేజిస్ట్రేట్ న్యాయమూర్తి ధరణి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతంపలికారు. చింతపల్లి పోలీసు వారితో గౌరవ వందనం స్వీకరించిన జిల్లా జడ్జి

జిల్లాన్యాయవ్యవస్థలో భాగంగా జరిగిన ఈ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. జడ్జి చిన్న శెట్టిరాజు కోర్టు పనితీరును సమీక్షించి, కేసుల విచారణ ప్రగతిని, న్యాయసేవల లభ్యతను,కోర్టుఎదుర్కొంటున్న సవాళ్లను పరిశీలించారు. కోర్టు సిబ్బందితో పాటు స్థానిక న్యాయవాదులతో కూడా ఆయనప్రత్యక్షంగాసంభాషించారు. న్యాయవ్యవస్థను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగారూపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు స్వీకరించారు. ప్రజలకు న్యాయసేవలు మరింత అందుబాటులోకి రావాలన్నదే ఈ పర్యటన వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ధరణి మాట్లాడుతూ, జిల్లా జడ్జి పర్యటన మా న్యాయస్థానానికి ఎంతో ప్రోత్సాహాన్నిచ్చిందనీ, ప్రజలకు న్యాయసేవలను వేగంగా, సమర్థవంతంగా అందించేందుకు మేము కృషి చేస్తామని ఆమె తెలిపారు. ఈ పర్యటన నేపథ్యంలో చింతపల్లి న్యాయస్థానానికి మరింత ఆధునీకరణ వసతులు, సాంకేతిక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు, ఎస్సై వెంకట్రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు టిడిపి మండల అధ్యక్షురాలిగా సన్యాసమ్మ

- రాష్ట్ర అధినాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు.
- టిడిపి బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తాను.
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపా పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తా......
- తెదేపా నూతన మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ (సంధ్య)





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే24.**అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలిగా కిల్లో సన్యాసమ్మ (సంధ్య) ను టీడిపి అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా సన్యాసమ్మ శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. సాధారణ కార్యకర్తగా ఉన్న తనను అధిష్టానం మండలంలో పార్టీ బలోపేతం కోసం పడిన కష్టాన్ని గుర్తించి గతంలో తెదేపా అరకు పార్లమెంట్ మహిళ ఉపాధ్యక్షురాలుగా, ప్రస్తుతం ముంచంగిపుట్టు మండల టీడిపి అధ్యక్షురాలిగా తనను నీయమించిందన్నారు. దీంతో మరింత తన బాధ్యతను పెంచిందన్నారు. తనకు ఇంతటి అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యా,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికు, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కు, అరకు తెదేపా ఇంచార్జ్ దొన్నుదొరకు, గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కు, ముంచంగిపుట్టు మండల దేశం పార్టీ నాయకులకు, పార్టీ పెద్దలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర అదినాయకత్వం తనపై ఉంచిన గురుతర బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని, వర్గ విభేదాలు లేకుండా పార్టీ కార్యకర్తలు, అందరి సహకారంతో మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తాను శక్తి వంచన లేకుండా పనిచేస్తానన్నారు. మండలంలో ఉన్న దేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు అందరూ సహకరించాలని ఆమె కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముంచంగిపుట్టు మండలంలో అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. తెదేపా పార్టీలో కష్టపడి పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేసే ప్రతి కార్యకర్తను పార్టీ అధిష్టానం గుర్తిస్తుందని అటువంటి వారికి పార్టీలో సముచిత స్థానం ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా నూతన మండల పార్టీ అధ్యక్షురాలుగా నియమింపబడిన సన్యాసమ్మను మంచంగిపుట్టు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గడ్డంగి రామ్మూర్తి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కిల్లో బలరాం, టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వంతల రామస్వామి, మండల పార్టీ ఉపాధ్యక్షులు సమాల బాబూజీరావు, సీనియర్ నాయకులు నాయకం శంకర్రావు, మాజీ వైస్ ఎంపీపీ రెయ్యల కొండలరావు, ఏనుగురాయి మాజీ సర్పంచ్ మజ్జి సీతారాంతో పాటు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యోగ మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ శిక్షణ కార్యక్రమం




- యోగాలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడమే యోగాంధ్ర లక్ష్యం
- చింతపల్లి ఎంపీడీవో శ్రీనివాసరావు

**చింతపల్లి పెన్ పవర్ మే 24:-** జూన్ 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయయోగాదినోత్సవంలోప్రజలభాగస్వామ్యాన్ని పెంచడమేలక్ష్యంగాయోగాంధ్రక్యాంపెయిన్2025కార్యక్రమంను నిర్వహిస్తున్నామని చింతపల్లి ఎంపీడీవో యు వి ఎస్ శ్రీనివాసరావు అన్నారు. యోగా ఆంధ్ర క్యాంపెయిన్ 2025 ఎగ్జిక్యూషన్ దశలో భాగంగా శనివారం చింతపల్లి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ట్రైనర్స్ ఆఫ్ ట్రైనర్స్ (టివోటి) యోగ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఎంపికైన యోగ మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి చింతపల్లి ఎంపీడీవో యు. వి. ఎస్. శ్రీనివాసరావు, జెడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య, డాక్టర్ విజయ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ చింతపల్లి మరియు జీకే వీధి మండలాల నుండి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు లంబసింగి వెల్ఫేర్ అసిస్టెంట్ మోహన్ తర్ఫీదులో యోగా మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ శిక్షణ పొందారని తెలిపారు. అంతేకాక, మే 27 నుండి మే 31వ తేదీ వరకు మండల స్థాయిలో యోగ మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ ఆధ్వర్యంలో ఎంపికైన యోగ ట్రైనర్స్ కు ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహించనున్నామని అన్నారు. తదనంతరం జూన్ 3 నుండి జూన్ 18వ తేదీ వరకు మూడు విడతలుగా గ్రామస్థాయిలో యోగ ట్రైనర్స్ ద్వారా శిక్షణ కార్యక్రమాలు కొనసాగించబడతాయని పేర్కొన్నారు.

ఈ శిక్షణ కార్యక్రమాల అంతిమ లక్ష్యం జూన్ 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజల పెంచడమేనని, గ్రామీణ స్థాయిలో ఆరోగ్య అవగాహన పెంచే లక్ష్యంతో చేపట్టిన యోగాంధ్ర క్యాంపెయిన్ కు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు.

## ప్రజల కోసమే ప్రజా దర్బార్.

ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం. మే 24.పెన్ పవర్.**ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ %డ% కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి శనివారం నాడు ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో ఎమ్మెల్యే కు అందజేశారు. ప్రజల నుండి వచ్చిన వినతి పత్రాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కారమయ్యే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా మ్మెల్యే మాట్లాడుతు నా నియోజకవర్గంలో ఉన్నటివంటి ప్రజలు ఎటువంటి సమస్యలైన్న సరే తన వద్దకు తీసుకోని రావాలని. ఆ సమస్య పరిస్కారం అయే విధంగా నా వంతు కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## సంగెంలో ఘనంగా బొడ్రాయి పండుగ మారెమ్మ బోనాల వేడుకలు.

- ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్.



**పెన్ పవర్, మే 24** యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని సంగెం గ్రామంలో శనివారం బొడ్రాయి(నాభిశిల) మూడో వార్షిక మహోత్సవం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ భక్తులు బొడ్రాయికి భక్తిశ్రద్ధలతో జలాన్ని పోసి ప్రత్యేక అభిషేకాలను, పూజలు చేశారు. అలాగే గ్రామ దేవతలకు యజ్ఞహోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వేద పండితుల వేదమంత్రోశ్చరణలతో బొడ్రాయికి, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని మహిళలు విచ్చేసి బొడ్రాయికి, గ్రామ దేవతలకు జలాలను పోసి ప్రత్యేక అభిషేకాలను, పూజలను చేసిన మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ సకల దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కీసరిరాంరెడ్డి కాసుల కృష్ణ నాయకులు బాతరాజు బాల నరసింహ బద్దం సంజీవరెడ్డి వరికుప్పల మల్లేశం మంద నరసింహ కందుల తానిషా గౌడ్ కీసరి కిరణ్ రెడ్డి కీసరి కొండల్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## విజ్ఞానదాయకంగా చోడవరం చిల్డ్రన్స్ క్లబ్ సమ్మర్ క్యాంప్.



**చోడవరం పెన్ పవర్ మే 24:** పిల్లల్లో శాస్త్రీయ, విజ్ఞానదాయక విషయాల పై మరింత లోతుగా అవగాహన కల్పించేందుకు చిల్డ్రన్స్ క్లబ్ నిర్వహిస్తున్న వేసవి శిబిరాలు ఎంతో దోహదపడతాయని శాస్త్రీయ దృక్పధాన్ని అలవర్చటంతో పాటు నేటి పిల్లలు టీవీ, మొబైల్ లాంటి సాధనాలకు బానిసలు కాకుండా ఉంచేందుకు ఈ శిబిరాలు ఎంతో ఆనందాన్నిస్తున్నాయని అన్నారు. ఆటపాటలతో నిర్వహించిన ఈ శిబిరాలలో పిల్లలు పెద్ద ఎత్తున అందుకే పాల్గొంటున్నారని చిల్డ్రన్స్ క్లబ్ రాష్ట్ర కన్వీనర్ శ్రీమతి కోరట్ల రమాప్రభ అన్నారు. ఈ నెల 19 నుంచి 23 వరకు చోడవరం కో-ఆపరేటివ్ కాలనీలో అనకాపల్లి చిల్డ్రన్స్ క్లబ్ సౌజన్యంతో నిర్వహించిన సమ్మర్ క్యాంపు ముగింపు సభకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐదు రోజులు పాటు పిల్లలను ఎంతో అలరించే విధంగా మంచి కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులను రమాప్రభ అభినందించారు. వివిధ రకాల మైండ్ గేమ్ ల తో పాటు క్రాఫ్ట్, డ్రాయింగ్ ,హ్యాండ్ రైటింగ్, యోగ, సైన్స్ ప్రయోగాలు, కథ చెప్పుదాం, అభ్యుదయ గీతాలు ఆలాపన, మ్యాజిక్ షోలు, ఆటలు పాటలతో ఈ ఐదు రోజులు పిల్లలు పెద్ద సంఖ్యలో ఈ శిబిరంలో పాల్గొన్నారని, ఈ క్యాంపు ఎంతో విజయవంతం అయిందని నిర్వాహకులుగా వ్యవహరించిన కె.గోవింద మాస్టారు తెలియజేశారు. ఈ సమ్మర్ క్యాంప్ లో నిర్వహించిన కార్యకలాపాలను భవిష్యత్తులో కూడా ఒక క్లబ్ రూపంలో వీటిని కొనసాగించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. వెంకటేష్,నాయక్,శ్రీరామ్ శాస్త్రి ల మ్యాజిక్ షో లు పిల్లలను ఎంతో అలరించాయి. ఐదు రోజులపాటు రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించిన క్రాఫ్ట్ టీచర్ జ్యోతిర్మయి, హ్యాండ్ రైటింగ్ నగేష్, మ్యాజిక్ షో మాస్టర్స్ నాయక్, శాస్త్రి, కథ చెబుదాం మాస్టర్ వాసు తదితరు లను కండువాలతో సత్కరించారు. చిరస్రబ్ రాష్ట్ర కన్వీనర్ రమాప్రభను సన్మానం నిర్వహించారు. ఐదు రోజులు పాటు పాల్గొన్న పిల్లలందరికీ బహుమతి ప్రధానం చేశారు. క్లబ్ ఆవిర్భావానికి సూచికంగా రమాప్రభ కేకును కోశారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి చిల్డ్రన్స్ క్లబ్ జిల్లా కన్వీనర్ బి ఉమామహేశ్వరరావు ,మధ్యాహ్న భోజనం కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గూడూరు వరలక్ష్మి సిఐటియు నాయకులు పివి శ్రీనివాసరావు ప్రేమ్ చంద్రశేఖర్ రైతు సంఘం నాయకులు ఎస్ వి నాయుడు తదితరులు పాల్గొన్నారు

## మూడేళ్ళ బాలికపై దారుణ హత్యాచారంపై వైఎస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి రియాక్షన్

వైఎస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మీడియాకు వీడియో రిలీజ్ చేశారు.



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మే 24 :**మూడేళ్ళ ముక్కుపచ్చులారని చిన్నారిపై అత్యా చారం చేసి హత్యచేయడం ఎంత దారుణమైన సంఘటన, హృదయవిదారకం. ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి రోజూ ఇలాంటి వార్తలు వినాల్సిన దుస్థితి మనకు వచ్చింది. ఆ చిన్నారి తల్లి మాకు న్యాయం చేయండని ధర్నా చేస్తుంటే కనీసం మంత్రులు కానీ మహిళా హోంమంత్రి స్పందిం చలేదు. ఆ కుటుంబాన్ని పరామర్శిం చలేదు. మంత్రులంతా కడపలో మహానాడు ఏర్పాట్లపై బిజీగా ఉన్నారు. చిన్నారిపై హత్యాచారం చేసిన కామాంధుడు మద్యం మత్తులో దారుణానికి ఒడిగట్టాడంటే కారణం విచ్చలవిడిగా బెల్టుషాపులు, మద్యం అమ్మకాలు కారణం కాదా. ఏపీలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోవడానికి మద్యం మహమ్మారి కారణం కాదా, రాష్ట్రంలో ప్రతిరోజూ 70-80 కేసులు మహిళలపై నమోదవుతున్నాయంటే గంటకు 3-4 కేసులు నమోదయ్యే పరిస్థితి నెలకొంది. అయినా ఈ కూటమి ప్రభుత్వంలో చలనం లేదు. మహిళల రక్షణ గాలిలో దీపంలా మారింది. హోంమంత్రి అనిత మహిళలు ప్రశాంతంగా నిద్రపోవచ్చున్నారు, అమ్మా హోంమంత్రిగారు ఏపీలో ఏ మహిళ ప్రశాంతంగా నిద్రపోతుంది సమాధానం చెప్పు, ఎక్కడైనా మహిళకు రక్షణ ఉందా, నాడు జగన్ గారు ప్రవేశపెట్టిన దిశ వ్యవస్థను మీరు నిర్వీర్యం చేశారు, అడుగడుగునా మహిళల రక్షణకు జగన్ గారు పెద్దపీట వేస్తే మీ కూటమి ప్రభుత్వంలో కనీస రక్షణ కరువైంది. ఇప్పటికైనా సీఎం, హోంమంత్రి, మంత్రులు వెంటనే స్పందించి ఆ చిన్నారి కుటుంబాన్ని ఆదుకోవాలి, నిందితుడిని కఠినంగా శిక్షించాలి, ఆ తల్లి కోరుకుంటున్నట్లుగా ఆ చిన్నారి కుటుంబానికి తక్షణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

## రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి.

**జోగు అంజన్న**

**పెన్ పవర్, మే 24** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ. నేడు హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్.చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న పిలుపునిచ్చారు. శనివారం ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం 25 వేల పెన్షన్, 1000కోట్లతో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమకారులను గుర్తించేందుకు కమిటీ వేయాలని ఆయన అన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఉద్యమకారులు ఉద్యమ కళాకారుల గొంతుకగా చీమ శ్రీనివాస్ ప్రభుత్వానికి ఎన్నో పర్యాయాలు వినతి పత్రాలు అందజేయడం జరిగిందని నేడు జరిగే కార్యక్రమానికి ఉద్యమకారులు, మేధావులు, కవులు ,కళాకారులు అన్ని పార్టీల రాజకీయ




నాయకులు, పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు కళ్లెం లక్ష్మారెడ్డి, ఉద్యమ కళాకారుల జిల్లా కన్వీనర్ మల్లం వెంకటేశం గౌడ్, ఉద్యమకారుల జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి, ఉద్యమకారుల ఫోరం సీనియర్ నాయకులు కొండూరు శ్రీరాములు, కొండూరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కురుపాం, ఎల్విన్ పేట సర్కిల్ ఆఫీస్ ల ను తనిఖీ చేసిన డిఎస్పి రాంబాబు..





**కురుపాం, పెన్ పవర్, మే-24:**వార్షిక తనిఖీలలో భాగంగా కురుపాం పోలీస్ స్టేషన్ మరియు ఎల్విన్ పేట సర్కిల్ ఆఫీస్ ను పాలకొండ డిఎస్పి రాంబాబు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాంబాబు మాట్లాడుతూ నీలకంఠాపురం, ఎల్విన్ పేట, కురుపాం పోలీస్ స్టేషన్లు ఏజెన్సీ కాబట్టి మావోయిస్ట్ ల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోని వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ చేసి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని పలు సూచనలు చేయడం జరిగింది.

అలాగే సిబ్బంది క్రమ శిక్షణగా ఉండి తమ పని చేయాలన్నారు.

అదేవిధంగా కురుపాం పోలీస్ స్టేషన్ లో, ఎల్విన్ పేట సర్కిల్ ఆఫీస్ లో రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. పెండింగ్ లో ఉన్న కేసులు త్వరగా క్లియర్ చేయాలని సిబ్బంది కి సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ హరి, ఎస్ఐ. నారాయణ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయం పనులకు పచ్చ జెండా

- తొలగిన అడ్డంకులు
- పన్నెండు అంతస్తుల రైల్వే జనరల్ మేనేజర్ భవనం
- గ్రౌండ్ లెవెల్ రెండు అంతస్తులు పది పైఅంతస్తుల నిర్మాణాలకు
- ప్రణాళికలు సిద్ధం







**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం మే 24:**విశాఖలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ పనులు జరుగుతున్నాయి. ముడసర్లోవ రామకృష్ణాపురం సమీపంలో 172 కోట్లతో జనరల్ మేనేజర్ కార్యాలయం 12 అంతస్తులకు గాను గ్రౌండ్ ఫ్లోర్ రెండు అంతస్తులు పై 10 అంతస్తులు నిర్మాణ ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ముందుగా సరిహద్దు రక్షణ గోడ నిర్మాణము,సిబ్బంది తాత్కాలిక గృహాలు, పర్యవేక్షణ అధికారుల కార్యాలయాలు,సామగ్రిని ఉంచేందుకు గోడౌన్లు ఇతర తాత్కాలిక భవనాల నిర్మాణా పనులు చేపట్టారు.

12 అంతస్తుల జనరల్ మేనేజర్ కార్యాలయ భవనానికి సంబంధించి గ్రౌండ్ లెవెల్ పనులు ప్రారంభించారు.

జోన్ పనులు ప్రారంభించిన సమయంలో స్థానిక ప్రజలతో ఉన్న సమస్యలను పరిష్కరించి పూర్తిస్థాయి పనులకు అధికారులుశ్రీకారం చుట్టారు. 28 నెలల సమయంలో పనులు పూర్తి చేసేందుకు చీఫ్ పర్యవేక్షణాధికారి పర్యవేక్షణలో రైల్వే జోన్ పనులు పర్యవేక్షిస్తున్నారని, నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంత పర్యవేక్షణ అధికారులు తెలియజేశారు. త్వరలో రైల్వే జోన్ పనులు జరుగుతున్న ప్రాంతంలో ఆర్పీఎఫ్ సిబ్బంది మరియు సిసి కెమెరాలు పర్యవేక్షణలో రక్షణ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 24:**
తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడేవారి ఆరోగ్యరక్షణ కోసం ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించే ఆర్థిక సాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స తీసుకున్న ఆర్థిక సాయం నిమిత్త సీఎం.ఆర్.ఎఫ్ సాయానికి దరఖాస్తు చేసుకున్న పలువురికి తన క్యాంప్ కార్యాలయంలో ప్రత్తిపాటి సీఎం. ఆర్.ఎఫ్ సహాయనిధి చెక్కులు అందచేశారు. 29 మందికి రూ.17లక్షల71వేల విలువైన చెక్కుల్ని అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, మురకొండ మల్లిబాబు తదితరులున్నారు.



పెన్ పవర్
గుంటూరు | బాపట్ల | పల్నాడు

## ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించి రక్తదానం చేయాలి

### జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు ప్రజలకు పిలుపు...





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, మే, 24:**
శనివారం ఉదయం నగరంలోని పరాసుపేట సువర్ణ కళ్యాణ మండపంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ( ఐ ఆర్ సి ఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని డిఆర్ఓ ప్రారంభించి రక్తదానం చేశారు. అనంతరం డిఆర్ఓ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రక్తదానం చేయడం ఒక సామాజిక బాధ్యత అని ప్రజలందరూ ఆ దిశగా రక్తదానం చేయుటకు ముందుకు రావాలన్నారు. ఐఆర్ సి ఎస్ ఒక గొప్ప స్వచ్ఛంద సంస్థని మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు నెలకొల్పబడిందన్నారు. జిల్లా ఐఆర్సిఎస్ అధ్యక్షులుగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉంటూ రక్త దానాన్ని అన్ని విధాల ప్రోత్సహిస్తున్నారన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐ ఆర్ సి ఎస్ ఆధ్వర్యంలో ప్రతి మండల కేంద్రంలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే మచిలీపట్నంలో మొదటి శిబిరం ఏర్పాటు చేశారన్నారు. రక్తదానం వలన చాలా ప్రయోజనాలు ఉన్నాయని ఇందుకు సంబంధించిన కరపత్రాలను కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ ఒక్క రక్తదాన కార్యక్రమమే కాకుండా మిగిలిన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు కూడా సజావుగా చేయాలన్నారు. మునిసిపల్ కమిషనర్ బాపిరాజు మాట్లాడుతూ రక్తదానం ఒక మహా దానం అని, వాస్తవంగా ప్రకృతిలో తయారు చేయడానికి వీలు లేనిదన్నారు. రక్తం గాని నీరు గాని తయారు చేయలేమని, రక్తం కొరత ఎక్కువగా ఉన్నందున ఐ ఆర్ సి ఎస్ ద్వారా రక్తదాన శిబిరం చేపట్టారన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆ విధంగా చేసిన రోజున వారికి సెలవు కూడా ఉంటుందన్నారు. ఐ ఆర్ సి ఎస్ జిల్లా కార్యదర్శి డాక్టర్ శంకర్నాథ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు అన్ని మండలాల్లోనూ ఐఆర్సిఎస్ ద్వారా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.



మొట్టమొదటిసారిగా మచిలీపట్నం లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరంలో డిఆర్ఓ, మున్సిపల్ కమిషనర్ స్వయంగా పాల్గొని రక్త దానం చేయడం చెప్పుకోదగ్గ విషయం అన్నారు. రక్తదాన శిబిరం ఏర్పాటుకు సహకరించిన డిఆర్ఓ, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవోలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి, ఖాళీగా ప్రముఖులు కుంచె నాని, డాక్టర్లు హనుమంతరావు, శివ ప్రసాద్, ఐ ఆర్ సి ఎస్ సమన్వయకర్త హరికృష్ణ, యాజమాన్య సభ్యులు రామ్ బాలాజీ, రమేష్,మాధవి, కృష్ణ తేజ, డాక్టర్ పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

### అవనిగడ్డ నియోజకవర్గం

## వైసీపీ నేత కడవకొల్లు దారి ఎటో...

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, మే, 24:**
వైసీపీ సీనియర్ నాయకులు దివి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు గత కొంత కాలం నుండి వైసీపీ కార్యక్రమాలలో కనిపించకుండా ఉండడంతో అర్థం కాని పరిస్థితిలో వైసీపీ శ్రేణులు ఉన్నారు. వైసిపి అభివృద్ధికి ఆయన కృషి చేయడంతో పాటు వైసిపి ఆనాటి ఎమ్మెల్యే తో పాటు పార్టీ అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ తన వంతు భరోసా కల్పించి కార్యకర్తల అభిమానాన్ని పొందినారు. ఆనాటి వైసిపి ఎమ్మెల్యే పాల్గొనే ప్రతి కార్యక్రమంలోనూ ఆయన పాల్గొనడం కార్యకర్తలను చిరునవ్వుతో పలకరిస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపేవారు. రెండు సార్లు జరిగిన ఎన్నికలలో వైసిపి అభ్యర్థి గెలుపుకు కడవకొల్లు విశేషంగా కృషి చేశారు. అలాంటి నరసింహారావు గత ఎన్నికల తర్వాత ఎక్కడ కనిపించకపోవడం పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాల లో కూడా కనిపించకపోవడం పలు అనుమానాలకు దారితీస్తున్నాయి.అయినా వైసీపీలో కొనసాగుతున్నారా లేదా అనే సందేహం ప్రతి కార్యకర్త నుండి వ్యక్తం అవుతున్నాయి. పార్టీ కార్యక్రమాలలో ఇతర కార్యక్రమాలలో వైసిపి మాజీ ఎమ్మెల్యే కడవకొల్లు లేకుండా పాల్గొనేవారు కాదు. అలాంటి వ్యక్తి పార్టీ కార్యక్రమాలలోనూ మాజీ ఎమ్మెల్యే పాల్గొనే కార్యక్రమాల్లోనూ కనిపించకపోవడంతో ఆయన వేరే పార్టీ వైపు చూస్తున్నారా? అనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవల కడవకొల్లు టిడిపి వైపు చూస్తున్నారని ఆ దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారని ప్రచారం జోరు అందుతుంది. టిడిపి



అవనిగడ్డ నియోజకవర్గ ఇన్చార్జి స్థానం ఖాళీగా ఉండడంతో ఆస్థానం దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నార నే ప్రచారం లేకపోలేదు. నియోజకవర్గంలో ఇటీవల కడవకొల్లు రాజకీయ ప్రయాణం పై ప్రధాన చర్చ కొనసాగుతుంది. ఆయన రాజకీయ ప్రయాణం ఎటు ఉంటుందో వైసీపీలో కొనసాగుతారా లేక టిడిపిలో చేరే అవకాశం ఉందా అనే చర్చ ప్రధానంగా సాగుతుంది. వైసిపి నియోజకవర్గంలో అభివృద్ధిలో కడవకొల్లు పాత్ర ప్రధానమైనది అలాంటి కడవకొల్లు పార్టీని విడిచి టిడిపిలో చేరే ప్రయత్నం చేస్తారా అనే సందేహాలు కూడా వ్యక్తం అవుతుంది. ఆయన వైసీపీ నేతగా అనేక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు కరోనా సమయములో కూడా గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలలో అవగాహన పెంపొందించే కార్యక్రమాలను నిర్వహించారు. అలాంటి కడవకొల్లు రాజకీయ ప్రయాణం ఎటో ఆయన ఆలోచన ఏమిటో ఆయన నోరు ఇప్పవలసిన అవసరం ఉంది. దీనిపై ఆయన ఎలా స్పందిస్తారో వేచి చూద్దాం..

మరిన్ని వివరాలు " పెన్ పవర్ చంచికలో...

## ఎస్పీ జీ.. మచిలీపట్నం ట్రాఫిక్ పోలీసులను లేపండి...




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 24**
మచిలీపట్నం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కి వెంటనే డిఎస్పీని నియమించి మచిలీపట్నంలో ట్రాఫిక్ ను నియంత్రణ చేయాలని కృష్ణా జిల్లా ఎస్పీని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంశెట్టి బాలాజీ డిమాండ్ చేశారు. శనివారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతిరోజు మచిలీపట్నంలో ముఖ్యంగా కోనేర్ సెంటర్ చుట్టుపక్కల, బెల్లం కోట్ల సందు, జగన్నాథపురం లో లారీలు మినీ వ్యాన్లు ఆటోలు విచ్చలవిడిగా పార్కింగ్ చేయటం వలన నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బాలాజీ పేర్కొన్నారు. ట్రాఫిక్ పోలీసులు బచ్చుపేట ఆంజనేయస్వామి గుడి వద్ద చలానాలు రాసేటువంటి ఉత్సాహం, ట్రాఫిక్ నియంత్రణలో పూర్తిగా కోల్పోయారని బాలాజీ అన్నారు. మచిలీపట్నం పోర్ట్ రోడ్ లో రాధిక థియేటర్ వద్ద కూడా ఆటోలు బళ్ళు విచ్చలవిడిగా పార్కింగ్ చేస్తున్న పోలీసులు నియంత్రణ చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని బాలాజీ అన్నారు. మూడు స్తంభాల సెంటర్ వద్ద ఫ్లైఓవర్ పక్కన ఉన్న సర్వీస్ రోడ్లో లారీలు, టైర్ షాపులు ఆక్రమణ లతో నిండిపోయిందని, కనీసం ట్రాఫిక్ పోలీసులు కన్నెత్తి చూడకపోవడం విచారకరమని బాలాజీ అన్నారు. కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభించకపోవడం ఎంతవరకు సమంజసమని బాలాజీ ప్రశ్నించారు.. తక్షణమే మచిలీపట్నంలో ట్రాఫిక్ నియంత్రణ చేయాలని నగర ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత ట్రాఫిక్ పోలీసులపై ఉందని బాలాజీ అన్నారు. ఉదయం వేళ అస్తవ్యస్తంగా పార్కింగ్లతో వస్తున్న హెవీ లారీలను నియంత్రణ చేయవలసిన బాధ్యత ట్రాఫిక్ పోలీసులపై ఉందని బాలాజీ తెలియజేశారు. బందర్ పోర్ట్ కి వస్తున్న లారీలు పెద్ద పెద్ద బండరాళ్లతో వస్తూ ఏ విధమైన భద్రత లేకుండా ప్రజల ప్రాణాలు ముప్పు కలిగే విధంగా వస్తున్నాయని బాలాజీ తెలియజేశారు. తక్షణమే మచిలీపట్నంలో ఆటోలకు కార్లకు టూవీలర్స్ కు పార్కింగ్ ప్లేస్ లు ఏర్పాటు చేయాలని బాలాజీ కోరారు. ఎంతో విశాలమైన మున్సిపల్ కూరగాయల మార్కెట్ నిరుపయోగంగా ఉందని దానిని పార్కింగ్ కోసం ఉపయోగించాలని బాలాజీ సూచించారు.

## గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి ప్రత్యేక ప్రణాళికలు

**పెన్ పవర్ తెలుగు దినపత్రిక గుంటూరు ఇంచార్జ్..**
గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని, అన్ని ప్రాంతాలలో మౌళిక వసతులు కల్పిస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. శనివారం గుంటూరు 45వ డివిజన్ లో చైతన్యపూరి, గౌతమి నగర్ లో సుమారు 72.20 లక్షల అభివృధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్రలు శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనులలో ప్రధానంగా చైతన్యపురి మెయిన్ రోడ్డులో రూ.50 లక్షలతో 190మీటర్ల సీసీ రోడ్డు మరియు 320మీటర్ల డ్రెయిన్లు (ఇరువైపుల) అదేవిధంగా

**ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ....**
గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 45వ డివిజన్ చైత్యన్యపూరి, గౌతమి నగర్ లో రూ.72.20 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైన్లు మరియు ఆర్ సీసీ కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేయటం జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి చోట రోడ్లు, డ్రైన్లు నిర్మిస్తున్నాం. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గములో మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా సరఫరా చేశాం. అదేవిధంగా నేడు వర్షాకాలన్నీ దృష్టిలో ఉంచుకొని కాలువల్లో పూడికతీత వంటి పనులకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాము. మేయర్, కార్పొరేటర్ల సహకారంతో నియోజవర్గాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు.

**మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ....**



ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి.గత వైసిపి హయాంలో సీసీ డ్రైన్లు కూడా నిర్మించకపోవటం వలన వర్షాకాలంలో వరదలు వచ్చాయి.తూర్పు, పశ్చిమ, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలతో కలసి సమన్వయంతో పనిచేస్తున్నాము. ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో నియోజకవర్గం గ్రీన్ అండ్ క్లీన్ నియోజకవర్గంగా తయారు అవుతుంది.ఈ కార్యక్రమంలో వడ్లమూడి వెంకటేశ్వర రావు, కొమ్మినేని కోటేశ్వరరావు, బెజవాడ కృష్ణా రెడ్డి, కూరుకుల శోభా రాణి, రఫీ, ములక సత్య వాణి,బాజీ, దుడికి సాంబయ్య, నాగుల్ మీరా,రామారావు తదితరులు పాల్గొన్నారు.



**ప్రసన్నాంజనేయ స్వామి సేవలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి**
గుంటూరు పశ్చిమ నియోజకవర్గం విద్యానగర్ 1వ లైన్ నందు ఆలయ నిర్వాహకులు కొల్లి అనిల్, బాలకృష్ణ ల ఆహ్వానం మేరకు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం నందు జరిగిన హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో భాగంగా భక్తులకు భోజనం వడ్డించిన ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి.

## రాష్ట్రంలో 2019 వరకు నీతి నిజాయితీ గల రాజకీయాలు చేశారు



**పెన్ పవర్ గుంటూరు.. మే, 24**
గత ప్రభుత్వాలు ఒక క్రమశిక్షణ క్రమబద్ధమైన రాజకీయాలు 2019 వరకు చేశారు కానీ ఇప్పుడు రాజకీయంగా ఆరోపణలు, సవాళ్లు ప్రతి సవాళ్లు చేసుకోవడం వరకే ఉన్న ప్రత్యర్థి రాజకీయాలు. ఇంకా చెప్పుకోవాలంటే సాంప్రదాయ రాజకీయాలు 2019 వరకూ సాగాయి. 2019 నుంచి మాత్రమే ప్రత్యర్థుల ఆర్థిక మూలాల మీద దెబ్బ కొట్టే రాజకీయాలు.ఇంకా చెప్పుకోవాలంటే వికృత రాజకీయాలు మొదలుపెట్టాడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు,జగన్మోహన్ రెడ్డి తెచ్చిన లిక్కర్ సాండ్ పాలసీలు కూడా. సామాన్య ప్రజల ఆర్థిక వనరుల మీద కోలుకోలేని దెబ్బ కొట్టాయి. పారిశ్రామిక, రియల్ ఎస్టేట్, పర్యాటక, ఆతిధ్య, సేవా రంగాల తిరోగమనం కారణంగా.మార్కెట్ లో మనీ రొటేషన్ మొత్తం ఆగిపోయింది. అది ఎంతగా అంటే. ప్రభుత్వం మారి ఏడాది కావొస్తున్నా కూడా.ఇంకా మార్కెట్ కరెక్షన్ కి నోచుకోలేనంతగా అయిపోయింది పరిస్థితి మీకు అనిపించిందో లేదో కానీ.ప్రస్తుతం ప్రజల్లో ఓ ఆర్ క్యాడర్ లో నెలకొన్న కొంత అసహనానికి ఈ అంశం కూడా కారణం కావొచ్చుని ? కొంతమంది విశ్లేషకులు చెప్పేదేంటంటే. ఈ పరిస్థితులకు కారణం గత 5 ఏళ్లలో వివిధ స్కీముల స్కాముల రూపంలో మళ్లించబడ్డ సుమారు 6 నుంచి 10 లక్షల కోట్ల రూపాయలు. మన రాష్ట్ర ఆర్థికవ్యవస్థ చెలామణి సర్కులేషన్ నుంచి కనుమరుగవ్వడం వల్ల అని దానికి జవాబుగా గత 5 ఏళ్లలో.లిక్కర్, సాండ్, మైన్స్ %ఇ% పన్నులు, చార్జీల పెంపు ద్వారా రాష్ట్ర ఖజానాకు జమ అయిన భారీ ఆదాయం.సంక్షేమ పథకాలు %ఇ% జీతాలు, పింఛన్లకు సరిపోయాయి అనుకుంటే, గత 5 ఏళ్లలో చేసిన సుమారు 10 లక్షల కోట్ల రూపాయల అప్పులు.ఏ ఖజానాకు జమ అయ్యాయని ప్రశ్నించారు ?. గత 5 ఏళ్లలో. ఒక ఇరిగేషన్ ప్రాజెక్టును కట్టింది లేదు పూర్తి చేసింది లేదు కనీసం ఉన్న ప్రాజెక్టుల మెయింటెనెన్స్ కూడా చేసింది లేదు కొత్త రోడ్లు వేసింది లేదు %ఇ% ఉన్న గోతుల రోడ్లు పూడ్చింది లేదు జిల్లాల విభజన చేసిందే కానీ.. జిల్లా కేంద్రాల్లో ఒక్క ప్రభుత్వ భవనాన్నీ కూడా కట్టింది లేదు, ఒక సీపోర్ట్ లేదు, ఎయిర్ పోర్ట్ కూడా లేదు, కేంద్రం ఇచ్చిన నిధులతో మెడికల్ కాలేజీలు నిర్మాణం మొదలుపెట్టారు కానీ రాష్ట్ర నిధులు వెచ్చించలేదు జల్ జీవన్ మంచినీళు ఇచ్చింది లేదు, రైల్వే ప్రాజెక్టులకు మ్యాచింగ్ గ్రాంట్ కూడా ఇవ్వలేదు ఇంకా ఎన్నో కానీ. లిక్కర్ బాండ్లు, భూముల అమ్మకాలు, భవనాల తాకట్లు, కేంద్ర గ్రాంట్లు, ఆర్థికసంఘం నిధులు ద్వారా.ప్రభుత్వ ఖజానాకు వేలకోట్లు జమయ్యాయి. మరి తెచ్చిన అప్పులన్నీ ఏమయ్యాయో జగన్మోహన్ రెడ్డి ని అడుగుదా మంటే .పార్టీని కూడా నడపలేకపోతున్నా అంటూ డబ్బులడుగుతున్నాడు మనల్నే ఈ జగన్మోహన్ రెడ్డి చట్టవిరుద్ధంగా ఆయనొక విజయవంతమైన వ్యాపారవేత్త జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాద మృతులకు నివాళులు అర్పించిన బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 24:**
శుక్రవారం ఉదయం ప్రకాశం జిల్లా కొమరవోలు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో మరణించిన స్టూవర్టుపురం వాసుల భౌతిక కాయలకు బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పూల మాలతో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు.

## మన కోసం మనం ట్రస్ట్ కి టీడీపీ నేత యార్లగడ్డ రూ.20 వేల విరాళం



**చల్లపల్లి, మే, 24,(పెన్ పవర్)**

స్వచ్ఛ సుందర చల్లపల్లి సాధనలో భాగంగా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేస్తున్న మన కోసం మనం ట్రస్ట్ కి టీడీపీ సీనియర్ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు 20 వేల రూపాయలు విరాళం అందచేశారు. మనుమడు (యార్లగడ్డ శ్రీజ..గుత్తికొండ వంశీకృష్ణ దంపతుల కుమారుడు) జయాన్ష్ ఉయ్యాల వేడుక సందర్భంగా విరాళాన్ని స్వచ్ఛ చల్లపల్లి సారథులు డాక్టర్ డీఆర్కే. ప్రసాద్, డాక్టర్ పద్మావతిలకు టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు చేతులమీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై బొబ్బా గోవర్ధన్, ఏఎంసి ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులు త్వరితిగతిన పూర్తి చేయాలి

**అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ**





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 24:**

బాపట్ల మున్సిపల్ హై స్కూల్ లో 1 కోటి 48 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న తరగతి భవనాల పనులను బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు . అధికారులతో కలిసి పరిశీలించారు

ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ 2014 నుండి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మున్సిపల్ హై స్కూల్ కి అదనపు తరగతి గదులు మంజూరు చేయడం జరిగింది అన్నారు పూర్తి చేసే సమయంలో ఎలక్షన్ కోడ్ రావడం వలన పనులు ఆగిపోయాయి అని అన్నారు తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ తరగతి నిర్మాణాలను పూర్తిగా పక్కన పెట్టిందని అన్నారు. 5 సంవత్సరాల కాలంలో కనీసం పట్టించుకోలేదు అని అన్నారు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఈ విషయాన్ని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టిలో కి తీసుకువెళ్లగా గత డిసెంబర్ లో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాపట్ల మున్సిపల్ హై స్కూల్ పర్యటనకి వచ్చి నిధులు మంజురు చేసారు అని అన్నారు రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభానికి పూర్తి చేసి పిల్లలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్ష అభియాన్ డైరెక్టర్ నాగిరెడ్డి మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్...

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, 24**

పెడన పట్టణంలో ఉన్న హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన నూతన కమిటీ బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డువేణుగోపాలరావు సారథ్యంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ని తోటమూల ఎమ్మెల్యే కార్యాలయంలో కలిసి స్మశాన వాటిక అభివృద్ధి కి ఎంపీ వల్లభనేని బాలశౌరి తో కలిసి అభివృద్ధికి సహకరించవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ పెడన హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కి కావలసిన నిధుల కోసం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు,ఎంపీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని త్వరలోనే కొంతమేర నిధులు మంజూరు అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏదేమైనా హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం అందరి ప్రజా ప్రతినిధులు,అధికారులతో సమన్వయం తో పని చేస్తానని అభివృద్ధి కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బొడ్డు దీక్ష నందుడు,ఉపాధ్యక్షులు బళ్ల ప్రసాద్,కార్యదర్శి వాసా సాంబశివరావు,కోశాధికారి వుటుకూరి ప్రకాశరావు కమ్మగంటి వెంకటేశ్వరావు,యక్కల శ్యామలయ్య,పృథ్వీ వినోద్,తమ్మా భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



# పేట తహసీల్దార్ కార్యాలయం నందు రక్తదాన శిబిరం

## ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 24:**

తహసీల్దార్ కార్యాలయం నందు ఉన్న రెడ్ క్రాస్ భవనంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కంజుల జగన్ మోహన్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు , తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్ హాజరైనారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ రక్తదానం చాలా విలువైనదని అన్ని దానాలలో కన్నా రక్తదానం ముఖ్యమైనదని ఒకరు రక్తదానం చేయడం వలన ముగ్గురి జీవితాలను కాపాడవచ్చునని రక్త దానం చేయడం వలన ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి వ్యక్తి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని, అదేవిధంగా పేటలో రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ కు రెడ్ క్రాస్ సంస్థను బలోపేతం చేయడానికి తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేసిన తాసిల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ కి, కమిషనర్ శ్రీహరి బాబు కి ,రక్త



దానం చేసిన వారికి అభినందనలు తెలియజేశారు. అనంతరం తహసీల్దార్ షేక్ మహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ వేసవి కారణంగా జిల్లాలో తక్కువ రక్తం నిల్వలు ఉండటం వలన జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఐఏఎస్ ఆదేశాల మేరకు ఈరోజు చిలకలూరిపేట తహసీల్దార్ కార్యాలయం తరుపున రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని,రక్త దానం ప్రాణదానం రెండు ఒకటేనని, అత్యవసర సమయాల్లో రక్తదానం ప్రాణాలను నిలుపుతుందని ముఖ్యంగా చిలకలూరిపేట జాతీయ రహదారి నిత్యం ఎవరో ఒకరు ప్రమాదాలకు గురవుతుంటారని ప్రమాదాలలో రక్తం అందక ప్రాణాల కోల్పోయే ప్రమాదం ఉన్నందున ఇటువంటి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ఈ శిబిరం నందు 21 మంది రక్తదానం చేశారు రక్తదానం చేసిన వారికి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేత ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ కంజుల జగన్ మోహన్ రెడ్డి , మేనేజింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాస గుప్తా , బత్తుల మురళి , చిలకలూరిపేట సబ్ బ్రాంచ్ సభ్యులు జంపని భాస్కరరావు , విన్సెంట్ పాల్ , రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమీజా , ప్రభుత్వ ఉద్యోగులు, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అవినీతి కుంబకోణంపై సమగ్ర విచారణ నిర్వహించాలి

## ఈ వ్యవహారంలో సూత్రధారులెవరో నిగ్గుతేల్చాలి

## జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 24:**

పేట మున్సిపాలిటీ లో లక్షల కుంబకోణం వెనుక దాగి ఉన్న పెద్ద మనుషుల భాగోతాన్ని బయటకు వెలికి తీయాలని, ఈ అంశంపై సూత్రధారుల పాత్ర పై సమగ్ర విచారణ నిర్వహించాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి కోరారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో ఔట్ సోర్సింగ్ చేసిన అవినీతికి కొంతమంది ఉద్యోగులను బాధ్యులను చేసి సస్పెండ్ చేశారని, ఇదే క్రమంలో ఈ ఉద్యోగి తప్పు చేయటానికి కారకులైన వారు, తప్పును కప్పి పుచ్చి కనీస విచారణ కూడా జరగకుండా సంవత్సరాల తరబడి అడ్డుపడినవారిపై చర్యలు ఏవని ప్రశ్నించారు.

**మున్సిపాలిటీ కుంబకోణంలో సూత్రదారులెవరు...?**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చిలకలూరిపేట నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అవినీతి చోటు చేసుకుందని బాలాజి ఆరోపించారు. మాజీ మంత్రి విడదల రజిని, ఆమె అనుచరులు ప్రతి పనిలోని అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. పేదలకు అందించే జగనన్నకాలనీలలో కూడా అవినీతికి పాల్పడటం వీరి అరాచకానికి పరాకాష్ట అని వెల్లడించారు. ఈ క్రమంలోనే తమ పార్టీకి చెందిన వ్యక్తిని ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా మున్సిపల్ కార్యాలయంలో నియమించి, దుకాణాల అద్దెలు వసూలు చేసే కీలక శాఖ అప్పగించి అవినీతికి ఆజ్యం పోశారని ఆరోపించారు. 2023లో వైసీపీ హయాంలో రూ. 34లక్షల అవినీతి వెలుగు చూస్తే కేవలం కొంతడబ్బును రికవరి చేయించారని, ఇంత మొత్తంలో ప్రజాధనం పక్కదారి పడితే కనీసం పోలీసు కేసు కూడా పెట్టలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఈ ఏడాది జనవరిలో కేసు నమోదు చేశారని గుర్తు చేశారు. అప్పట్లో వెలుగు చూసిన విషయంలో సమగ్ర విచారణ కూడా నిర్వహించకుండా, చర్యలు తీసుకోకుండా ఎందుకు నిలిపివేశారని, ఎందులో ఉన్న అంతర్యమేమిటని ప్రశ్నించారు. మున్సిపాలిటీలో జరిగిన అవినీతి కుంబ కోణంలో సూత్రధారులను బయటకు రప్పించాలని, సమగ్రమైన విచారణ జరిగితేనే ఇది సాధ్యమన్నారు.

# జూన్ 1 నుండి రేషన్ దుకాణాల్లోనే సరుకుల పంపిణీ

## తహశీల్దార్ పీ పార్వతి







**వేటపాలెం ,పెన్ పవర్ , మే 24**

జూన్ 1 నుండి ప్రభుత్వం అందించే నిత్యవసర సరుకులను రేషన్ దుకాణాల నుండే తీసుకోవాలని తహశీల్దార్ పీ పార్వతి తెలిపారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో విలేకరులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎండియు వాహనాలను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసిందని పాత పద్ధతిలోనే రేషన్ షాపులు ఇకపై నిర్వహించబడతాయని తెలిపారు. అయితే 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు 5వ తారీకు లోపు ఇంటి వద్దనే రేషన్ సరుకులను పంపిణీ చేయాలని, పంపిణీలో పారదర్శకత పాటించాలని డీలర్లను ఆదేశించారు. రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమం ప్రతినెల 15వ తారీకు లోపు పూర్తిచేయాలని ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అలాగే సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు ఈ సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని తెలిపారు. మొదటిరోజు ప్రజా ప్రతినిధులు ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని, షామియానా వేసి రేషన్ లబ్ధిదారులకు మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి షాపు వద్ద ధరలకు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలని, కొలతలు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ పౌర సరఫరా దుకాణాలు ఎవరికి కేటాయిస్తే వారి కుటుంబ సభ్యులే నిర్వహించాలని ఇతరులకు అప్పజెప్పరాదని, ఒక వ్యక్తికి ఒకటి కన్నా ఎక్కువ షాపులు ఉండరాదని, అలాంటి షాపులు ఉన్నట్టయితే వారిని తొలగించి వీఆర్వో వీఆర్ఏలకు ఆ బాధ్యతలు అప్పజెప్పాలన్నారు. ఎవరైనా అవకతవగలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ అధికారి గీతారాణి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీకాంత్,రెవిన్యూ అధికారులు, రేషన్ షాప్ డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## భగలాముఖి అమ్మవారిని సందర్శించిన పనబాక లక్ష్మి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే24:**

చందోలు శ్రీభగలాముఖి అమ్మవారి ఆలయాన్ని టీటీడీ బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి శనివారం సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమె, ఆలయ విశేషాలు తెలుసుకున్నారు. ఈ ఆలయం చాలా ప్రసిద్ధిగాంచిందని, మాస్టర్ ప్లాన్ తయారు చేయించుకుని తన దగ్గరకు వస్తే, టీటీడీ పాలకమండలిలో ఈ అంశాన్ని ప్రస్తావిస్తానని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయం తరఫున ఆమెకు వేద ఆశీర్వచనం, పూలహారం, అమ్మవారి జ్ఞాపికతో సత్కరించారు.

## ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన....

**దివ్యాంగురాలికి ట్రైసైకిల్ అందజేత**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 24:**

సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే, ప్రజలకు ముఖ్యంగా మహిళలకు న్యాయ పరిజ్ఞానాన్ని పరిచయం చేస్తున్న ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట సేవలు ప్రశంసనీయమైనవని న్యాయవాదులు మాదాసు భానుప్రసాద్, నన్నెబోయిన శ్రీనివాసరావు చెప్పారు. ఇన్నర్‌వీల్ క్లబ్‌ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని సుగాలికాలనీ అంగన్‌వాడీ కేంద్రం వద్ద మహిళలకు వివిధ అంశాలపై న్యాయవాదులు మాదాసు భానుప్రసాద్, శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రాథమిక న్యాయ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవడం వల్ల సమాజం మెరుగవుతుందని, ప్రజలకు వారి హక్కులు తెలుసుంటే, వారు వారి హక్కులను కాపాడుకోవచ్చుని, సమాజంలో న్యాయం కోసం పోరాడవచ్చుని వెల్లడించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యురాలు ఆలేటి రమాదేవి ,ఆలేటి ప్రసాదరావు దంపతుల అర్థిక సహాయంతో సుగాలీకాలనీకి చెందిన పేద మహిళ. దివ్యాంగురాలైన భీమిబాయి కు క్లబ్ తరుపున ట్రై సైకిల్ ని అందించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని మాట్లాడుతూ ఇన్నర్‌వీల్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గతంలోనూ పలువురు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేశామని గుర్తు చేశారు. మహిళల అభ్యున్నతికి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు, బాలికా విద్య, ఉచిత వైద్య సేవలకు తమ సంస్థ అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు వెల్లడించారు. అనంతరం న్యాయవాదులు మాదాసు భానుప్రసాద్, శ్రీనివాసరావులను క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న మహిళలకు స్వీట్ ప్యాకెట్లు, పిల్లలకు చాక్‌లేట్లు అందించారు. కార్యక్రమంలో ఇన్నెర్ వీల్ క్లబ్ కార్యదర్శి నార్నే జయలక్ష్మి ,దాత ఆలేటి రమాదేవి స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇక సీఎంవో ప్రక్షాళన...

**అమరావతి, మే 24, పెన్ పవర్:** ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై మరికొద్ది రోజుల్లో ఏడాది కావొస్తుంది. ఏడాది పాలనలో ప్రభుత్వ పనితీరుపై భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయి. ఈ క్రమంలో కొందరు ఐఏఎస్ అధికారుల తీరుపై విమర్శలు, ఆరోపణలు కూడా వచ్చాయి.పాలనా వ్యవహారాలకు కేంద్ర స్థానమైన సీఎంఓలో కూడా త్వరలో బదిలీలు జరుగుతాయని జోరుగా ప్రచారం జరుగుతోంది.ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటై జూన్ 4తో ఏడాది పూర్తవుతుంది. ఈ క్రమంలో ఆలిండియా సర్వీస్ అధికారుల పనితీరుపై శాఖల వారీగా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి ఆశించిన స్థాయిలో సీఎంఓలో కొందరు పనితీరు లేదనే వాదనలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో శాఖల వారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలతో పాటు సీఎంఓ ప్రక్షాళన కూడా జరుగుతుందని జోరుగా ప్రచారం జరుగుతోంది .ప్రస్తుతం సీఎంఓలో ఉన్న ఒకరిద్దరు అధికారులకు తప్ప మిగిలిన వారికి స్థాన చలనం తప్పదని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఏపీ సీఎం పేషీలో ఇద్దరు అధికారుల హవా నడుస్తోంది. వారిలో ఒకరు వైసీపీ ప్రభుత్వ హయంలో ఢిల్లీలో పనిచేశారు. మరొకరు వైసీపీ బాధిత అధికారిగా ప్రచారం పొందారు.ఈ క్రమంలో ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న మంత్రితో కలిసి చదువుకున్న ఐఏఎస్ అధికారితో పాటు, మరో ముఖ్యమైన అధికారి తమ స్థానాలను పదిలం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది.సీఎంలో ఉన్న అధికారుల్లో ఒకరు గతంలో ఢిల్లీలో పనిచేశారు. ఢిల్లీ అధికార వర్గాల్లో విస్తృత పరిచయాలు ఉన్నాయి. ఆ కోటాలోనే ఆయనకు సీఎంఓలో ప్రాధాన్యత దక్కింది. అయితే ఏడాది కాలంలో రాష్ట్రానికి ఆయన ద్వారా కలిగిన ప్రయోజనం ఏమిటనే చర్చ కూడా ప్రభుత్వ వర్గాల్లో ఉంది. మరో ముఖ్యమైన అధికారికి హిందీపై పెద్దగా పట్టు లేకపోవడం మైనస్‌గా మారింది. దీంతో యువ అధికారితో ఆయనకు దోస్తీ కుదిరింది.ప్రస్తుతం ఒకరికొకరు అండగా ఉన్న ఇద్దరు అధికారులకు మొదట్లో పొసిగేది కాదని ఆ తర్వాత పరిస్థితుల ప్రభావంతో ఇద్దరు కలిసి పోయినట్టు తెలుస్తోంది.సీఎంఓలో కీలకంగా వ్యవహరిస్తున్న ఓ అధికారి వ్యవహార శైలిపై అధికార పార్టీ నేతల్లో మొదటి నుంచి తీవ్ర అసంతృప్తి ఉంది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా తమ నాయకుడికి ఆయన తీరుపై పలుమార్లు ఫిర్యాదులు చేశారు.ప్రభుత్వంలో కీలక స్థానంలో ఉన్నకీలకమైన మంత్రి తరపున వచ్చే ఆదేశాలను, సూచనలు ఆ అధికారి మొదట్లో ఖాతరు చేసేవారు కాదు. ఈ పరిణామంపై ఆ నాయకుడు అసంతృప్తిగా ఉన్నట్టు తెలియడంతో కొద్ది నెలలుగా ఆయన్ని ప్రసన్నం చేసుకునేం దుకు ప్రయత్నిస్తున్నారని ప్రచారం జరుగుతోందిమరోవైపు సీఎంఓలో కొందరు అధికారులు తమను పట్టించుకోవడం లేదని అధికార పార్టీ ఎమ్మెల్యేలు సైతం ఫిర్యాదులు చేయడంతో ప్రభుత్వం పునరాలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. విషయం తెలియడంతో మంత్రితో సన్నిహితంగా ఉండే అధికారి మధ్యవర్తిత్వంతో యువ నాయకుడికి వివరణ ఇచ్చుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఐఏఎస్ అధికారులకు బాధ్యతలు అప్పగించే విషయంలో అంతిమ నిర్ణయం ముఖ్యమంత్రిదే కావడంతో ఇప్పుడు బదిలీలపై ఉత్కంఠ నెలకొంది.ప్రభుత్వం మారిన వెంటనే వైసీపీ ప్రభుత్వ హయంలో తనను వేధింపులకు గురి చేశారని, పోస్టింగ్ కూడా ఇవ్వకుండా వేధించారని ఓ అధికారి ప్రభుత్వ పెద్దలకు చెప్పుకున్నారు. దీంతో ఆయనకు ముఖ్యమైన స్థానంలో పోస్టింగ్ లభించింది. ఇప్పుడు బదిలీ ప్రచారం జరుగుతుండటంతో మళ్లీ దానిని తెరపైకి తెచ్చినట్టు తెలుస్తోందివైసీపీ ప్రభుత్వంలో బాధిత అధికారిగా ఆయనకు సానుభూతి లభించింది. ప్రస్తుతం అధికారుల బదిలీ, స్థానచలనాలు తప్పవని తెలియడంతో మళ్లీ వైసీపీ బాధితులమనే అస్త్రాన్ని తెరపైకి తెచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. వైసీపీ హయంలో పోస్టింగ్ దక్కక పోవడానికి అనుమతి లేకుండా అనారోగ్య కారణాలతో సెలవుపై వెళ్ళడంతో జగన్ ప్రభుత్వం లో సీఎంఓ ఆయన స్థానంలో మరొకరిని నియమించారని, దానికే ఆయన పొలిటికల్ కలరింగ్ ఇచ్చారని చెబుతున్నారు. ఐఏఎస్‌లకు వృత్తిపరమైన శిక్షణలో భాగంగా సెలవులు మంజూరు చేస్తే దానిని పొడిగించడంతో మరొకరికి ఆ బాధ్యతలు ఇచ్చారని సచివాలయ వర్గాలు గుర్తు చేస్తున్నాయి ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి నిధులు తీసుకురాగలిగిన అధికారుల అవసరం తీవ్రంగా ఉంది. ఈ క్రమంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అవగాహన ఉన్న వారికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. ఢిల్లీ స్థాయిలో పనులు చక్కబెట్టే అధికారులకు ప్రాధాన్యత ఇస్తున్నారు.ప్రస్తుతం ఆర్థిక శాఖకు సారథ్యం వహిస్తున్న పీయూష్ కుమార్‌కు మరో ఏడాదిన్నరలో ఆయన కేంద్ర ప్రభుత్వ కార్యదర్శిగా పదోన్నతి లభించే అవకాశం ఉంది. ఆయన ఎక్కువ కాలం రాష్ట్ర సర్వీసుల్లో కొనసాగే అవకాశాలు లేవు. నేర్పు ఉన్న అధికారుల కొరత తీవ్రంగా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.ప్రధానంగా ఢిల్లీలో పనులు జరగాలంటే ఉత్తరాది అధికారులకు పనులు జరిగినంత సులువుగా తెలుగు అధికారుల హవా నడవదని ప్రధానంగా భాష సమస్యను అధిగమించి ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ శాఖల కార్యదర్శుల్ని మెప్పించగలిగిన అధికారుల లోటు ఉందని ఐఏఎస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.ఢిల్లీలో పనులు చక్కబెట్టగలిగి, రాష్ట్రానికి కావాల్సిన నిధుల్ని తెప్పించడంలో ఏపీ క్యాడర్ అధికారులు వెనుకబడుతున్నారనే ప్రచారం కూడా ఉంది. ప్రస్తుతం రాష్ట్రానికి చెందిన అధికారికి, మరో అధికారి సంప్రదింపుల విషయంలో, ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడంలో సాయం చేస్తున్నా అవి పెద్దగా వర్కౌట్ కావడం లేదని తెలుస్తోంది. కీలకమైన పోస్టింగ్‌లో ఉన్న మరో యువ అధికారి పనితీరుపై కూడా సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఏడాది కాలంలో ముఖ్యమైన బాధ్యతల్లో ఉన్నా ఆయన ప్రభావాన్ని చూపలేకపోయారని చెబుతున్నారు.పోస్టింగ్ విషయంలో ప్రభుత్వ అధినేతను ప్రసన్నం చేసుకున్న వారికే ప్రాధాన్యత లభిస్తుండటంతో త్వరలో జరిగే ప్రక్షాళనలో తమ స్థానాలను పదిలం చేసుకోవాలని ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం సీఎంఓలో ఉన్న అధికారుల్లో ఒక్కరిద్దరిని మాత్రమే ఖచ్చితంగా కొనసాగిస్తారని మిగిలిన వారి స్థానాల్లో మార్పు తప్పదని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇటీవల కొందరి పనితీరుపై పత్రికల్లో పతాక స్థాయిలో కథనాలు రావడంతో ఐఏఎస్ బదిలీల్లో ఏమి జరుగనుందనే ఆసక్తి నెలకొంది.

# వాళ్లకి నో ఎంట్రీ: జగన్ క్లారిటీ

**విజయవాడ, మే 24, పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ తాను నమ్మిన వాళ్లే తనను మోసం చేశారన్న అభిప్రాయంలో ఉనట్లుంది. ఆయన వ్యవహారశైలి చూస్తుంటే అదే అర్థమవుతుంది. తాను నమ్మి పదవులు ఇచ్చిన వారంతా కష్టకాలంలో వదలి పెట్టి వెళ్లిపోతున్న విషయాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతున్నారు. అలాగని వారిని ఆపేందుకు ఎలంటి ప్రయత్నమూ చేయలేదు. అందుకు ఇగో అడ్డువస్తుంది. వెళ్లేవారిని ఆగమంటే ఆగుతారా? అన్న ధోరణిలో జగన్ ఉన్నారని ఆయనకు సన్నిహితంగా ఉన్నవారు చెబుతున్నారు. ఇక ఎవరిని నమ్మాలి? అని జగన్ ఇటీవల జరిగిన నేతల సమావేశంలో జగన్ ప్రశ్నించినట్లు తెలిసింది. అధికారంలో ఉన్నప్పుడు పదవులు కట్టబెట్టినా తాను ఏం చేశానని నమ్మకద్రోహం చేసి వెళుతున్నారని జగన్ ఆవేదన చెందినట్లు సమాచారం. వైఎస్ జగన్ కు అత్యంత సన్నిహితులుగా ఉన్న మోపిదేవి వెంకటరమణ, బాలినేని శ్రీనివాసులురెడ్డి, విజయసాయిరెడ్డి లు వెళ్లిపోవడం పైనే ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. కిలారు రోశయ్యకు కూడా వాళ్ల మామకు మాత్రమే కాకుండా ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చినా అధికారం కోల్పోయిన వెంటనే పార్టీని వదిలివెళ్లిపోవడంపై జగన్ ఒకింత నిరాసక్తతను ప్రదర్శించారట. వీరికి తాను ఏం తక్కువ చేశానంటూ వైసీపీ నేతల వద్ద జగన్ వ్యాఖ్యానించారంటే వారి విషయంలో పార్టీ అధినేత ఎంతగా హర్ట్ అయ్యారో చెప్పకనే తెలుస్తుంది. కొందరు పదవులు ఇవ్వకపోయినా పార్టీని వదలి వెళ్లలేదని, అలాంటి వారికి మాత్రం అధికారంలోకి వచ్చిన తర్వాత అందలం ఎక్కించడం గ్యారంటీ అని కూడా చెబుతున్నారట. ఈ సందర్భంగా నేతలు ఆసక్తికరమైన విషయాన్ని జగన్ ముందు నేతలు ఉంచారట. పార్టీని వీడిన వెళ్లిన నేతలు అక్కడకు వెళ్లినా హ్యాపీగా లేరని, వారు ఎన్నికలకు ముందు తిరిగి వైసీపీలోకి వచ్చే అవకాశముందని సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారని తెలిసింది. అయితే జగన్ వెంటనే తడుముకోకుండా నమ్మకద్రోహం చేసిన వారిని తిరిగి పార్టీలోకి తీసుకునే ప్రశ్నే లేదని, వారి స్థానంలో కొత్త వారిని ఎంపిక చేసి వారిని గెలిపించుకునే ప్రయత్నం చేద్దామని అన్నట్లు తెలిసింది. అలా పార్టీలో చేర్చుకుంటే క్యాడర్ తో పాటు ప్రజల్లోనూ తప్పుడు సంకేతాలు వెళతాయని, అందుకే అటువంటి ప్రతిపాదనలు ఎవరు తెచ్చినప్పటికీ తన వద్దకు మాత్రం తేవద్దని జగన్ ఖరాఖండిగా చెప్పినట్లు వైసీపీలో టాక్ వినిపిస్తుంది. అంటే ఇటీవల కాలంలో పార్టీని వీడి వెళ్లిపోయిన నేతలకు ఇక నో ఎంట్రీ అని జగన్ చెప్పినట్లు తెలిసింది. ఎంతటి వారైనా, చివరకు బంధువులకు కూడా నో ఛాన్స్ అంటూ ఆయన క్లారిటీని నేతలకు ఇచ్చినట్లు తెలిసింది. తనతో కష్టంలో ఉన్న వాళ్లతోనే తన ప్రయాణం ఉంటుందని, భయపడి వెన్నుచూపి పారిపోయే వాళ్లతో పొలిటికల్ జర్నీ తాను చేయలేనని కూడా జగన్ తెగేసి చెప్పినట్లు అంటున్నారు. ఎవరైనా వెళతామన్నా తనకు అభ్యంతరం లేదని, తనకు అధికారం ముఖ్యం కాదని, తాను మరో ఇరవై ఐదేళ్ల పాటు రాజకీయాలు చేస్తానన్న నమ్మకం ఉందని, తనతో నమ్మకంగా ఉన్నవారికే ప్రాధాన్యత ఉంటుందని కూడా జగన్ సీనియర్ నేతల ముందు కుండబద్దలు కొట్టినట్లు తెలిసింది. దీంతో వెళ్లిన వారికి గేట్లు క్లోజ్ అయినట్లేనని పార్టీ నుంచి అందుతున్న సమాచారం



# అనకాపల్లి2 అమెరికా మోసాలు

**అమలాపురం, మే 24, ( పెన్ పవర్:** ఆమెజాన్ ఆర్డర్ల పేరుతో అమెరికా పౌరుల్ని మోసం చేస్తున్న ముఠా గుట్టును అనకాపల్లి పోలీసులు చేధించారు. ఈశాన్య రాష్ట్రాలకు చెందిన యువతతో అనకాపల్లి కేంద్రంగా నడుస్తోన్న భారీ సైబర్ స్కామ్‌ను పోలీసులు చేధించారు. ఇందులో పనిచేస్తున్న వారిని అరెస్ట్ చేశారు.అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో భారీ స్థాయిలో జరుగుతున్న అంతర్జాతీయ సైబర్ క్రైం గుట్టును జిల్లా పోలీసులు చేధించారు. నిత్యం రూ.15-20 కోట్ల రుపాయల్ని అమెరికా పౌరుల ఖాతాల నుంచి కాజేస్తున్న ముఠా కార్యకలాపాలకు బ్రేకులు వేశారు. ఈ సైబర్ క్రైమ్ మూలాల్ని పసిగట్టే ప్రయత్నం చేస్తున్నారు.అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో రెండ్రోజుల క్రితం అచ్యుతాపురంలో కార్డన్ సెర్చ్‌లు నిర్వహించారు. ఇందులో ఓ అపార్ట్‌మెంట్‌లో అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించారు. పోలీసుల తనిఖీలు గమనించి కొందరు పారిపోయేందుకు ప్రయత్నించడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు.అచ్యుతాపురం గ్రామంలోని అపార్ట్‌మెంట్‌లలో నివాసం ఉంటున్న ఈశాన్య రాష్ట్రాల యువతీయువకులు టెలికాలర్లుగా పనిచేస్తూ అమెరికా పౌరుల్ని మోసం చేస్తున్నట్టు దర్యాప్తులో గుర్తించారు. వీర్వో ఫిర్యాదుతో నిందితుల్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నించడంతో అసలు నిజం బయట పడింది.నిందితులు అమెరికా పౌరులను లక్ష్యంగా చేసుకుని, అమెజాన్ కస్టమర్ సపోర్ట్ గా చెప్పుకుంటూ మోసాలకు పాల్పడుతున్నట్టు గుర్తించారు.ఈ ఘటనలో మొత్తం 33 మందిని అరెస్ట్ చేశారు. కార్డన్ సెర్చ్‌లో ఒకేసారి భారీ స్కామ్ వెలుగు చూడటంతో పోలీసులు కూడా షాక్‌కు గురయ్యారు. నిందితుల నుంచి కంప్యూటర్లు, నెట్‌వర్క్ పరికరాలు, డిజిటల్ సదుపాయాలు, రూ.3 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.అమెరికాలోని అమెజాన్ కస్టమర్లను టార్గెట్ చేసుకుని నిందితులు మోసాలకు పాల్పడుతున్నట్టు ఎస్పీ వివరించారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం కేంద్రంగా ఈశాన్య, ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన యువతీ యువకులతో కాల్ సెంటర్ నిర్వహిస్తున్నారు.ఈ ముఠా అమెరికా, యూరోప్ దేశాల ప్రజలను లక్ష్యంగా చేసుకుని సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్టు గుర్తించినట్టు ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఈ నెల 20వ తేదీ అర్థరాత్రి గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి అందించిన సమాచారంతో అచ్యుతాపురం భోగాపురం వీధిలోని పవన్ రెసిడెన్సీతో పాటు మరో రెండు అపార్టుమెంట్లలో ఆకస్మిక సోదాలు నిర్వహించారు.అపార్ట్‌మెంట్‌లలో మేఘాలయ,సిక్కం తదితర ఈశాన్య రాష్ట్రాలకు చెందిన 33 మంది సైబర్ నేరగాళ్లను గుర్తించారు. వారి వద్ద నుంచి 3 లక్షలు నగదు, 32 హార్డ్ డిస్క్‌లు, 32 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ముంబై, రాజస్థాన్‌కు చెందిన పునీత్‌గోస్వామి, అవిహంత్ దాగా ఆధ్వర్యంలో ఈ కాల్ సెంటర్ నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. సైబర్ మోసాల ద్వారా రోజుకు 15 కోట్ల నుంచి 20కోట్ల వరకు కాజేస్తున్నారు.సైబర్ ముఠా వీఓఐపీ కాల్స్ ఉపయోగించుకుని అమెరికాలోని అమెజాన్ కస్టమర్లకు మెసేజ్‌లు పంపుతారు. కాల్స్ చేసిన ఏదైనా వస్తువు కొన్నారా..? అని మెసేజ్ పంపుతారు. కస్టమర్ స్పందించి... కొనలేదని సమాధానం ఇస్తే.. మీ బ్యాంకు అకౌంట్ వాడుకొని ఎవరో వస్తువులు కొనుగోలు చేసినట్టు నమ్మిస్తారు. అకౌంట్ నుంచి డబ్బు పోకుండా ఉండటానికి తాము పంపే కోడ్‌ను ఎంటర్ చేయాలని సూచిస్తారని, వారి మాటలు నమ్మి కోడ్ ఎంటర్ చేస్తే బ్యాంకు ఖాతాల వివరాలు చెప్పగానే వాటి నుంచి డబ్బులు కాజేస్తున్నట్టు ఎస్పీ వివరించారు.

# కూటమి కుంపట్లు...

**కాకినాడ, మే 24, పెన్ పవర్: :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమిని ఏర్పాటు చేసుకుని అధికారంలోకి వచ్చారు కానీ, టీడీపీ నేతల్లో మాత్రం చాలా చోట్ల అసంతృప్తులు తలెత్తుతున్నాయి. తెలుగుదేశం పార్టీకి యాభై వసంతాల చరిత్ర ఉండటంతో ఎందరో నేతలు ఉన్నారు. వారంతా ఎప్పుడు అధికారంలోకి వచ్చినా తమకు పదవులు గ్యారంటీ అన్న నమ్మకంతో ఉన్నారు. గతంలో బీజేపీతో పొత్తు పెట్టుకున్నప్పటికీ కమలం పార్టీకి తక్కువ స్థాయిలో పదవులు ఇచ్చేవారు. ఎక్కువ పదవులు తెలుగుదేశం పార్టీ నేతలకు ఇచ్చేవారు. కానీ ఈసారి మాత్రం మూడు పార్టీలు కలసిపోటీ చేయడంతో జనసేన, బీజేపీలకు కూడా పదవులు ఇవ్వాల్సి ఉంటుంది. అదే సమయంలో టీడీపీ నేతలను పక్కన పెట్టాల్సి వస్తుంది.చంద్రబాబు నాయుడుకు పార్టీ నేతలకు పదవులు ఇద్దామని మనసులో ఉన్నప్పటికీ మిత్రులకు కూడా న్యాయం చేయాలని భావించి వారికి విధిలేని పరిస్థితుల్లో కేటాయించాల్సి వస్తుంది. ఇక ఈ సమస్య ఎక్కువగా ఉభయ గోదావరి జిల్లాల్లో ఎక్కువగా కనిపిస్తుంది. ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లా టీడీపీనేతలు అసంతృప్తిగా ఉన్నట్లు వారి మాటలను బట్టి తెలుస్తుంది. మినీ మహానాడుల్లోనే ఈ విషయం బయటపడుతుంది. నేతలు తమకు పదవులు దక్కడం లేదన్న నిరాశలో ఉన్నారు. తాము కలసి పనిచేస్తేనే మొన్నటి ఎన్నికల్లో జనసేన గెలిచిందని, అయితే అన్ని పదవులు జనసేనకు కేటాయించడంపై టీడీపీ నేతలు అభ్యంతరం తెలుపుతున్నారు. నామినేటెడ్ పోస్టుల కోసం ఇన్నాళ్లు ఎదురు చూసిన నేతలు వరసగా జనసేన నేతలకు పదవులు దక్కుతుండటంతో సభల్లోనే ఓపెన్ అయిపోతున్నారు. తాము పార్టీ కోసం పడిన కష్టానికి ప్రతిఫలం ఎక్కడ అంటూ ప్రశ్నిస్తున్నారు. కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కూడా ఇదే తరహాలో వ్యాఖ్యానించడంతో కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. కాకినాడ రూరల్ నియోజకవర్గానికి ఇప్పటి వరకూ టీడీపీ ఇన్ ఛార్జిని నియమించకపోవడాన్ని కూడా తప్పుపడుతున్నారు. జనసేన ఎమ్మెల్యే అక్కడ ఉన్నప్పటికీ పార్టీ క్యాడర్ కోసం పనిచేయడానికి ఒక ఇన్ ఛార్జి కావాల్సి ఉంటుంది కదా? అని అంటున్నారు. అందుకే తూర్పు గోదావరి జిల్లా అంటే కేవలం జనసేన మాత్రమే కాదని, టీడీపీ తొలి నుంచి బలంగా ఉన్న విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు.. ఇక విశాఖ జిల్లాలోనూ సీనియర్ నేత బండారు సత్యనారాణమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. నియోజకవర్గం అభివృద్ధి నిధులను తమకు ఎక్కువగా విడుదల చేయలేదని ఆయన అన్నారు. తన నియోజకవర్గంపై ఎందుకంత వివక్ష అంటూ అంటూ ఆయన ప్రశ్నించడమే కాకుండా తన నియోజకవర్గానికి కేవలం మూడు కోట్లు మాత్రమే కేటాయించారని, మిగిలిన నియోజకవర్గాలకు ఏడు కోట్ల రూపాయలు కేటాయించారని, ఇదెక్కడి న్యాయం అంటూ ప్రశ్నించారు. తన నియోజకవర్గ సమస్యలను పరిష్కరించలేకపోతున్నందుకు ప్రజలకు తానే క్షమాపణ చెబుతానని ఆయన అన్నారు. ఇలా రాయలసీమ, ఉత్తరాంధ్ర, తూర్పు గోదావరి జిల్లాల్లో తెలుగు తమ్ముళ్లలో ఈ రకమైన అసంతృప్తి ఉంది. మరి వీటిని ఎలా పారదోలతారన్నది చూడాల్సి ఉంది.

# జగన్ వార్నింగ్.. లైట్ తీసుకుంటున్న కూటమి

**విశాఖపట్టణం, మే 24, పెన్ పవర్:** టీవల వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన సంగతి తెలిసిందే. అధికారంలోకి వస్తే ఎవ్వరిని వదిలిపెట్టం.. అంతకంతకు అనుభవించేలా చేస్తాం.. ఎవ్వరిని వదలం.. ఎక్కడున్నావ్ వదలం అంటూ.. జగన్మోహన్ రెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు. అయితే దీనిపై నేషనల్ మీడియా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ప్రశ్నించింది. అయితే ఆయన ఇచ్చిన రియాక్షన్ ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. జగన్ వర్సెస్ పవన్ అన్నట్టు సోషల్ మీడియాలో పెద్ద యుద్ధమే జరుగుతోంది. అంతటా ఇదే చర్చ నడుస్తోంది.ప్రాంతాలవారీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. వారిలో ధైర్యం నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల జగన్మోహన్ రెడ్డి హెచ్చరికలు పంపారు. వైయస్సార్ కాంగ్రెస్ కార్యకర్తలను వేధించే వాళ్ల పేర్లను మీరు ఏ బుక్ లో నైనా రాసుకోండి.. ఎక్కడున్నా వాళ్ళని లాక్కొని వస్తా.. విదేశాలకు పారిపోయినా లాక్కొని వస్తా.. రిటైర్డ్ అయినా లాక్కొని వస్తా.. ఎవరిని వదిలి పెట్టేది ఉండదు.. ఒక్కొక్కరికి సినిమా ఎట్టా చూపించాలో అట్టా చూపిస్తా అంటూ జగన్ ఓ రేంజ్ లో విరుచుకుపడ్డారు. సినిమా డైలాగులతో అదరగొట్టారు. పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు.అయితే నేషనల్ మీడియాప్రతినిధులు కొందరు జగన్ కామెంట్స్ ను.. పవన్ దృష్టికి తీసుకువెళ్లారు. జగన్ తిరిగి అధికారంలోకి వస్తే ఎవరిని వదిలిపెట్టను అనే వార్నింగ్ ఇచ్చినట్లు.. దానిపై మీ రియాక్షన్ ఏంటని అడిగారు. అయితే ఈ ప్రశ్నకు పవన్ కళ్యాణ్ నుంచి భారీ డైలాగు వస్తుందని భావించారు నేషనల్ మీడియా ప్రతినిధులు. పవన్ రియాక్షన్ వయలెంట్ గా ఉంటుందని కూడా అంచనా వేశారు. కానీ పవన్ అందుకు విరుద్ధంగా వ్యవహరించారు. హహహహహ.. అంటూ నవ్వారు. జగన్మోహన్ రెడ్డిని పిచ్చ లైట్ తీసుకుంటున్నట్లు అని భావిస్తున్నట్టు నవ్వారు. అవునా.. అది చూద్దాంలే అన్నట్టు సంకేతాలు పంపారు. జగన్మోహన్ రెడ్డికి మళ్ళీ గెలుస్తామనే నమ్మకం ఉందా? ప్రజలు గెలిపిస్తారని ఆశ ఉందా? అనే తీరులో ఉంది పవన్ నవ్వు. జగన్ వార్నింగ్ వర్సెస్ పవన్ రియాక్షన్ అంటూ ఇప్పుడు సోషల్ మీడియాలో ఇది వైరల్ అవుతోంది. అయితే జగన్మోహన్ రెడ్డి రీసెంట్ గా మాట్లాడగా.. పవన్ పాత వీడియోను జత చేసి.. ఇలా సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని అర్థమైంది.

## ట్రంప్.. మరో షాక్...
## 788 మంది భారతీయ విద్యార్థుల పరిస్థితేలంటి?

**న్యూఢిల్లీ, మే 24, పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్-హార్వర్డ్ యూనివర్సిటీ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత ఆగే సంకేతాలు కనిపించడం లేదు. ఇంతలో, ట్రంప్ ప్రభుత్వం ఒక షాకింగ్ నిర్ణయం తీసుకుంది. విదేశీ విద్యార్థులు ప్రస్తుతానికి హార్వర్డ్‌లో ప్రవేశం పొందలేరు. విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థుల ప్రవేశాన్ని నిలిపివేసిస్తూ ట్రంప్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీంతో భారతదేశం తోపాటు ప్రపంచంలోని ఇతర దేశాల విద్యార్థులను ఆందోళనకు గురి చేస్తోంది.డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టి నోయెమ్, ఈ మేరకు హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి లేఖను పంపారని న్యూయార్క్ టైమ్స్ ఈ వార్తను అందించింది. "హార్వర్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి, విద్యా మార్పిడి ప్రవేశ కార్యక్రమం గుర్తింపు రద్దు చేస్తున్నట్లు తెలియజేయడానికి లేఖ వ్రాస్తున్నాను, ఇది వెంటనే అమలులోకి వస్తుంది" అని నోయెమ్ లేఖలో రాశారు.హార్వర్డ్ అధికారిక రికార్డుల ప్రకారం, ప్రతి సంవత్సరం 500 నుండి 800 మంది భారతీయ విద్యార్థులు ఇక్కడ ప్రవేశం పొందుతున్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచం నలుమూలల నుండి దాదాపు 6,800 మంది విద్యార్థులు ఇక్కడికి వస్తారు. ఈ సంవత్సరం 788 మంది భారతీయ విద్యార్థులు ప్రవేశం పొందారు. ఇప్పుడు అలాంటి పరిస్థితిలో, ఈ విద్యార్థుల సమస్యలు పెరగబోతున్నాయి. విదేశీ విద్యార్థులు వేరే సంస్థలో అడ్మిషన్ తీసుకోవాలని లేదా అమెరికాలో వారి చట్టపరమైన హోదాను కోల్పోవాలని కోరారు. అందువల్ల, భారతీయ విద్యార్థులు మరొక సంస్థలో ప్రవేశం పొందే అవకాశం ఉంటుంది. వారు అలా చేయకపోతే, వారు అమెరికా వదిలి వెళ్ళవలసి రావచ్చు.హార్వర్డ్‌లో ప్రస్తుత సెమిస్టర్ పూర్తి చేసిన విద్యార్థులకు మాత్రం ఒక ఉపశమన వార్త. వారు తమ గ్రాడ్యుయేషన్ పూర్తి చేయగలుగుతారు. హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం కార్యదర్శి క్రిస్టి నోయెమ్ తన లేఖలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ట్రంప్ ప్రభుత్వం చేసిన మార్పు 2025-26 విద్యా సంవత్సరం నుండి అమలు చేయడం జరుగుతుందని ఆయన రాశారు.డొనాల్డ్ ట్రంప్-హార్వర్డ్ మధ్య వివాదం నెలకొంది. ట్రంప్ పరిపాలన తన సొంత కోరికల ప్రకారం విశ్వవిద్యాలయాన్ని నడపాలని కోరుకుంటుంది. కానీ హార్వర్డ్ దీనికి పూర్తిగా సిద్ధంగా లేదు. యూదులపై ద్వేషాన్ని ఆపడంలో హార్వర్డ్ విఫలమైందని ట్రంప్ ఆరోపించారు. యూదు విద్యార్థులు, ప్రొఫెసర్లపై వివక్ష ఉందని ట్రంప్ సర్కార్ ఆరోపించింది. ఇప్పుడు విదేశీ విద్యార్థుల విషయంలో ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని విశ్వవిద్యాలయంపై పెరుగుతున్న ఒత్తిడి ఇదే అనిపిస్తుందంటున్నారు నిపుణులు.

# ఇక మైసూర్ పాక్ కాదు... శ్రీ

**హైదరాబాద్, మే 24. పెన్ పవర్:** పహల్‌గామ్ ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌పై భారత ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. మరోవైపు భారతదేశం-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో కొందరు మైసూర్‌పాక్ పేరును మార్చాలని సూచించారు. దాంతో జైపూర్‌లోని ప్రముఖ త్యోహార్ స్వీట్స్ యజమాని వెంటనే స్పందించారు. తన దుకాణంలో మైసూర్ పాక్ స్వీట్ పేరులోని 'పాక్' పదాన్ని తొలగించి 'మైసూర్ శ్రీ'గా పేరు మార్చారు. దేశంపై భక్తి భావంతో తీసుకున్న ఈ నిర్ణయంపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు నెటిజన్లు.షాప్ యజమాని అంజలి జైన్ తెలిపిన వివరాల ప్రకారం.. వీరి మెనూలోని మైసూరు పాక్ ఇకపై మైసూరు శ్రీగా, మోతీ పాక్-మోతీ శ్రీగా, ఆమ్ పాక్-ఆమ్ శ్రీగా, గోండ్ పాక్-గోండ్ శ్రీగా, స్వర్ణ భస్మ పాక్-స్వర్ణ భస్మ శ్రీగా, చందీ భస్మ పాక్-చందీ భస్మ శ్రీగా పేరు మార్చబడ్డాయి. అయితే "పాక్" అనే పదం కన్నడలో చక్కెర సిరప్‌ను సూచిస్తుంది.

# టీమిండియా కెప్టెన్‌గా గిల్.. ఇంగ్లాండ్ టూర్ కోసం టెస్టు జట్టును ప్రకటించిన బీసీసీఐ

### ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం 18 మంది ఆటగాళ్లతో జట్టు ప్రకటన

### యువ ఆటగాడు గిల్‌కు పగ్గాలు.. వైస్ కెప్టెన్‌గా పంత్

### కోహ్లీ, రోహిత్ లేకపోవడం జట్టుకు పెద్ద లోటే అన్న కోచ్ గంభీర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ టూర్ కోసం భారత టెస్ట్ జట్టును బీసీసీఐ ప్రకటించింది. మొత్తం 18 మంది ఆటగాళ్లతో జట్టును ప్రకటించింది. అందరూ ఊహించినట్లుగానే ఈ ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ ను కెప్టెన్‌గా ఎంచుకుంది. రిషబ్ పంత్ ను వైస్ కెప్టెన్ గా నియమించింది. జూన్ 20 నుంచి ఆగస్టు 4 వరకు ఈ సిరీస్ జరగనుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ తర్వాత భారత్ ఆడబోయే మొదటి ద్వైపాక్షిక సిరీస్ ఇదే.

**కోహ్లీ, రోహిత్ లేకపోవడం జట్టుకు పెద్ద లోటే: కోచ్ గౌతం గంభీర్**

ఇక విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకపోవడం భారత జట్టుకు పెద్ద లోటేనని టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ అన్నాడు. కానీ, మిగిలిన ప్లేయర్లకు మంచి అవకాశమని గౌతీ పేర్కొన్నాడు. "ఆట ఎప్పుడు మొదలుపెట్టాలి.. ఎప్పుడు ముగించాలనేది పూర్తిగా ఆటగాళ్ల వ్యక్తిగతం. ప్లేయర్లకు కోచ్ అయినా, సెలక్టర్ అయినా రిటైర్ కావాలని చెప్పే హక్కు లేదు. ఎంతో అనుభవజ్ఞులైన విరాట్, రోహిత్ ఇప్పుడు టెస్టు జట్టులో లేకపోవడం లోటే. యువకులకు ఇది సువర్ణవకాశం" అని గంభీర్ చెప్పాడు.

**ఇంగ్లాండ్ టూర్‌కి భారత జట్టు ఇదే..**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధృవ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్.

# రికార్డు సృష్టించిన ఐపీఎల్-2025




జలక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంలో శుక్రవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) తలపడిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ 231 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. దీంతో ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సార్లు 200ం టీమ్ స్కోర్లు నమోదైన సీజన్‌గా 2025 నిలిచింది.

ఈ 18వ ఎడిషన్‌లో ఇప్పటివరకు ఆయా జట్ల స్కోరు 42 సార్లు 200 దాటింది. అంతకుముందు 2024లో 41, 2023లో 37, 2022లో 18, 2018లో 15 సార్లు 200ం స్కోర్లు నమోదయ్యాయి. ఇక, ఈ సీజన్‌లో మరికొన్ని మ్యాచ్‌లు జరగాల్సి ఉన్నందున ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. కాగా, ఈ ఎడిషన్‌లో గుజరాత్ టైటాన్స్ (జీటీ) అత్యధికంగా 200 ప్లస్ స్కోర్లు నమోదు చేసిన టీమ్‌గా అగ్రస్థానంలో ఉంది. ఇప్పటివరకు ఆ జీటీ 7 సార్లు 200ం స్కోర్లు చేయడం విశేషం. ఆ తర్వాతి స్థానాల్లో వరుసగా పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్)-6, లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ), రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) చెరో ఐదుసార్లు, కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్), ముంబయి

ఇండియన్స్ (ఎంఐ) తలో 4సార్లు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)-3 సార్లు 200ం స్కోర్లు చేశాయి. కాగా, నిన్నటి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 42 పరుగుల తేడాతో బెంగళూరును ఓడించింది. 232 పరుగుల భారీ లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన ఆర్‌సీబీ 189 పరుగులకే ఆలౌట్ అయింది. ఇక ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన ఆర్‌సీబీ ఈ ఓటమితో పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి పడిపోయింది. గుజరాత్ 18 పాయింట్లతో ప్రస్తుతం అగ్రస్థానంలో కొనసాగుతోంది.

# ఫామ్ లేదు.. ఫిట్ నెస్ లేదు: షమీ కొంపముంచిన ఐపీఎల్.. టెస్ట్ రిటైర్మెంట్ ఖాయమా..?





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీని గాయాలు వేధిస్తున్నాయి. భారత టెస్ట్ జట్టులోకి రావడానికి ఎంతలా తీవ్రంగా పోరాడుతున్నప్పటికీ ఈ పేసర్ కు ఏదీ కలిసి రావడం లేదు. గాయం నుంచి కోలుకొని ఛాంపియన్స్ ట్రోఫీ ఆడిన షమీ.. ఆ తర్వాత ఐపీఎల్ 2025 లో మరోసారి గాయపడినట్టు తెలుస్తోంది. దీంతో ఇంగ్లాండ్ తో జరగబోయే 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ కు షమీని ఎంపిక చేయలేదు. శనివారం (మే 24) ఇంగ్లాండ్ టూర్ కోసం ఎంపిక చేసిన భారత జట్టులో షమీకి చోటు దక్కకపోవడం షాకింగ్ కు గురి చేసింది.

అయితే షమీని ఇంగ్లాండ్ టూర్ కు ఎందుకు సెలక్ట్ చేయలేదా చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ వివరణ ఇచ్చాడు. షమీ గురించి అగార్కర్ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. "గత వారం రోజులుగా షమీ గాయంతో ఇబ్బంది పడుతున్నాడు. %వీ=×% స్కాన్ చేయించుకున్న తర్వాత అతను 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ కు ఫిట్ గా ఉండలేడ వైద్యులు చెప్పారు. టెస్ట్ సిరీస్ లో షమీ అనుభవం ఉపయోగపడుతుందని ఆశించాం. అతను ఫిట్ గా ఉంటే ఎంపిక చేద్దామని ఆశించాం. అతని కోసం ఎదురు చూడడం కంటే ఫిట్ గా అందుబాటులో ఉన్న వారిని ఎంచుకోవడమే ఉత్తమంగా అని భావించాం". అని అగార్కర్ అన్నారు.

ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ లో షమీ ఘోరంగా విఫలమయ్యాడు. సన్ రైజర్స్ తరపున 12 ఎకానమితో బౌలింగ్ చేసి జట్టుకు భారంగా మారాడు. ఐపీఎల్ లో ఫామ్ లేకపోవడం.. అదే సమయంలో గాయం షమీ కెరీర్ ను సందిగ్ధంలో పడేశాయి. భారత జట్టు తరపున షమీ మూడు ఫార్మాట్ లు ఆడుతున్నాడు. మేజర్ టోర్నీల్లో తప్పితే షమీని సెలక్ట్ చేయడం లేదు. 34 ఏళ్ళ షమీ ఇలా పడే పదే గాయాల బారిన పడితే త్వరలో టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. షమీ స్థానంలో అర్షదీప్ సింగ్ తొలి సారి టెస్ట్ జట్టులో స్థానం దక్కించుకున్నాడు. శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, ఆకాష్ దీప్, ప్రసిధ్ కృష్ణ, మొహమ్మద్ సిరాజ్ మరో ఐదుగురు పేసర్లు ఇంగ్లాండ్ టూర్ కు ఎంపికయ్యారు.

**ఇంగ్లాండ్ టూర్?కు వెళ్లే భారత టెస్ట్ జట్టు:**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్,వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, శార్దూల్ సింగ్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, ఆకాష్ దీప్, ప్రసిధ్ కృష్ణ, మొహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్



నేహా ఖాన్ సమ్మర్ గ్లో అంతా

# టాలీవుడ్ లో అమ్మడు ఖాళీ అయినట్టేనా..?



చిలసౌ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన రుహాని శర్మ ఆ సినిమాలో తన పాత్రతో చాలామంది ఆడియన్స్ కి దగ్గరైంది. ఆ సినిమా డైరెక్టర్ రాహుల్ రవిచంద్రన్ రుహానిని ఎలా ఆడిషన్ చేసి తీసుకున్నాడో కానీ ఆన్ స్క్రీన్ కాదు ఆఫ్ స్క్రీన్ కూడా రుహాని అలానే ఉంటుందా అనిపించేలా తన మ్యాజిక్ చూపించింది. ఐతే చిలసౌ తర్వాత హిట్ ఫస్ట్ కేస్ లో నటించిన అమ్మడు అది పర్వాలేదు అనిపించుకున్నా నెక్స్ట్ కథల ఎంపికలో కాస్త ట్రాక్ తప్పింది. డర్టీ హరి సినిమా చేసిన అమ్మడు ఆ తర్వాత పెద్దగా ఛాన్స్ లు అందుకోలేదు. అవసరాల శ్రీనివాస్ చేసిన నూటొక్క జిల్లాల అందగాడు చేసినా లాభం లేకుండా పోయింది. ఐతే రుహాని శర్మ సినిమాలైతే చేస్తుంది కానీ ఆమె పాపులారిటీ మాత్రం సంపాదించలేకపోయింది. హర్ చాప్టర్ 1, సైంధవ్, ఆపరేషన్ వాలెంటైన్, శ్రీరంగ నీతులు, లవ్ మీ ఇలా చెప్పడానికి కెరీర్ లో చాలా సినిమాలు ఉన్నాయి కానీ అందులో ఏది ఆమెకు సరైన గుర్తింపు తీసుకు రాలేదు.అంతేకాదు ఆమె గ్రాఫ్ ని పడిపోయేలా చేశాయి. ఐతే రుహాని శర్మ కాన్ఫిడెన్స్ మాత్రం ఎక్కడ లూజ్ అవ్వలేదు. అమ్మడు ఇప్పటికీ తనకు తగిన రోల్ పడితే సత్తా చూపిస్తా అనే అంటుంది. ఐతే తెలుగులో ఒకసారి కెరీర్ డౌన్ అయితే మళ్లీ ఊపందుకోవడం చాలా కష్టం. ఒకటి రెండు కాదు గత రెండేళ్లలో రుహాని చాలా సినిమాల్లో అసలేమాత్రం ఇంపార్టెంట్ లేని పాత్రలు చేసింది. అవన్నీ కూడా ఆమె కెరీర్ కి ఎసరు పెట్టేలా చేశాయి.ప్రస్తుతం అమ్మడు తమిళ్ లో మాస్క్ సినిమా చేస్తుంది. తెలుగులో లక్ కలిసి రాకపోయినా తమిళం లో అయినా అమ్మడి టాలెంట్ ని గుర్తిస్తారేమో చూడాలి. అమ్మడికి తెలుగు ఆఫర్లు ఇక కష్టమే అని చెప్పొచ్చు. తప్పకుండా రుహాని లాంటి యాక్టర్ కి మంచి పాత్రలు పడితే మాత్రం బాగుంటుందని ఆమెను ఇష్టపడే ఆడియన్స్ అంటున్నారు. మరి ఇప్పటికైనా రుహాని ప్రతిభని ఎవరైనా గుర్తిస్తారా లేదా అన్నది చూడాలి. ఐతే రుహాని కూడా చేస్తే హీరోయిన్ గానే చేస్తా లాంటి లెక్కలేమి లేకుండా వచ్చిన ప్రతి రోల్ చేస్తూ వచ్చింది. ఐతే అదే ఆమెను కెరీర్ లో వెనకపడేలా చేసిందని చెప్పొచ్చు.



దీపికా పిల్లి ఇన్‌స్టాగ్రామ్ లో క్యాజువల్ బ్లాక్ స్టైల్‌లో ఆనందాన్ని పంచింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com